వరంగల్ వార్త
వరంగల్ అర్బన్, రూరల్, మహబూబాబాద్, జయశంకర్, జనగామ,ములుగు
సోమవారం 28, ఆగష్టు , 2023 16 పేజీలు

## మహిళలను అభివృద్ధి చేసింది సిఎం కేసీఆర్




16లో.. మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు



వివరాలు 2 లో..

- పైసలదందానే
- ప్రతిపక్షానికి మైనస్
- జనంలోకి తీసుకెళ్ళే పనిలో బిఆర్ఎస్
- భద్రాద్రి గెలుపుపై ఫోకస్
- హస్తంపై 'దళితబంధు'ప్రచారాస్త్రం
- 'సీతమ్మసాగర్' వసూళ్ళుపై కరపత్రం
- గెలిచాక మరిచిన వైనంపై ప్రచారం

# కాంగ్రెస్... కేరాఫ్ కలెక్షన్స్

ప్రభాతవార్త ప్రతినిధి, ములుగుజిల్లా : భద్రాచలం నియోజకవర్గంలో ఈసారి ఎలాగైనా పాగావేయాలనే తలంపుతో అధికారపార్టీ ముందస్తువ్యూహరచన చేస్తోంది.ఇప్పటికే భద్రాద్రి బిఆర్ఎస్ అభ్యర్థిగా తెల్లం వెంకట్రావ్‌ను ప్రకటించిన నేపథ్యంలో ఆ పార్టీ ప్రచారంపై హోంవర్క్ చేస్తున్నట్లుగా తెలుస్తోంది.ఇక్కడ కాంగ్రెస్‌పార్టీని ఈసారి ఓడించే లక్ష్యంతో బిఆర్ఎస్ శ్రేణులు కసరత్తు చేస్తున్నట్లుగా సమాచారం.అందులో భాగంగానే ప్రస్తుతం ఎంఎల్ఏకు సంబంధించిన వ్యతిరేకఅంశాలపై అధికారపార్టీ ఫోకస్‌పెట్టింది.

## రక్తదానం చేయడం యువత బాధ్యత




16లో..

వరంగల్ పోలీస్ కమీషనర్ ఏ.వి.రంగనాథ్

ప్రభాతవార్త- హన్మకొండ: రక్తదానంపై అవగాహన కల్పిస్తూ ప్రతి ఇంట్లో రక్తదాతలను తయారు చేయాలని, రక్తం దొరకక ఎవరు చనిపోకూడదనే ఉద్దేశంతో ప్రతి ఒక్కరికి రక్తదానంపై అవగాహన కల్పించాలనే భావనతో యంగ్ ఇండియన్ బ్లడ్ డోనర్స్‌క్లబ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన పోస్టర్‌ను వరంగల్ పోలీస్ కమీషనర్ ఏవిరంగనాథ్, ఐపీఎస్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ రక్తదానం చేయుటకు యువత ముందుకు రావాలని, రక్తదానం చేయడం ఓ బాధ్యతగా తీసుకోవాలని అన్నారు.

# రైతులకు బాగు.. ఆయిల్ పామ్ సాగు



2 లో..

- తక్కువ పెట్టుబడి.. ఎక్కువ లాభం
- రైతులకు ఆయిపామ్ మొక్కలు అందించేందుకు సిద్ధం

ప్రభాతవార్త ప్రతినిధి, వరంగల్ : దేశంలో వంట నూనెల వినియోగం ఎక్కువ. ఇందుకు విదేశాల నుంచి పామాయిల్ గింజలను దిగుమతి చేసుకుంటున్నాం. ఈ నేపథ్యంలో ఆయిల్ పామ్ సాగుకు రైతులను ప్రోత్సాహానికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. ఆయిల్ పామ్ సాగుతో విదేశాలకు ఎగుమతి చేసి ఆర్థిక అభివృద్ధి సాధించాయి. అదేవిధంగా తెలంగాణ రైతులు కూడా లాభపడాలని సీఎం కేసీఆర్ ఆయిల్ పామ్‌సాగును

- మహాజాతర వస్తేనే పనులకు మోక్షం ఉంటుందా..?
- పట్టింపులేకుండా వ్యవహరిస్తున్న సంబంధిత శాఖ అధికారులు
- చీమలదార వలెనే తరలివస్తున్న భక్తులు
- మహాజాతరకు ఇంకా 5 నెలలు మాత్రమే మిగిలి ఉంది
- నిధుల మంజూరులో నిర్లక్ష్యమెందుకో ...?



7లో...

## మేడారం రోడ్లపై పట్టింపేది

మేడారం, ప్రభాతవార్త : మేడారం రోడ్ల మరమ్మత్తులపై పట్టింపేది అని భక్తులు ప్రశ్నిస్తున్నారు. వేలాదిమంది భక్తులు వాహనాలలో తరలి వచ్చి మొక్కులు సమర్పిస్తున్నారు. ఆదివారం అయితే చీమలదారను తలపించే విధంగా భక్తులు పొరుగు రాష్ట్రాల నుండి వస్తున్నారు.

# కాంగ్రెస్...కేరాఫ్ కలెక్షన్స్

(మొదటి పేజీ తరువాయి..)

"కాంగ్రెస్..కేరాఫ్ కలెక్షన్స్"అనే నినాదంతో ప్రతిపక్షాన్ని మట్టికరిపించాలనే లక్ష్యంతో భద్రాచలం నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ కసరత్తు చేస్తోంది.నియోజకవర్గం వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ,సంబందిత ఎంఎల్ఏ తప్పిదాలను ప్రజల్లోకి తీసుకెల్లడంద్వారా తాము లబ్దిపొందే ఆశావాదదృక్పథంతో ముందుకు వెల్లేదిశగా అడుగులు వేస్తున్న అధికారపార్టీ ఇప్పటికే ప్రచారాస్త్రాలని సిద్దం చేసుకొందట.గత ఎన్నికల్లో స్దానికేతరుడైనా పొదెంవీరయ్యను అభిమానించి ఇక్కడి ప్రజలు ఆదరిస్తే గెలిచాక కనీసం ప్రజలమద్యలోలేరనే తీవ్రమైన ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎంఎల్ఏకు ఈసారి ఎన్నికలు మాత్రం కత్తిమీదసామె అన్న అభిప్రాయాలు సాక్షాత్తూ ప్రతిపక్ష పార్టీ నుండే వ్యక్తంఅవుతున్నాయి. ఈ అవకాశాలనే సద్వినియోగం చేసుకునే దిశగా అధికారపార్టీ అడుగులు వేస్తోంది. ఎంఎల్ఏ ప్రజల్లో లేరనే విషయంతో పాటు ఆయన హయాంలో చోటుచేసుకున్న అవినీతి అంశాలను సైతం వెలుగులోకి తెచ్చి కాంగ్రెస్పై కయ్యానికి సై అనేలా వ్యూహరచనలు చేస్తున్నారట.అందులో భాగంగానే భద్రాచలంనియోజకవర్గంలో భాగస్వామ్యంగా ప్రస్తుతం ములుగుజిల్లాలో ఉన్న వెంకటాపురం వాజేడు మండలాలకు చెందిన బిఆర్ఎస్ శ్రేణులు ఈ తతంగానికి కర్త,కర్మ,క్రియగా వ్యవహరించేందుకు సన్నద్దం అవుతున్నట్లుగా తెలుస్తోంది.

**అభిమానించి అక్కున చేర్చుకున్నా..**

భద్రాచలం నియోజకవర్గంలో కాంగ్రెస్పార్టీకి గత ఎన్నికల్లో ప్రజలు ఓవిధంగా బ్రహ్మరధమే పట్టారు.స్దానికేతరుడైన పొదెంవీరయ్యను అక్కున చేర్చుకొని గెలిపించారు.అయితే భద్రాద్రి నీటి మహిమో..ఏమో...గెలిచాక వీరయ్యసైతం అందరిలాగానే ప్రజల్లో లేరనే పేరును మాత్రం తెచ్చేసుకున్నారు.నియోజకవర్గం వ్యాప్తంగా ఈ ఐదేళ్ళల్లో ఆయన పర్యటనలు వేళ్ళల్లో లెక్కపెట్టవచ్చుననే అభిప్రాయాలు ఇక్కడ ఉన్నాయి.ఆదివాసీ ప్రతినిధిగా భద్రాచలంలో 1/70 చట్టానికి విరుద్దంగా జరిగిన అనేక వ్యవహారాలపై ఆయన కనీసం నోరుమెదపలేదనే విమర్శలు ఎదుర్కొన్నారు.వీరయ్య విజయం వెనక ఎన్నో ఆదివాసీ సంఘాల సహకారం ఉందనేది వాస్తవిక పరిస్దితి.అయితే భద్రాచలం కేంద్రంగా ఆదివాసీ చట్టాలు గతంలో ఎన్నడూలేనివిదంగా అపహాస్యం కాబడుతున్నా కనీసం గిరిజన ఎంఎల్ఏగా ఆయన వ్యతిరేకించకపోగా కనీసం ప్రశ్నిచకపోవడంపై గిరిజనసంఘాల్లో నిరసనలు ఉన్నాయి.ఈ పరిస్దితులు నేపధ్యంలో ఈసారి ఎన్నికల్లో ఆదివాసీ సంఘాలు పూర్తిస్దాయిలో వీరయ్యకు సహకరించేఅవకాశాలు లేవనే ప్రచారం జోరుగానే సాగుతోంది.అడవిబిడ్డల పూర్తిస్దాయి సహకారంతో భద్రాద్రిలో గెలిచిన ఆయన ఆ బిడ్డల ఆశయాలకు వ్యతిరేకంగా ప్రవర్తించాడనే అపవాదును మూటగట్టుకున్నారు.దీంతో ఈసారి కాంగ్రెస్పార్టీ గెలుపు మాత్రం గత ఎన్నికల్లోలాగా నల్లేరుమీద నడకమాత్రంకాదనే భావన రాజకీయంగా వ్యక్తమౌతోంది.

**కాంగ్రెస్...కేరాఫ్ కలెక్షన్స్**

కాంగ్రెస్ కేరాఫ్ కలెక్షన్స్ అనే నినాదంతో భద్రాచలం నియోజకవర్గంలో ఆపార్టీని ఓడించేదిశగా అధికారపార్టీ అడుగులు వేస్తోంది.అందులో భాగంగానే నియోజకవర్గంలో కాంగ్రెస్ నేతలు కలెక్షన్ల వివరాలను ఇప్పటికే సేకరించిన బిఆర్ఎస్ శ్రేణులు రాబోయే ఎన్నికల్లో వాటినే ప్రజల్లోకి బలంగా తీసుకెళ్ళాలనే తలంపుతో ఉన్నారు.ఇందుకోసం ప్రత్యేకంగా ఓ సోషల్మీడియా టీంను తయారు చేయడంతోపాటు, కరపత్రాలరూపంలో కూడా జనానికివివరించేలా ప్రణాళికలు చేసున్నారని తెలస్తోంది.

**దళితబంధులో అక్రమాలట**

భద్రాచలం నియోజకవర్గంలో దళితబంధు పేరుచెప్పి కాంగ్రెస్నేతలు ప్రజాప్రతినిధి భారీగా డబ్బులుగుంజారనే విషయంపై బిఆర్ఎస్ ఫోకస్పెడుతోంది.ఇప్పటి వరకూ ఈ అంశంపై సీరియస్గా స్పందించని అధికారపార్టీ అదే అంశాన్ని ప్రధానప్రచారాస్త్రంగా వాడుకోవాలని చూస్తోంది.నియోజకర్గం వ్యాప్తంగా మండలాలవారీగా దళితబంధుపేరుచెప్పి కొందరు కాంగ్రెస్ నేతలు చేసిన కలెక్షన్ల వ్యవహారాన్ని వెలుగులోకి తెచ్చేదిశగా కసరత్తు చేస్తున్న అధికారపార్టీ నేతలు దానికి సంబందించి సొమ్ములు ఇచ్చిన వారినుండి వివరాలను వీడియోల రూపంలో సేకరించే పనిలో ఉన్నారట.వందలాదిమంది నుండి లక్షల్లో వసూళ్ళు చేసిన సొమ్ములను వాటాలవారీగా పంపకాలు చేసుకున్న విషయాన్ని సైతం ప్రజల్లోకి తీసుకెళ్ళేందుకు అధికారపార్టీ శ్రేణులు సిద్దమౌతున్నాయట.భాదితుల ద్వారా వీడియోల రూపంలో సేకరించిన ఆధారాలను నేరుగా సోషల్ మీడియాలో క్రమంతప్పకుండా వెలుగులోకి తేవడంద్వారా ప్రతిపక్షాన్ని ఇరుకున పెట్టొచ్చనేఆలోచనతో గులాబీశ్రేణులు పనిచేస్తున్నాయి.మరోవైపు నియోజకవర్గంలోని సీతామ్మసాగర్ ప్రాజెక్టు కాంట్రాక్టర్ల వద్ద కొందరు ప్రతిపక్షనేతలు భారీమొత్తంలో గుంజేందుకు ప్రయత్నాలు చేసారని వస్తున్న ఆరోపణల నేపధ్యంలో ఆవిషయాలను సైతం బహిర్గతం చేసేందుకు బిఆర్ఎస్ కంకణంకట్టుకుంది.కాంట్రాక్టర్ల వద్దనుండి ముఖ్యనేతకు తెలియకుండా చర్లప్రాంతానికి చెందిన ఓ నేత లక్షల్లో సొమ్ములు తీసుకున్నారనే విషయంలో హస్తంపార్టీలో నెలకొన్న వివాదంపై కూపీలాగిన గులాబీదళం ఆవివాదాన్ని కూడా ప్రచారంలో ఉపయోగించేలా ప్రణాళిక చేస్తోందట.

**సీటు ఆయనకే అయితే..**

భద్రాద్రి నియోజకవర్గంలో ఈసారికూడా కాంగ్రెస్ తరుపున పొదెంవీరయ్యనే పోటీచేసే అవకాశం ఎక్కువగా ఉంది.అయితే ఇక్కడ పోటీకి సంబందించి ఆయనతో పాటు మరొకరు కూడా ఇంకోదరఖాస్తు చేసినట్లు తెలుస్తోంది.కాగా వీరయ్యనే అభ్యర్ది అయితే మాత్రం ఈసారి పోటీ గతంలోలా సాఫీగా ఉండదనే అభిప్రాయం కాంగ్రెస్ శ్రేణుల్లో కూడా ఉంది.ముఖ్యంగా దళితబంధులో వసూళ్ళ వ్యవహారంపై పెద్దఎత్తున ప్రచారం జరిగిందని ఇది పార్టీకి నష్టమేనన్న భావన హస్తంశ్రేణుల్లో కూడా నెలకొంది. కాంగ్రెస్ పెద్ద ఉదాశీనతవల్ల క్షేత్రస్దాయిలోని కొందరు అడ్డదారి నేతల వసూళ్ళ వ్యవహారాలు పార్టీకి మచ్చను తెచ్చయనే విషయంపై ప్రతిపక్షపార్టీలోనూ చర్చలు సాగుతున్నాయి. అందులో భాగంగానే భద్రాచలం నియోజకవర్గం నుండి వీరయ్యతోపాటు మరొకరుకూడా దరఖాస్తు చేసుకోవడంపై కూడా చర్చనీయాంశంగా మారింది. దళితబంధు, సీతారామప్రాజెక్టులకు సంబందించిన ఆరోపణలుపై అధికారపక్షం గట్టిగా పనిచేస్తే ఫలితంపై బరోసాపెట్టుకోవడం కష్టమేనంటూ కాంగ్రెస్లోని సీనియర్నేతలనుండి వస్తున్న అభిప్రాయాలు.

# బలం పెంచుకుంటున్న బిజెపి!

## కాళిప్రసాద్ చేరికతో నూతనోత్సాహం

## మారనున్న రాజకీయ సమీరణాలు



**పరకాల- ప్రభాతవార్త**

పరకాల సెగ్మెంట్లో బిజెపి క్రమేపి బలం పెంచుకుంటోంది. గతంలో బిఆర్ఎస్ పార్టీలో కొనసాగిన మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి బిజెపిలో చేరడంతోనే సంచలనం రేపారు. తాజాగా పరకాల నియోజకవర్గ వాసులతో సంబందాలు ఉన్న డాక్టర్ కాళిప్రసాద్ ఆదివారం ఖమ్మంలో జరిగిన బహిరం సభలో భారీ కాన్వాయ్తో తరలివెల్లి బిజెపిలో చేరారు. అది కేంద్రహోం మంత్రి అమిత్షా సమక్షంలో చేరడం విశేషంగా మారింది. తెలంగాణ ఉద్యమంలో అత్యంత కీలకపాత్ర పోషించిన మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతితో పాటు చేరికతో పరకాల నియోజకవర్గ బిజెపికి చాలా వరకు బలం చేకూరింది. బిక్షపతి నిరంతరం నియోజకవర్గంలో నిరంతరం పర్యటిస్తూ ముందుకు వెళ్తున్నారు. బిక్షపతి రాకతో పరకాల పట్టణంలో బిజెపి మంచి పట్టుసాధించిందన్న ధీమాతో నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

ఈ కార్యక్రమంలోనే ప్రముఖ వైద్యుడు కాళీప్రసాద్ కూడా బిజెపిలో చేరడంతో నియోజకవర్గ వ్యాప్తంగా పార్టీ మరింత బలపడుతుందని అంటున్నారు. పరకాల నియోజకవర్గంలో కాషాయ జెండా ఎగురవేయాలన్న లక్ష్యంతోనే బిజెపి అదిష్టానం వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగా అన్ని వర్గాల్లో మంచి గుర్తింపు ఉన్న కాళీప్రసాద్ను పార్టీలోకి తీసుకొచ్చారు. మారీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి ప్రస్తుతం అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డిని ఓడించడమే ద్యేయంగా పార్టీలో ముందుండి వ్యూహాత్మకంగా వ్యవహరించడం గమనార్హం. తొమ్మిదేళ్ల పాలన కాలంలో పరకాలకు ఎమ్మెల్యే చేసిన అభివృద్ధి ఏమిటని ప్రశ్నాస్త్రాలు సందిస్తున్నారు. దామెర చెరువులో మొరం తరళిస్తున్న క్రమంలో పలుమార్లు ఆరోపణలు చేశారు. ఆ ఎమ్మెల్యే ఎంత ఖర్చు తరళిస్తున్న క్రమంలో పలుమారున ఆరోపణలు చేశారు. ఆ ఎమ్మెల్యే ఎంత ఖర్చు పెట్టిన పతనం ఖాయమని బహిరంగగానే విమర్శించారు. ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా ఆయన తన రీతిలో రాజకీయ ఎత్తుగడలు వేస్తున్నారు. ఈ క్రమంలోనే డాక్టర్ కాళీప్రసాద్ బిజెపిలో చేరడంతో వైద్యుడిగా ప్రజలకు చేరువగా ఉన్న ఆయన అస్తిత్వం కూడా పార్టీకి కలిసి వచ్చేలా చేసిందని ఆ పార్టీ వర్తీయులు అంటున్నారు. ఏదిఏమైనప్పటికి బిజెపి పార్టీకి ప్రధాన ప్రృదర్ది అయిన ఎమ్మెల్యే ధర్మారెడ్డియే టార్కెగ్ వ్యూహాలు రూపొందిస్తున్నట్లు సమాచారం.

# రైతులకు బాగు.. ఆయిల్ పామ్ సాగు

**మొదటి పేజి తురువాయి..**

ప్రోత్సహిస్తున్నారు. రైతులకు రాయితీపై మొక్కలు అందించేందుకు వీలుగా నర్సరీలు ఏర్పాటు చేసి మొక్కలు సిద్ధంగా ఉంచాలన్నారు. ఆయిల్ ఫామ్ పంట వేసుకొని మూడు సంవత్సరాలు వేరే ఇతర పంటలను కూడా వేసుకొని రైతులు లబ్దిపొందే అవకాశాలున్నాయి. ఆయిల్ పామ్ ఒక్కసారి పంట చేతకొచ్చాక అధిక లాభంలో రైతులు పడతారని విశ్లేషకులు చెబుతున్నారు. ఆయిల్ పామ్కు ఉన్న డిమాండ్ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా దీనిని సాగు విస్తీర్ణం భారీగా పెరిగింది. ప్రభుత్వం రైతులకు అవసరమైన సలహాలు, సూచనలు అందించడంతో పాటు మొక్కల కోసం బిందు సేద్యం పరికరాలు రాయితీపై అందించాలని నిర్ణయించింది. ఇప్పటికే వేలాది సంఖ్యలో రైతులు ఆయిల్ పామ్ పంటను సాగు చేసుకుంటున్నారు. తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభం వచ్చే పంట కావడంతో రైతులు కూడా ఈ పంట వైపు మొగ్గు చూపుతున్నారు. రైతులకు మొక్కలు రాయితీపై అందించడంతో పాటు బిందు సేద్యం పరికరాలను కూడా రాయితీపై ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఒక్కో మొక్క ధర రూపాయలు 117 కాగా రైతులకు రూ.84 రాయితీ పోను రైతు వాటాగా రూ. 33 చెల్లించాల్సి ఉంటుందని అధికారులు పేర్కొంటున్నారు. ఆయిల్ ఫామ్ మొక్కలను గతంలో విదేశాల నుంచి తెప్పించేవాళ్లు ఈఏడాది రాష్ట్రం మొత్తంలో సాగు విస్తరణ భారీగా పెంచాలని నిర్ణయించేకోవడంతో స్థానికంగా మొక్కలు తయారు చేశారు.

**తక్కువ నీటి వినియోగంతో...** ఆయిల్ పామ్ తోటలకు నీరు బాగానే అవసరం. వేసవిలోనూ నీరందించే బోరు బావుల కింద సాగు చేయడం మేలు. అయితే ఎకరం వరి సాగుకు అవసరమయ్యే నీటితో 3-4 ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు చేసుకోవచ్చు. ఎకరానికి 50 నుంచి 57 మొక్కలు సమాంతరం త్రిభుజాకార పద్దతిలో నాటుకోవాలి.

**ఆయిల్ పామ్ తోటలతో ప్రయోజనాలు...** ఆయిల్ పామ్ మొక్కలు నాటిన తర్వాత నాలుగో ఏడాది నుంచి కాపు మొదలై 30 ఏళ్ల పాటు ఆదాయం పొందవచ్చు. ఈ మొక్కల పెరిగే వరకు మొదటి మూడేళ్లు అంతర పంటలు సాగు చేసుకోవచ్చు. ఈతోటకు తెగుళ్లు, చీడపీడల బెడద తక్కువ. ప్రకృతి వైఫరీత్యాలను సైతం ఈ మొక్కలు సమర్థంగా తట్టుకుంటాయి. అలాగే అడవి పందులు, దొంగల బెడద ఉండదు.

# సీజనల్ ఫీడ్ బ్యాక్లో పాల్గొందాం

## మొదటి స్థానంలో నిలుపుదాం

## మున్సిపల్ కమీషనర్ శేషాంజన్స్వామి

**పరకాల, ఆగస్టు 27, ప్రభాతవార్త**

పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని, చెత్తను రోడ్డు, ఇండ్ల మధ్య వేయకుండా, తడి, పొడి చెత్తను మున్సిపల్ సిబ్బందికి అందజేసి, పరకాల మున్సిపాలిటీ స్వచ్ఛ సర్వేక్షన్ 2023లో మొదటి స్థానంలో నిలిచేందుకు అందరు కలిసికట్టుగా కృషి చేద్దామని పరకాల మున్సిపల్ కమీషనర్ శేషాంజన్స్వామి ఒక ప్రకటనలో కోరారు. స్వచ్ఛ సర్వేక్షన్ 2023లో భాగంగా పట్టణ వ్యవహారాల మంత్రిత్వశాఖ స్వచ్ఛ సర్వేక్షన్ నిర్వహిస్తున్నదని తెలిపారు. పరకాల మున్సిపాలిటీ స్వచ్ఛ సర్వేక్షన్ సిటిజన్ ఫీడ్బ్యాక్ 2023లో మొదటి ర్యాంకు సాధించేందుకు లింక్ను ఓపెన్ చేసి నాలుగు ప్రశ్నలకు సమాదానం అవును అని ఇవ్వానలి, ఇందులో మీరు చదివి అవును, కాదు సమాదానం ఇస్తే చాలన్నారు. ఈ నెల 31 వరకు ఓటింగ్ అవకాశం ఉందన్నారు. ప్రతి ఒక్కరు ఓటింగ్లో పాల్గొని స్వచ్ఛ సర్వేక్షన్లో పరకాలను మొదటి స్థానంలో రావడానికి కృషి చేయాలని కమీషనర్ కోరారు.



# ఖమ్మం సభకు తరలిన బిజెపి నేతలు

**పరకాల, ఆగస్టు 27, ప్రభాతవార్త**

భారతీయ జనతా పార్టీ ఖమ్మంలో నిర్వహించిన రైతు గోస బిజెపి బరోసా సభకు ఆదివారం పరకాల నియోజకవర్గం నుండి ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివెల్లారు. ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి ఆధ్వర్యంలో పరకాల పట్టణంతో పాటు ఐదు మండలాల నుంచి ప్రత్యేక బస్సులు, కార్లు, ఇతర వాహనాలలో తరలివెల్లారు. పరకాల నుండి ర్యాలీగా బయలుదేరగా మొలుగూరి బిక్షపతి జెండా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలో దేశ ఖ్యాతిని పెంచి అవినీతి రహిత పాలన అందిస్తున్న ప్రధాని మోడి సారథ్యంలో బిజెపి పార్టీ ప్రజలు విన్వసిస్తున్నారన్నారు. పరకాల ప్రజలు సైతం రానున్న ఎన్నికల్లో బిజెపిని గెలిపించే దిశగా ఆలోచన చేస్తున్నారన్నారు. బిజెపి నేడు దేశాన్ని పాలిస్తుందని, 20 రాష్ట్రాలకు పైగా అధికారంలో ఉందన్నారు. ప్రపంచంలోనే నేడు అతిపెద్ద పార్టీగా బిజెపి కొనసాగుతుందన్నారు. నాలుగు కోట్ల ప్రజల ఆకాంక్ష తెలంగాణ అభివృద్ధి బిజెపితోనే సాధ్యం అనే భావనతో ప్రజలు ఉన్నారని పేర్కొన్నారు.

తెలంగాణ రాష్ట్రంలో బిజెపి బలమైన శక్తిగా ఎదుగుతుందన్నారు. బిఆర్ఎస్కు బిజెపినే ప్రత్యామ్నాయమని, వచ్చే ఎన్నికల్లో పార్టీ జెండాను అధికారంలోకి తీసుకువస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్పి.జయంత్లాల్, పరకాల, మాజీ చైర్మన్ మార్త రాభద్రయ్య, దుబాసి వెంకటస్వామి, పరకాల, మండల అధ్యక్షుడు పుట్ట రవీందర్, పాలకుర్తి తిరుపతి, వినిశెట్టి రాజేష్, జల్లెల రాజ్కుమార్, రాపాక వంశీ తదితరులు పాల్గొన్నారు.

# ఆటోలో పోగొట్టుకున్న బంగారం తిరిగి అప్పగింత



**ట్రాఫిక్ ఏసిపి భోజరాజు**

*వరంగల్ క్రైం ఆగస్టు 27 ప్రభాతవార్త:*
ఆటోలో మర్చిపోయిన సూమారు 12 లక్షల రూపాయల విలువగల 240 గ్రాముల బంగారు అభరణాలు వున్న బ్యాగును నిమిషాల వ్యవధిలో గుర్తించి తిరిగి బాధిత మహిళకు వరంగల్ ట్రాఫిక్ పోలీసులు ఆదివారం అప్పగించారు. ఈ సంఘటన సంబంధించి ట్రాఫిక్ ఏసిపి భోజరాజ వివరాలను వెల్లడిస్తూ గత రాత్రి కాశిబుగ్గ, ఇందిరమ్మ కాలనీకి చెందిన కందగట్ల జోత్స్న వరంగల్ చౌరస్తా బట్టలతో పాటు తన ఇంటిలోని బంగారు. అభరణాల మెరుగు పెట్టించుకోని ఆటోలో కాశిబుగ్గ చౌరస్తాలోదిగి బంగారు అభరణాల బ్యాగు ఆటోలోనే మర్చిపోయింది. సదరు బాధిత మహిళ కాశిబుగ్గ చౌరస్తాలో ట్రాఫిక్ విధులు నిర్వహిస్తున్న హోంగార్డు ఎర్రరవికి సమాచారం ఇవ్వడంతో తక్షణమే అప్రమత్తమైన హోంగార్డు తన మ్యాన్ ప్యాక్ ద్వారా ఇన్స్పెక్టర్ వెంకన్నతో పాటు, మిగితి ట్రాఫిక్ సిబ్బంది సమాచారం అందించాడు. వెంటనే అప్రమత్తమైన వరంగల్ ట్రాఫిక్ పోలీసులు వరంగల్లోని అన్ని ఆటో స్టాండ్లతో పాటు, ఆటో డ్రైవర్ తన వున్న బ్యాగును గుర్తించి ఆటో యూనియన్, పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ట్రాఫిక్ పోలీసులు ఆటోలోని బంగారు అభరణాల బ్యాగును స్వాధీనం చేసుకోని బాధిత మహిళకు ట్రాఫిక్ ఏసిపి భోజరాజు, వరంగల్ ట్రాఫిక్ ఇన్సెస్పెక్టర్ వెంకన్న. ఎస్.ఐ శ్రవణ్ కుమార్, హోంగార్డ్ రవి సమక్షంలో బాధిత మహిళకు బంగారం వున్న బ్యాగును తిరిగి అప్పగించారు.

# 'గడల' సేవలు మరువలేనివి

**- జీఎస్ఆర్ ట్రస్టు ద్వారా కార్పోరేట్ వైద్యం**
**- నిరుపేదలను ఆదుకుంటున్న హెల్త్ డైరెక్టర్**



*పాల్వంచ, ఆగస్టు 27 - ప్రభాతవార్త:*
పాల్వంచ మండలం సోములగూడెం గ్రామానికి చెందిన పెద్దనేటి లక్ష్మయ్య టీవీఎస్ ఎక్సెల్‌పై తన భార్యతో కలిసి



సోములగూడెంలోని తన ఇంటికి వెళ్తుంగా భిక్కుతండా వద్ద ఎదురుగా ఒక వ్యకినత బైక్‌పై వచ్చి యాక్సిడెంట్ చేశాడు. ఈ యాక్సిడెంట్‌లో పెద్దనేని లక్ష్మయ్య మోకాలు విరిగింది. పెద్దినేటి లక్ష్మయ్య బంధువులు వెంటనే పాల్వంచలోని డాక్టర్ సురేష్ పాండ్య హాస్పిటల్‌కు తరలించగా ఆయన ప్రథమ చికిత్స చేసి అతనికి వెంటనే ఆపరేషన్ చేయాలని లేకపోతే కాలు తీసివేయాల్సి వస్తుందని చెప్పారు. ఈ ఆపరేషన్ ఖమ్మం లేదా హైదరాబాద్ ఆస్పత్రుల్లో చేయించాలని చాలా డబ్బులు ఖర్చు అవుతాయని, ఇక్కడ చేయడం కుదరదు అని చెప్పడంతో నిరుపేద అయినటువంటి పెద్దినేటి లక్ష్మయ్య రోజువారి కూలీ పని చేస్తేనే వారి కుటుంబానికి జీవనాధారం కావడంతో ఈ ఆపరేషన్‌కు అన్ని డబ్బులు పెట్టలేని పరిస్థితుల్లో ఉండటంతో అక్కడికి వెళ్లినటువంటి సోములగూడెం ఎంపీటీసీ మద్దుల వీరమోహన్‌రావు ఈ విషయాన్ని పాల్వంచ కో ఆపరేటీవ్ సొసైటీ ఉపాధ్యక్షుడు, జీఎస్ఆర్ ట్రస్టు మెంబర్ కాంపెల్లి కనకేష్ పటేల్‌కు, పెద్దమ్మతల్లి ఆలయ ధర్మకర్త చింతా నాగరాజుకు తెలిపారు. వెంటనే వారు అక్కడికి చేరుకొని డాక్టర్ సురేష్‌పాద్యతో మాట్లాడారు. అక్కడి నుంచి కాంపెల్లి కనకేష్‌పటేల్ హెల్త్ డైరెక్టర్ గడల శ్రీనివాసరావుకు ఫోన్‌లో మాట్లాడి విషయం వివరించగా ఆయన వెంటనే స్పందించి హైదరాబాద్ తీసుకురమ్మని వివరించారు. ఆ పేషెంట్ అంతదూరం ప్రయాణం చేయలేదని చెప్పడంతో పేషెంట్‌ని ఖమ్మం పంపించగా డాక్టర్ గడల శ్రీనివాసరావు సుజన్ హాస్పిటల్ డాక్టర్ ప్రసాద్‌తో మాట్లాడి పెద్దినేని లక్ష్మయ్య కాలుకు ఆపరేసన్ చేయించారు. తాము యాక్సిడెంట్ అయిన విషయాన్ని తెలియజేయడంతో వెంటనే స్పందించి పెద్దినేటి లక్ష్మయ్య కాలికి ఆపరేషన్ చేయించినటువంటి తెలంగాణ హెల్త్ డైరెక్టర్ గడల శ్రీనివాసరావుకు, సహకరించిన పాల్వంచ సొసైటీ వైస్ చైర్మన్ కాంపెల్లి కనకేష్ పటేల్, పెద్దమ్మతల్లి దేవాలయ ధర్మకర్త చింతా నాగరాజు, సోములగూడెం ఎంపీటీసీ మద్దుల వీరమోహన్‌రావు పెద్దినేనటి లక్ష్మయ్య కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# వైరా టిక్కెట్ రాలేదని బాధ లేదు

**- మదన్‌లాల్ గెలుపు కోసం కార్యకర్తలు, నాయకులు కృషి చేయాలి**
**- వైరా ఎమ్మెల్యే లావుడ్యా రాములు నాయక్**



*జూలూరుపాడు, ఆగస్టు 27 - ప్రభాతవార్త:*
బీఆర్ఎస్ పార్టీ అధినాయకడుడు కేసీఆర్ తీసుకునే నిర్ణయాలే ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, నాయకులకు శిరోధార్యం అని వైరా ఎమ్మెల్యే లావుడ్యా రాములు నాయక్ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తలు, నాయకులు, ప్రజా ప్రతినిధులతో ఆదివారం సమావేశం నిర్వహించారు. వైరా నియోజకవర్గ టిక్కెట్ తనకు రాలేదని బాధ లేదని, సీఎం కేసీఆర్ వైరా ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించిన మదన్‌లాల్ గెలుపు కోసం కార్యకర్తలు, నాయకులతో కలిసి శక్తివంతం లేకుండా కృషి చేస్తానని అన్నారు. పార్టీ కోసం పనిచేస్తానని, పదవులు శాశ్వతం కాదని, పదవులు ఉన్నా లేకున్నా ప్రజల్లో నిత్యం ఉంటూ ప్రజా సమస్యలను పరిస్కరించే వారు ప్రజల మనస్సుల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి లకావత్ గిరిబాబు, ఎంపీపీ లావుడ్యా సోనీ, జెడ్పీటీసీ భూక్యా కళావతి, ఎల్లంకి సత్యనారాయణ, కొదుమూరి కోటేశ్వరరావు, వేల్పుల నరసింహారావు, సతీష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.




## ట్రాఫిక్ పోలీసులకు హెల్మెట్లను అందజేసిన ఏసిపి

*వరంగల్ క్రైం ఆగస్టు 27 ప్రభాతవార్త:*



ట్రాఫిక్ నియంత్రణకై నిరంతరం విధులు ట్రాఫిక్ పోలీసులకు తమ వంతు సహకారాన్ని అందిచేందుకు మాక్ట్ ఫైబర్ నెట్ యాజమాన్యం ముందుకు వచ్చింది. ఇందుకుగాను ట్రాఫిక్ సిబ్బందికి అవసరమైన ట్రాఫిక్ హెల్మెట్లను ట్రాఫిక్ అధికారులకు అందజేసారు. ఈ సందర్భంగా హనుమకొండ ట్రాఫిక్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఏసిపి భోజరాజు సిబ్బంది ట్రాఫిక్ హెల్మెట్లను అందజేసారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఇన్స్పెక్టర్లు సీతారెడ్డి, సుబాత, వెంకన్న, యాక్ట్ ఫైబర్ నెట్ స్థానిక ప్రతినిధులు ఎస్.సందీప్, టి.రాజు, యం.డి జాకీర్తో పాటు ట్రాఫిక్ ఎస్.ఐలు ఇతర ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

## అధిక శ్రావణమాసం సందర్భంగా ప్రత్యేక పూజలు

*పాల్వంచ, ఆగస్టు 27 - ప్రభాతవార్త:*
40 సంవత్సరాల తర్వాత అధిక శ్రావణం వచ్చిన తర్వాత వచ్చిన శ్రావణమాసంలో రెండవ ఆదివారం పాల్వంచ పట్టణం అన్ని విధాలుగా మంచిగా ఉండాలని పాల్వంచ తిరుప్పావై గ్రూపు మహిళ భక్తులు జిల్లా ఇలవేల్పు పెద్దమ్మ తల్లి అమ్మవారికి ఒడిబియ్యం నింపుట అనే సారె కార్యక్రమాన్ని సీతారామాలయ మాజీ ధర్మకర్త చలువాది ప్రకాష్, తిరుప్పావై గ్రూప్ అధ్యక్షురాలు పెండ్యాల రోజాలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పాల్వంచ పట్టణంలో ప్రదర్శన చేశారు. ఆలయ ఈవో రజనీకుమారి, పెద్దమ్మతల్లి గుడి చైర్మన్ మహిపతి రామలింగం సమక్షంలో అమ్మవారికి సమర్పించారు. ఈ కార్యక్రమంలో పెండ్యాల రోజాలక్ష్మి, చలువాది రాజ్యలక్ష్మి, కోలాటం శ్రీలక్ష్మి, తాటికొండ స్వప్న, వంకధార ఇందిరా, జూలూరి మణి తదితరులు పాల్గొన్నారు.

## ఎవరెన్ని కుయుక్తులు చేసినా బీఎస్పీ గెలుపు ఖాయం

**- బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్**

*పాల్వంచ, ఆగస్టు 27 - ప్రభాతవార్త:*



ఎవరు ఎన్ని కుయుక్తులు చేసినా త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో కొత్తగూడెం నియోజక వర్గంలో బహుజన్ సమాజ్ పార్టీ జెండా ఎగురవేస్తామని ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ఆదేశాల మేరకు ప్రతీ ఆదివారం నిర్వహించే జెండా పండుగ కార్యక్రమంలో భాగంగా కోళ్లపూడి ప్రవీన్‌కుమార్ ఆధ్వర్యంలో పట్టణంలోని వెంకటేశ్వరహిల్స్ కాలనీ, వనమా కాలనీ, ప్రభుత్వ ఆస్పత్రి వదనద, గాంధీనగర్, జగ్గుతండా తదితర ప్రాంతాల్లో కామేష్ జెండాను ఎగురవేసి మాట్లాడారు. నియోజకవర్గంలో ఏ సమస్య వచ్చినా ప్రజలకు గుర్తుకు వచ్చేది బీఎస్పీ అని అన్నారు. ప్రజలకు ప్రజా సమస్యలను పట్టించుకోని అధికార పార్టీ నాయకులు ఏ ముఖం పెట్టుకొని ఓట్లు అడుగుతారని ప్రశ్నించారు. అధికార పార్టీలో అంతర్గతంగా పంచాయతీ ఉందని, సుప్రీంకోర్టు తీర్పు ఇంకా పెండింగ్‌లో ఉందని అన్నారు. ఎన్నికలు సమీపిస్తున్నా తరుణంలో ప్రతీ ఒక్కరూ ప్రజా సేవ అంటూ వస్తారని, వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బండి రమణి, నాగుల రవికుమార్, కేతిని కుమారి, యర్రంశెట్టి రాజేశ్వరి, ఏడెల్లి మార్తమ్మ, అనీల్, భానుమతిలు పాల్గొన్నారు.




# కేసీఆర్ హయాంలో తెలంగాణ ఎంతో అభివృద్ధి

**రాష్ట్రంలో రైతులు ఎంతో సంతోషంగా ఉన్నారు**

**హాజరైన ఎంఎల్ఏ, ఎంపి, గండ్ర జ్యోతి**

*గణపురం, ఆగస్టు27, ప్రభాతవార్త*

కేసీఆర్ హయాంలో తెలంగాణ ఎంతో అభివృద్ధి చెందిందని, రైతులంతా సంతోషంగా ఉన్నారని భూపాలపల్లి ఎంఎల్ఏ గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. గణపురం మండల కేంద్రంలో ఆదివారం భూపాలపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలక వర్గ చైర్మన్ పోలసాని లక్ష్మీనరసింహారావు ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంకు వరంగల్ ఎంపీ పసునూటి దయాకర్, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన ప్రమాణ స్వీకారోత్సవం



అనంతరం ఎంఎల్ఏ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం వచ్చిన అనంతరం సీఎం కేసీఆర్ రైతుల కోసం రైతు బందు, భీమా, రుణ మాఫీ వంటి అనేక పథకాలను అమలు చేసినందున ఎంతో సంతోషంగా ఉన్నారని అన్నారు. మార్కెట్ కమిటీ పాలక వర్గం రైతులకు అండగా నిలవాలని సూచించారు. పలువురు ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## నూతన కార్యవర్గం ఎన్నిక

*కాటారం, ఆగస్టు27, ప్రభాతవార్త*



కాటారం ఫర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్ కంపనీల ఎంప్లాయిస్ యూనియన్ నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఆదివారం ఎన్నికైంది. అధ్యక్షులుగా తోట సమ్మయ్య, ప్రధాన కార్యదర్శిగా నిడిగొండ చెన్నకేశవ్, కోశాధికారిగా ఇప్పలపల్లి దేవేందర్ ఎన్నికయ్యారు.

## చీఫ్ మెడికల్ ఆఫీసర్‌కు సన్మానం

*కోల్‌బెల్ట్, ఆగస్టు27, ప్రభాతవార్త*



ఈనెలాఖరుకు ఉద్యోగ విరమణ చేయనున్న సింగరేణి చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ బి వెంకటేశ్వర్‌రావును భూపాలపల్లి ఏరియా ఉద్యోగులు ఏరియా డిప్యూటి సీఎంఓ. డాక్టర్ పద్మజ ఆద్వర్యంలో ఘనంగా సన్మానించారు. సింగరేణిలో వెంకటేశ్వర్‌రావు చేసిన సేవలను కొనియాడి ఆయన శేష జీవితం ఆనందమయంగా ఉండాలని కోరారు. ఆ కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఓటర్ నమోదుపై అవగాహన ర్యాలీ

*మొగుళ్లపల్లి, ఆగస్టు27, ప్రభాతవార్త*



మండలంలోని మొట్లపల్లి గ్రామంలో ఎన్సిసి అధికారి గుండెల్లి రాజయ్య ఆద్వర్యంలో శనివారం ఓటరు నమోదు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్లేకార్డులు పట్టుకొని గ్రామంలో అవగాహన కల్పించారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి పౌరుడు ఓటరు నమోదు చేసుకోవాలని, ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా నిజాయితిగా ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నరసింహాస్వామి, ఉపాధ్యాయులు రవీందర్, మదుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపి అనుబంధ సంఘాలకు నియామకం

*మహాముత్తారం, ఆగస్టు27, ప్రభాతవార్త*




భారతీయ జనతా పార్టీ అనుబంధ మహిళా మోర్చా మహాముత్తారం మండల అధ్యక్షు రాలిగా కనుకునూరుకు చెందిన పులిశె కవిత, మండల యువమోర్చా అధ్యక్షులుగా బండ శ్రీకాంత్‌లను బీజేపి మండల అధ్యక్షులు పిలుమారి సంపత్ నియమించారు. తమ నియామకంకు సహకరించిన రాష్ట్ర నాయకులు చందుపట్ల సునిల్‌రెడ్డి, మండల అధ్యక్షుడు పిలుమారి సంపత్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన సింగరేణి కార్మికులు

*కోల్‌బెల్ట్, ఆగస్టు27, ప్రభాతవార్త*



భూపాలపల్లి ఏరియాకు చెందిన 8వ గని కార్మికులు ఆదివారం కాంగ్రేస్ పార్టీలో చేరగా నియోజక వర్గ ఇంచార్జీ గండ్ర సత్యనారాయణరావు పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంకు పార్టీ జిల్లా అధ్యక్షుడు అయిత ప్రకాష్‌రెడ్డి అధ్యక్షతన జరిగింది. రానున్న ఎన్నికల్లో గండ్ర సత్యనారాయణరావును అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటామని పార్టీలో చేరిన వారు ప్రకటించారు. కాంగ్రేస్ పార్టీలో చేరిన వారు శ్రీనివాస్, రాజేష్, జగదీష్, సత్య, శ్రీనివాస్, రవీందర్‌కుమార్, శ్రీకాంత్, వెంకటేష్, రాజయ్య, శివ, మల్లేష్, పైడి, సర్ధార్, రవికుమార్, రాజయ్యలు పాల్గొన్నారు.

## ఎస్‌సిడబ్ల్యూయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా రాజ్‌కుమార్

*కోల్‌బెల్ట్, ఆగస్టు27, ప్రభాతవార్త*



సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా భూపాలపల్లి ఏరియాకు చెందిన కొరిమి రాజ్ కుమార్ ఎన్నికయ్యారు. పెద్దపల్లి జిల్లా గోదావరిఖనిలో జరిగిన సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర మహాసభల అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా సీపీఐ జిల్లా కార్యదర్శిగా, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ కేంద్ర కమిటీ డిప్యూటి ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతున్న కొరిమి రాజ్‌కుమార్‌ను కేంద్ర కమిటీ ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రాజ్‌కుమార్ మాట్లాడుతూ సింగరేణి కార్మికుల హక్కుల పరిష్కారం కోసం, ప్రవేటీకరణకు వ్యతిరేకంగా అనేక ఉద్యమాలు, పోరాట కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని వెల్లడించారు. కాగా భూపాలపల్లి ఏరియాకు చెందిన రాజ్‌కుమార్‌ను ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకోవటం పట్ల సింగరేణి కార్మిక లోకం హర్షం ప్రకటిస్తున్నది.

## నిరుపేద ఎస్సీ, ఎస్టీల అభివృద్ధికి కాంగ్రెస్ కట్టుబడి ఉంది




*కాటారం, ఆగస్టు27, ప్రభాతవార్త*

నిరుపేదలైన ఎస్సీ, ఎస్టీల అభివృద్ధికి కాంగ్రేస్ పార్టీ కట్టుబడి ఉందని కాంగ్రేస్ పార్టీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షుడు దండు రమేష్ అన్నారు. కాటారం మండల కేంద్రంలో ఆదివారం చేవేళ్లలో జరిగిన ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ సమావేశంలో కాంగ్రేస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే ఎస్సీ, ఎస్టీలకు ఇచ్చిన హామీల పట్ల హర్షం వ్యక్తం చేస్తూ అంబేద్కర్ విగ్రహంకు పాలాభిషేకం చేసి పూలమాల వేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రేస్ పార్టీ అధికారంలోకి వస్తే దళితులకు, గిరిజనులకు న్యాయం జరుగుతుందని అన్నారు. బిజేపి పాలనలో దళితుల, గిరిజనుల ధన, మాన ప్రాణాలకు రక్షణ లేకుండా పోయిందని అన్నారు. దళితులకు భూములపై హక్కు కల్పించటంతో పాటు, సొంత గృహాలు, ఆర్థిక స్వావలంబనకు 12 లక్షల సహాయం, జనాబా దామాష ప్రకారం రిజర్వేషన్ల పెంపు తదితర అంశాలను ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈకార్యక్రమంలో కాంగ్రేస్ పార్టీ నాయకులు పంతగాని సమ్మయ్య, మలహాల్‌రావు, గుడాల అరుణ, దేవేందర్‌రెడ్డి, రమేష్‌రెడ్డి, అశోక్, రమేష్, రవీందర్‌రావు, అజిత్, రాజయ్య, చీమల సందీప్, కుంభం స్వప్న, కుంబం రమేష్‌రెడ్డి, సమ్మిరెడ్డి, తిరుపతిగౌడ్, రాహుల్, శ్రీహరి, రాజు, ప్రభాకర్, మొగిలి, కోటి, లచ్చిరెడ్డి, సదయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## జేఏసి నాయకులకు సన్మానం

*కాటారం, ఆగస్టు27, ప్రభాతవార్త*



కాటారం రెవిన్యూ డివిజన్ ఏర్పాటు కోసం పోరాటం చేసి సాధించిన జేఏసి నాయకులను ఆదివారం కాటారం మండల కేంద్రంలో కాంగ్రేస్ పార్టీ ఆద్వర్యంలో ఘనంగా సన్మానించారు. కాటారం రెవిన్యూ డివిజన్ కోసం 2016 నుండ జనగామ కర్ణాకర్ జేఏసి చైర్మన్ ఆద్వర్యంలో 45 రోజుల పాటు ఏకదాటిగా అనేక కార్యక్రమాలను నిర్వహించి సాధించటం జరిగిందని అన్నారు. అనాడు ప్రతిపక్షంలో ఉన్న మాజీ మంత్రి, మందని ఎంఎల్ఏ దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ధర్నాలో ప్రత్యక్షంగా పాల్గొని విజయవంతం చేశారని, సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకుపోవటం జరిగిందని వెల్లడించారు. పలువురు కాంగ్రేస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నుంచి బిఆర్‌ఎస్‌లోకి జోరుగా చేరికలు

ప్రభాతవార్త-హన్మకొండ:



నిరుపేద ప్రజలకు అండగా సీఎం కేసీఆర్ సారథ్యంలో అద్భుతమైన పథకాలు అమలు చేస్తున్నారని పరకాల శాసన సభ్యులు చల్లా ధర్మారెడ్డి అన్నారు. దామెరా మండలం కోగిలివాయి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు గులాబీ గూటికి చేరారు. వారిని ఎమ్మెల్యే గులాభి కండవా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీని ఎదురులేని శక్తి అని అన్నారు. తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి అవుతున్నట్లు గమనిస్తున్న ప్రజాప్రతినిదులు, నాయకులు, బిఆర్ఎస్ పార్లీలో చేరడానికి ఉత్సాహం చూపుతున్నారని అన్నారు. ప్రజల సమస్యలు పరిష్కారం బిఆర్ఎస్ ప్రభుత్వం ద్వారానే సాధ్యం అవుతుందని నాయకులకు విశ్వాసం ఉందన్నారు. తెలంగాణ సాధించిన పార్టీ ఏదైనా సాధిస్తుందన్న నమ్మకం ప్రజలలో బలంగా ఉందన్నారు. జరుగుతున్న అభివృద్ధిని అందరు గమణిస్తున్నారని అన్నారు. అనునిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామన్నారు. పార్టీలో చేరిన వారు చుక్క బాస్, ఈసంపెల్లి మొగిళి, గడ్డం రంజిత్‌కుమార్, మేకల ఎల్లయ్య, చుక్క యుగేందర్, అకునూరి రవి, ఈంసపెల్లి శ్రీను, గడ్డం టోనీ, గడ్డం సురేందర్, మేకల కిషన్, చుక్క చిరంజీవి, చుక్క నాథం, చుక్క మొగిళి ఈసంపెల్లి సారంగపాణి, గడ్డం రాంచందర్, మేకల దేవేందర్, గడ్డం రమేష్ తదితరులున్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యూలరైజ్ చేయాలి

**- హన్మకొండలో వేలాది మందిచే ఆత్మగౌరవ సభ**




ప్రభాతవార్త- హన్మకొండ:

తెలంగాణ రాష్ట్ర ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల జేఏసీ పిలుపు మేరకు ఆదివారం హన్మకొండ జిల్లా కేంద్రంలోని ఆర్ట్స్ కళాశాల ఆడిటోరియంలో నిర్వహించిన ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల ఆత్మ గౌరవ సభకు రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి వేలాది ఉద్యోగస్తులు హాజరైనా ఈ సందర్భంగా పలు తీర్మానాలు చేశారు. ప్రతి జిల్లా కేంద్రంగా జిల్లా స్థాయి ఔట్‌సోర్సింగ్ ఉద్యోగస్తుల ఆత్మీయ సమ్మేళనాలు రాభోయే వారాలలో నిర్వహించాలని లక్ష మందితో కూడిన తెలంగాణ రాష్ట్ర ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులతో మహాగర్జన సభ హైదరాబాద్ మహానగరంలో సెప్టెంబర్ నెలలో నిర్వహించుటకు జేఏసీ పిలుపునిచ్చిందన్నారు. తెలంగాణ ఉద్యమం నుంచి మొదలుకొని నేటి బంగారు తెలంగాణ వరకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసినటువంటి ఎన్నో ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు అందించటంలో ప్రముఖ భూమిక పోషించి రాష్ట్ర ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు ప్రభుత్వానికి అండగా నిలిచారని, ఇన్ని సంవత్సరాలుగా శాంతియుతంగా మంత్రి పట్ల విదేయతతో రాష్ట్ర ఔట్ సోర్సింగ్ ఉద్యోగస్తుల సభలు నిర్వహించుకుంటున్నామని జేఏసీ నేతలు తెలిపారు. ఇకనైనా తమ బాదలు పెద్ద మనస్సుతో అర్థం చేసుకొని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జేఏసీ నాయకులు దోయిపడి శ్రీధర్, లక్ష్మయ్య, రాజిరెడ్డి, జగదీష్, సూర్యకిరణ్, రాజేష్, శ్రీకాంత్‌చారి తదితరులు పాల్గొన్నారు.

## ఓరుగల్లు గడ్డ కళాకారుల అడ్డా: చీఫ్‌విప్

ప్రభాతవార్త- హన్మకొండ:




ఓరుగల్లు గడ్డ కళాకారుల అడ్డా అని ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. మదర్ ఫౌండేషన్ అవార్డు ప్రధానోత్సవ కార్యక్రమంలో దాస్యం 150 మందికి వివిధ రంగాల్లో విశిష్ట సేవలందించిన వారికి అవార్డు ప్రధానోత్సవం చేశారు. మదర్‌థెరిస్సా జయంతిని పురస్కరించుకొని మదర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన చిన్నారుల నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన చీఫ్‌విప్ మాట్లాడుతూ రెండు దశాబ్ధాలుగా ఎనలేని సేవ చేస్తున్నటువంటి మదర్‌ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మోటె చిరంజీవిని అభినందించారు. సంగీత, సాహిత, సామాజిక స్వచ్ఛంద సేవా సంస్థలో పనిచేస్తున్నటువంటి ఇంత మందిని ఒకే వేదిక తీసుకురావడం అభినందనీయమన్నారు. మదర్ థెరిస్సా స్ఫూర్తిగా ప్రతి ఒక్కరు సేవా గుణాన్ని అలవర్చుకోవాలని మరిన్నిసేవలు అందిస్తూ ముందుకు వెళ్లాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ కూడా చైర్మన్ మర్రి యాదవరెడ్డి, బలగం సినిమా సేమ్ బాబన్న, ప్రముఖ కవి పొట్లపల్లి శ్రీనివాసరావు, రెడ్‌క్రాస్ వైస్ చైర్మన్ పెద్ది వెంకట్‌నారాయణగౌడ్, కోశాధికారి పాపిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అంకురార్పణ జరిగింది.... ఇక యుద్ధమే!

**బిఆర్‌ఎస్ వర్సెస్ బిజెపి**

పరకాల- ప్రభాతవార్త



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య నెలకొన్న విభేదాలు ఇటీవల పరకాలలో బహిర్గతమైనాయి. ఇక్కడ జరిగిన ముట్టడి కార్యక్రమం ప్రచ్ఛన్న యుద్ధాన్ని రాజేసింది. పరకాల నియోజకవర్గంలో చల్లా ధర్మారెడ్డిని ఓడించడమే లక్ష్యంగా పెట్టుకొని బిఆర్ఎస్ నుంచి బిజెపిలోకి చేరిప్పటి నుంచి ధర్మారెడ్డి చేయని అభివృద్ధి పనులపై విమర్శనాస్త్రాలు సంధించడం గమనార్హం. నీవు రూ.10వేలు ఇచ్చినా, తులం బంగారం బహుమతిగా ఇచ్చిన ఆద: పాతాళానికి తొక్కేస్తామని మొలుగూరి శపదం చేయడం గమనార్హం. ఆ ఇరు పార్టీల మధ్య మాటలు తూటాలే ఇన్నాళ్లు పేలాయి. అయితే అనూహ్యంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముట్టడికి వచ్చిన బిజెపి నాకులపై అధికారం మనదే దాడి చేయండనే రీతిలో బిఆర్ఎస్ వర్గీయులు ముట్టడి కార్యక్రమంలో ప్రత్యేక యుద్ధానికి శ్రీకారం చుట్టారు. బిజెపి నాయకులు ముందస్తు అరెస్టు చేసినప్పటికీ ఎమ్మెల్యే తీరును నిరసిస్తూ చేపట్టిన ముట్టడి కార్యక్రమం చిన్న సైజు రణరంగంగా మార్చివేసింది. ఈ ఘటనలో పలువురు బిజెపి నాయకులు తీవ్ర గాయాల పాలయ్యారని ఆ పార్టీ నేతలు తెలిపారు. తాము నీతిమాలిన చర్యలకు పాల్పడకుండా రాభోయే ఎన్నికల్లో బిజెపి సత్తా చూపిస్తామని ఆ పార్టీ నేతలు హెచ్చరిస్తున్నారు.

## ప్రతి ఒక్కరు ఓటు నమోదు చేసుకోవాలి

రాయపర్తి, ఆగస్టు 27, ప్రభాతవార్త



18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కును నమోదు చేసుకోవాలని తహసీల్దార్ ఎం.శ్రీనివాస్ అన్నారు. ఆదివారం మండలంలోని మైలారం గ్రామంలో ఓటర్ నమోదు కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంత్ బూత్ లెవల్ అధికారులకు బీఎల్‌వోలకు కిట్టులను అందజేశారు. నయాబ్, తహసీల్దార్ సూర్యనాయక్, ఆర్ఐ చంద్రమోహన్, సర్వేయర్ వీరస్వామి పాల్గొన్నారు.




## కాంగ్రెస్ రాష్ట్ర ఇంచార్జి రాక్రేతో సిపిఐ నేతల బేటీ

ప్రభాతవార్త-హన్మకొండ:



రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీతో పలు పార్టీలు పొత్తు కుదుర్చుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఆదివారం కాంగ్రెస్ రాష్ట్ర ఇంచార్జి రాక్రేతో సిపిఐ నేతలు బేటి అయ్యారు. మునుగోడు, కొత్తగూడ, హుస్నాబాద్, బెల్లంపల్లి అసెంబ్లీ స్థానాలు ఇస్తే పొత్తుకు లెఫ్ట్ నేతలు సిద్దం అని చెప్పినట్లు సమాచారం. కాగా మునుగోడు, హుస్నాబాద్ సహా ఒక ఎమ్మెల్సీకి రాక్రే ఒకే చెప్పినట్లు మిగతా స్థానాల విషయంలో పార్టీలో చర్చించి చెబుతామని హామి ఇచ్చినట్లు తెలిసింది.

## బాధిత కుటుంబానికి నాగార్జున డైరి ఆర్థిక సహాయం

రాయపర్తి, ఆగస్టు 27, ప్రభాతవార్త



మండలంలోని నాగార్జున డైరి పాల ఏజెంట్ దుబ్బాక మధుసూదన్ ఇటీవల అనారోగ్యంతో మరణించగా ఆదివారం బాధిత కుటుంబానికి నాగార్జున డైరి మేనేజింగ్ డైరెక్టర్ పుల్లూరి ప్రభాకర్‌రావు లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. వర్ధన్నపేట మున్సిపల్ చైర్మన్ ఆంగోతు అరుణ, డైరి సీఈవో కృష్ణప్రసాద్, ఏజీఎం సుధాకర్, సేల్స్ మేనేజర్ మంద సంపత్, సీపీఎం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులందరు ఓటు నమోదు చేసుకోవాలి

**-13వ వార్డు కౌన్సిలర్ శనిగరపు రజినీ నవీన్**

పరకాల, ఆగస్టు 27, ప్రభాతవార్త

పద్దెనిమిదేళ్లు నిండిన యువతీయువకులు ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోవాలని పరకాల మున్సిపల్ 13వ వార్డు కౌన్సిలర్ శనిగరపు రజిని నవీన్ అన్నారు. ఆదివారం ఓటరు నమోదు కార్యక్రమాన్ని ఆమె పరిశీలించి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె పాల్గొని మాట్లాడారు. ఓటు అనే వప్రజాయుధం ద్వారా మంచి సమాజం ఏర్పాటుకై కృషి చేయాలన్నారు. పద్దెనిమిది సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు దరఖాస్తు చేసుకొని అట్టి ఓటరు కార్డును ఆదార్‌కార్డుకు అనుసంధానం చేసుకోవాలన్నారు.

## మానవత్వం చాటుకున్న 'బ్లూకోట్స్'

పరకాల, ఆగస్టు 27, ప్రభాతవార్త

పోలీస్ పేరు చెప్పగానే 90వ దశకంలో భయపడేవారు. కానీ ప్రభుత్వాలు మారాయి. సమాజం మారింది. ఇప్పుడు ఫ్రెండ్లీ పోలీస్ వచ్చేసింది. కరుకు పోలీసు వారు కూడా కాఠిన్యాన్ని వదిలి ప్రజలకు సేవ చేయడంలో ముందు ఉంటున్నారు. పరకాల బ్లూకోట్స్ పోలీసులు మానవత్తం చాటుకున్నారు. పట్టణంలోని ఆకుల వాడలో గుర్తు తెలియని వ్యక్తి గత మూడు రోజుల నుంచి ధ్యాస లేకుండా పడి ఉన్న వ్యక్తి పట్ల పోలీసులు ప్రేమ చాటుకున్నారు. అయ్యో పాపం అనే వారు లేక పోవడంతో ఆ వ్యక్తి మూడు రోజుల నుంచి రోడ్డుపై అలాగే ఉన్నాడు. కొందరు గ్రహించి 100కు సమాచారం అందించారు. అక్కడికి బ్లూ కోట్స్ పోలీసులు చేరుకొని గత మూడు రోజులుగా ఏమి తినకపోవడంతో నిరసించిన అతనికి ఆహారం అందించి, ఆటోలో ఎక్కించి ఆసుపత్రికి చేర్పించారు. పోలీసుల సేవను చూసి పరకాల ప్రజలు శభాష్ పోలీస్ అంటున్నారు.

# నర్సంపేట వార్త

## బిఆర్ఎస్‌ది ఓటుబ్యాంకు రాజకీయాలను ప్రజలు గమనిస్తున్నారు

<u>*నెక్కొండ, ఆగస్టు 27, ప్రభాతవార్త*</u>

ఎన్నికలు రాగానే కొత్త పథకాలతో జిమ్మికులు చూపుతూ బిఆర్ఎస్ చేస్తున్న ఓటు బ్యాంకు రాజకీయాలను ప్రజలు గమనిస్తున్నారని నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బండి శివకుమార్‌లు అన్నారు. మండలంలోని అలంకానిపేట గ్రామంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాంపెల్లి శ్రావణ్ అధ్యక్షతన టీవీ యూత్ కాంగ్రెస్ డోర్ టూ డోర్ ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికార దాహంతో రోజు రోజుకు దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు. సామాన్య ప్రజలను ఆర్థిక బలహీనతల్ని ఆసరాగా చేసుకొని సంక్షేమ పథకాల పేరుతో బ్లాక్మెయిల్ రాజకీయాలకు పాల్పడుతున్న నాయకులకి బుద్దిచెప్పడానికి ప్రజలు, యువత సిద్దంగా ఉన్నారన్నారు. అలంకానిపేట గ్రామంలో అత్యధిక మెజారిటీ దిశగా పని చేయాలని నాయకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల



నాయకులు ఈదునూరి సాయికృష్ణ, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రావుల మహిపాల్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు సింగం ప్రశాంత్, సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ ఎడ్ల కిష్టయ్య, బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సముద్రాల కనకయ్య, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు మాజీ సర్పంచ్ ఇదాంపక ప్రకాశం, కాంగ్రెస్ పార్టీ యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు శివశంకర్, చాగంటి తిరుమల్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కొమ్ము దయాకర్, ఆకుల ఉప్పయ్య, కోలా నరేష్, బిర్రు కమల్, చీకటి సుమన్, మర్రి రవి, నీలం రవి, అంబాల బాలయ్య, రాంపెల్లి వెంకటయ్య, దంతాల యాకాంబ్రం, మర్రి యాకయ్య, లక్కకుల యాకయ్య, ఆంగోతు సిమ్లానాయక్, కోరుకొండ వెంకన్న, చీకటి వెంకన్న, కొమ్ము ఎల్లయ్య, ఆకుల వెంకటనర్సు, తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన సొసైటి చైర్మన్

<u>*నెక్కొండ, ఆగస్టు 27, ప్రభాతవార్త*</u>



మండల కేంద్రానికి చెందిన మడత గణేషన తల్లి మడత లక్ష్మి అనారోగ్యంతో మృతిచెందగా నెక్కొండ సొసైటి చైర్మన్ మారం మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి మృతిపట్ల ప్రగాడ సానుభూతి తెలిపి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయనతో పాటు చల్లా చెన్నకేశవరెడ్డి, కొమ్మారెడ్డి రవీందర్‌రెడ్డి, దేవనబోయిన వీరభద్రం, కొణిజేటి బిక్షపతి, రావుల భాస్కర్‌రెడ్డి, ఈదునూరి వెంకటేశ్వర్లు, కారింగుల సురేష్, మల్‌రెడ్డి కోటిరెడ్డి, వనం యాకాంతం, కందిక వీరస్వామి, డోలి రవి, ఈదునూరి రమేష్, కందిక శ్రీనివాస్, ఈదునూరి శ్రీనివాస్, మడత వెంకన్న, కందిక రాజు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ నుండి ఒకరి సస్పెన్షన్

<u>*చెన్నారావుపేట, ఆగస్టు 27, ప్రభాతవార్త*</u>



మండలంలోని లింగాపురం గ్రామానికి చెందిన ఒరుగంటి అనిల్ అనే వ్యక్తిని బిఆర్ఎస్ పార్టీ నుండి సస్పెండ్ చేసినట్లు గ్రామ పార్టీ అధ్యక్షులు తప్పెట రాజేందర్ తెలిపారు. కొద్ది రోజుల నుండి అనిల్ అనే వ్యక్తి పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారన్నారు. అలాగే ఇటీవల పార్టీ నుండి సస్పెండ్ అయిన వారితో దీక్షలో కూర్చోవడమే కాక పార్టీకి, ప్రభుత్వానికి వ్యతిరేకంగా సోషల్‌మీడియాలో పోస్టులు పెడుతున్నారన్నారు. నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆదేశాల మేరకు సస్పెండ్ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల ప్రధాన కార్యదర్శి నమిండ్ల స్వామి, ఎంపిటిసి పసునూటి రమేష్, వార్డు సభ్యులు శంకర్‌లింగం, రాములు, ఎల్లయ్య, శ్రీను తదితరులు ఉన్నారు.

## సింగరేణిలో ప్రోగ్రామర్ ట్రైనీ (ఐటీ) ఈ1 గ్రేడ్ పోస్టుల భర్తీకి రాత పరీక్ష

<u>*కొత్తగూడెం, ఆగస్టు 27 - ప్రభాతవార్త:*</u>

సింగరేణి సంస్థలో ఖాళీగా ఉన్న ప్రోగ్రామర్ ట్రైనీ (ఐటీ) ఈ1 గ్రేడ్ పోస్టులను అంతర్గత అభ్యర్థులతో భర్తీ చేసేందుకు ఆదివారం సింగరేణి మహిళా డిగ్రీ, పీజీ కళాశాలలో రాత పరీక్ష నిర్వహించడం జరిగింది. మొత్తం 4 ఖాళీలకు గాను 532 మందికి హాల్ టిక్కెట్లు జారీ చేయగా 477 మంది అభ్యర్థులు హాజరయ్యారు. ఈ రాత పరీక్ష సెక్యూరిటీ, విజిలెన్స్ సిబ్బంది పర్యవేక్షణలో సీసీ కెమేరాల నిఘా మధ్య నిర్వహించడం జరిగింది. సింగరేణి మహిళా డిగ్రీ, పీజీ కళాశాలలో జరిగిన ఈ పరీక్షను జీఎం పర్సనల్ కే.బసవయ్య పర్యవేక్షణలో జరిగింది. ఈ పరీక్ష పూర్తిగా మెరిట్‌పై ఆధారపడి ఉంటుందని, దళారులకు ఎలాంటి ప్రమేయం ఉండదని, వారిని నమ్మి ఎవరూ మోసపోవద్దని సూచించారు. ఈ పరీక్ష పలితాలు ఆదివారం రాత్రి నుంచే సింగరేని వెబ్‌సైట్, సింగరేణి ప్రధాన కార్యాలయ ముఖద్వారం వద్ద నోటీస్ బోర్డు ద్వారా తెలియజేయడం జరుగుతుందని అన్నారు. జీఎం విజిలెన్స్ ప్రసాదరావు, జీఎం సెక్యూరిటీ బీఆర్ దీక్షితులు, జీఎం ఐటీ రాంకుమార్ రావు, చీఫ్ సెక్యూరిటీ శశిధర్‌రాజు, డీజీఎం పర్సనల్‌లు ధన్‌పాల్ శ్రీనివాస్, వేణుగోపాలరావు, విజిలెన్స్ ఆఫీసర్లు రాజేందర్‌రెడ్డి,పాల్గొన్నారు.

## ఖమ్మం సభకు తరలిన బిజెపి శ్రేణులు

<u>*నర్సంపేట, ఆగస్టు 27, ప్రభాతవార్త*</u>

ఖమ్మంలో నిర్వహిస్తున్న కేంద్రహోంశాఖ మంత్రి అమిత్‌షా భారీ బహిరంగసభకు నర్సంపేట మాజీ శాసన సభ్యులు జాతీయ కౌన్సిల్ సభ్యులు రేవూరి ప్రకాష్‌రెడ్డి నాయకత్వంలో నర్సంపేట పట్టణం నుండి భారీ సంఖ్యలో బిజెపి నాయకులు, కార్యకర్తలు బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు బాల్నె జగన్ మాట్లాడుతూ నర్సంపేటను అన్ని విధాలుగా అభివృద్ధి చేసిన రేవూరి ప్రకాష్‌రెడ్డిని గెలుపించుకుంటాం నర్సంపేటను అభివృద్ధి చేస్తాం అది బిజెపితోనే సాధ్యం. తొమ్మిదేండ్లు కోడి బూరు పీకి ఇప్పుడు ఇత్తులు వేస్తే నొప్పులు మరిచి ఓట్లు వేస్తారు అనుకుంటున్నారు. తెలంగాణ ప్రజలు చైతన్యవంతులు మీ ఆటలు సాగవన్నారు. అమలు కాని హామీలు ఇస్తూ ఓట్లు దండుకుందామని బీఆర్ఎస్ నాయకులు చెబుతున్నారన్నారు. నర్సంపేటలో బిజెపి జెండా ఎగురవేస్తామని దీమా వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట బిజెపి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

**చెన్నారావుపేటలో.....:**చెన్నారావుపేట మండలం నుండి బిజెపి శ్రేణులు ఆదివారం ఖమ్మం బహిరంగ సభకు తరలివెళ్లారు. రైతుగోస బిజెపి భరోసా అనే పేరుతో ఖమ్మంలో బిజెపి భారీ బహిరంగ సభ నిర్వహిస్తుంది. ఇందుకు ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు జెండా ఉపి ప్రారంభించగా బస్సుల్లో ఖమ్మంకు తరలివెళ్లారు. వెళ్లిన వారిలో బిజెపి మండల పార్టీ కన్వీనర్ దామెరుప్పుల శేఖర్, సీనియర్ నాయకులు మల్లయ్య, రమేష్, లక్ష్మినర్సయ్య, రాజు, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.



## యూత్ కాంగ్రెస్ మండల కమిటీ ఎన్నిక

నల్లబెల్లి, ఆగస్టు 27, ప్రభాతవార్త

నల్లబెల్లి మండల యువజన కాంగ్రెస్ మండల కమిటీ ఎన్నిక కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిట్యాల తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షునిగా పురుషోత్తమ సురేష్, ఉపాధ్యక్షులుగా ఆవుల రానిల్, అడ్డకట్ల కోటి దుకిరె నవీన్, ప్రధాన కార్యదర్శిగా పొన్నాల ప్రభాకర్, కార్యదర్శులుగా ఏనుగంటి యుగేందర్, పెంతల రాజు, ఆంగోతు శ్రీను, ప్రచారకార్యదర్శిగా ముస్కు రంజిత్, సభ్యులుగా అజ్మీర రాందాస్, కొట్టం రాజ్‌కుమార్, ఈర్ల సాయి, మడపల్లి భాస్కర్, గడ్డి హరీష్‌లను నర్సంపేట మాజీ ఎమ్మెల్యే ఎఐసిసి సభ్యులు దొంతి మాధవరెడ్డి ఆదేశానుసారం ఎన్నుకోవడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి మాలోతు రమేష్, మండల ప్రధాన కార్యదర్శి చార్ల శివారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ఇస్తారి శేఖర్‌గౌడ్, వైనాల అశోక్, ఎన్ఎస్‌యూఐ నియోజకవర్గ అధ్యక్షులు భరత్, క్లస్టర్ ఇంచార్జిలు రాజిరెడ్డి, బావ్‌సింగ్, సందీప్, విక్రమ్, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.



## ప్లీనరికి సమావేశానికి పెద్దఎత్తున తరలిన మున్నూరు కాపులు

<u>*నర్సంపేట, ఆగస్టు 27, ప్రభాతవార్త*</u>

హైదరాబాద్ జలవిహారులో నిర్వహించిన మూన్నూరు కాపుల ప్లీనరి సమావేశానికి నర్సంపేట నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున మున్నూరుకాపు కుల పెద్దలు 100 మందికి పైగా ఆదివారం తరలివెళ్లినట్లు ఆ సంఘం నియోజకవర్గ కోఆర్డినేటర్ నాగిశెట్టి ప్రసాద్ తెలిపారు. నర్సంపేట టౌన్, ఖానాపురం, చెన్నారావుపేట, నల్లబెల్లి, నెక్కొండ, దుగ్గొండిలను ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వామనంలో వారు ప్లీనరి సమావేశానికి తరలివెళ్లినట్లు ఆయన పేర్కొన్నారు.

**నల్లబెల్లిలో :** హైదరాబాద్ నగరంలోని ఆదివారం జరిగిన మున్నూరుకాపు ప్లీనరి సమావేశానికి మండలం నుండి భారీగా మున్నూరుకాపులు బయలుదేరారు. అనంతరం



హైదరాబాద్‌లోని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొండ దేవయ్యపటేల్‌ను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఇందులో మండల అధ్యక్షుడు కస్తూరి రవీందర్ గౌరవ అధ్యక్షులు ఆకుల సాంబరావు, ప్రధాన కార్యదర్శి కొలగాని రామారావు, మహిళా అధ్యక్షురాలు జంగిలి పద్మ, ప్రధాన కార్యదర్శి మేడపల్లి శ్రీదేవి, నాయకులు సుధాకర్, ప్రభాకర్, రాజన్న తదితరులు పాల్గొన్నారు.

# మేడారం రోడ్లపై పట్టింపేది ....

-మహాజాతర వస్తేనే పనులకు మోక్షం ఉంటుందా..? -పట్టింపులేకుండా వ్యవహరిస్తున్న సంబంధిత శాఖ అధికారులు
-చీమలదార వలెనే తరలివస్తున్న భక్తులు -మహాజాతరకు ఇంకా 5 నెలలు మాత్రమే మిగిలి ఉంది

## -నిధుల మంజూరులో నిర్లక్ష్యమెందుకో ...?

మేడారం, ప్రభాతవార్త :

మేడారం రోడ్ల మరమ్మత్తులపై పట్టింపేది అని భక్తులు ప్రశ్నిస్తున్నారు. వేలాదిమంది భక్తులు వాహనాలలో తరలి వచ్చి మొక్కులు సమర్పిస్తున్నారు. ఆదివారం అయితే చీమలదార తలపించే విధంగా భక్తులు పొరుగు రాష్ట్రాల నుండి వస్తున్నారు. తెలంగాణ ప్రాంతం నుండి కాకుండా ఛత్తీస్‌ఘడ్, ఒడిస్సా, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, జార్ఖండ్ రాష్ట్రాల నుండి ఆదివారం వాహనాలలో తరలి వచ్చారు. మామూలు రోజులలో వేలాదిగా తరలివస్తున్నారు. మేడారం సందర్శించి తదితర మొక్కులు సమర్పించి బొగత జలపాతం, లక్నవరం, దామరవాయిలోని రాకాసిగుహలు, అడవుల అందాలను తిలకించి మూడు రోజుల పాటు జాతర పరిసరాలలో విడిది చేస్తున్నారు. శివరాం సాగర్ చెరువు మూల మలుపు వద్ద, ఆర్టీసీ వై.జంక్షన్ వద్ద ఇంగ్లీష్ మీడియం స్కూల్ ముందట, వెంగళాపురం గ్రామం వెలుపల బీటీ అంతా కొట్టుకుపోయి పెద్ద పెద్ద గుంతలు పడ్డాయి. వాహనాలు నడువలేని విదంగా ఉంది. ప్రతి రోజు భక్తులు దర్శనానికి వాహనాలలో వస్తున్నారు. ఆ గుంతల్లోనుండి



రావాలంటే ప్రమాదాలు జరుగుతుండగా అవస్థలు పడాల్సి వస్తుందంటున్నారు.

– నిర్లక్ష్యం నీడలో రోడ్ల పనులు

మేడారం పరిసరాల్లో గత అంతర్గత రోడ్లు, మరమ్మత్తులకు నిర్లక్ష్యం నీడలోనే మగ్గుతున్నాయనే ఆరోపణలు వస్తున్నాయి. అక్కడక్కడ పాడైన రోడ్లను సంబంధిత శాఖ అధికారులు పట్టించుకోవడం లేదంటున్నారు. జాతర నిధులు వస్తేనే మరమ్మత్తు పనులు చేపటిస్తామంటున్నారు. ఎంత వరకు సమంజసం అని ప్రశ్నిస్తున్నారు. పంచాయతీరాజ్ శాఖ ఆర్.డబ్ల్యూ.ఎస్ అధికారులు, ఆర్ అండ్ బీ అధికారులు నామమాత్రంగా కొలతలు కొలుచుకుని వెళ్తారే తప్ప మేడారం వైపున కన్నెత్తి చూడడం లేదనే విమర్శలు వస్తున్నాయి. జాతర ఇంకా పట్టుమని 5 నెలలే మిగిలి ఉంది.

-జిల్లా కలెక్టర్ దృష్టి పెడితేనే పనులు

మేడారం పరిసరాలలోని ప్రధాన రోడ్లపై జిల్లా కలెక్టర్ దృష్టి పెడితేనే సంబంధిత శాఖ అదికారులు వచ్చి చూసే అవకాశం ఉందంటున్నారు. అధికారులపై పాలకపక్షం పట్టించుకోకపోవడమే అధికారులు అలుసుగా చేసుకుంటున్నారు. రోడ్ల దుస్థితిని కలెక్టర్ పట్టించుకుని పాడైన రోడ్లకు మరమ్మత్తు పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని మేడారం వచ్చే భక్తులు కోరుతున్నారు.

## వరద బాధితులకు సహాయం

ఏటూరునాగారం రూరల్ ప్రభాతవార్త:

ములుగు జిల్లా ఏటూరునాగారం మండలం వీరాపురం కోయ చెరువు గ్రామాల ప్రజలకు వైఎస్‌టిఏఆర్ స్వచ్ఛంద సంస్థ వారు ఇటీవల కురిసినటువంటి భారీ వర్షాలకు వాగులు వంకలు పొంగడంతో సర్వం కోల్పోయిన నిరుపేద గిరిజనులకు కొంతమంది దాతలు మేమున్నామంటూ ముందుకు వచ్చి నిత్యవసర సరుకులు, బియ్యం పంపిణీ చేయడం జరిగింది. అందులో భాగంగా ఆదివారం వైఎస్‌టిఈఆర్ స్వచ్ఛంద సంస్థలు, బాధిత గిరిజనులకు దుప్పట్లో బియ్యం నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైఎస్‌టిఈఆర్ రాష్ట్ర అధ్యక్షులు సునీల్, సింగాడె స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ భాగ్యశ్రీ, తెలంగాణ మహిళ విశ్వవిద్యాలయ వైఎస్‌టిఈఆర్ యూనిట్ కోశాధికారి పద్మిని, సభ్యులు




సందీప్ వెంకటేష్, కిరణ్, స్థానిక ఏటూరునాగారం బిఆర్ఎస్ నాయకులు కునూరు మహేష్ గౌడ్, ఎండి.ఖాజా పాషా, ఎంపీటీసీ కోట నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీనరసింహ దేవస్థానానికి పోటెత్తిన భక్తజనం



మంగపేట రూరల్ ప్రభాతవార్త:

మంగపేట మండలంలోని మల్లూరు గ్రామంలో వెలసిన శ్రీ హేమచల లక్ష్మీనరసింహస్వామి వారి దర్శనానికి జనం పోటెత్తడం జరిగింది. ఆదివారం సెలవు దినం కవడంతో సుదూర ప్రాంతాల నుండి మల్లూరులోని శ్రీ హేమచల లక్ష్మీనరసింహ స్వామివారిని దర్శించుకున్నారు. దూర ప్రాంతాల నుండి వచ్చి స్వామివారిని దర్శించుకున్న భక్తులకు ఆలయం యొక్క విశిష్టితను ఆలయ పూజారులు భక్తులకు వివరంగా తెలిపారు.

## బొడ్రాయి ముత్యాలమ్మలకు బోనం వేడుకలు



మంగపేట రూరల్ ప్రభాతవార్త:

ఆదివారం మంగపేట గ్రామంలో బొడ్రాయి ముత్యాలమ్మ గ్రామ దేవతలకు మంగపేట మాజీ సర్పంచ్ జవంగుల చంద్రశేఖర్ ఆధ్వర్యంలో డోలి వాయిద్యాలతో అంగరంగ వైభవంగా భక్షనాలు సమర్పించుట జరిగింది. గ్రామప్రజలంతా సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో చల్లగా ఉండాలని అమ్మవారిని వేడుకోవడం జరిగింది. ఈ కార్యక్రమలో బహుజన పూజారుల సంఘం మండల అధ్యక్షుడు మానపల్లి వేణు, ప్రధాన కార్యదర్శి పల్లపు హరీష్, కొంచెం శ్రీనివాస్, అలివేలు రవి, నారాయణ, గౌరయ్య, గ్రామ ప్రజలంతా పాల్గొనడం జరిగింది.

## ఘనంగా బోనాల సంబురాలు

కారేపల్లి, ఆగస్టు 27, ప్రభాతవార్త :

సింగరేణి మండల వ్యాప్తంగా ఆదివారం అనేక గ్రామాల్లో శ్రావణమాసం సందర్బంగా ఇండ్ల దగ్గర బోనాలు తయారు చేసుకుని గ్రామ దేవతలకు ఊరేగింపుగా వచ్చి ముత్యాలమ్మ బోనాలు గ్రామ దేవతలకు సమర్పించారు. మాదారం, పేరుపల్లి గుట్ట కింద గుంపు భాగ్యనగర్ తండాతో పాటు మాణిక్యారం గ్రామపంచాయతీలో ఆదివారం బోనాల పండుగను గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు.

# ములుగు వార్త

## ములుగు వినియోగదారుల సమాచారకేంద్రం సభ్యులుగా మల్లయ్య

ములుగు, ఆగస్టు 27, ప్రభాతవార్త :

జయశంకర్ భూపాలపల్లి జిల్లా వినియోగదారుల సమాచార కేంద్రం అధ్యక్షుడు చల్లగురుగుల మల్లయ్య భూపాలపల్లి మరియు ములుగు జిల్లాల ఎక్జిక్యూటివ్ మెంబర్‌గా ఎన్నికయ్యారు. హైదరాబాద్‌లో ఆబిడ్స్ చిరాగ్ అలి లేన్ రాఘవరత్న టవర్స్‌లోని ఆల్ ఇండియా మైనింగ్ ఇంజనీర్స్ అసోసియేషన్ హాలులో జరిగిన కాన్ఫెడరేషన్ ఆఫ్ ఆల్ తెలంగాణ కన్స్యూమర్ ఆర్గనైజేషన్స్ రాష్ట్ర కమిటీ ఎన్నికలు క్యాట్కో చైర్మన్ వేముల గౌరీ శంకర్ రావు ఆధ్వర్యంలో జరిగినవి. ఈ ఎన్నికలలో మల్లయ్య రెండు జిల్లాల ఈసీ మెంబర్ గా నియామకమయ్యారు. రెండు సంవత్సరాలు పాటు ఈ పదవీ బాధ్యతలు నిర్వహించడం జరుగుతుంది. ఈ సందర్భంగా మల్లయ్య మాట్లాడుతూ తాను తన పదవిని సమర్ధవంతంగా నిర్వహిస్తానని, తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## టిఎస్ఎస్‌డబ్ల్యు బాలికల గురుకులంలో ఇంటర్ అడ్మిషన్‌లు

*28 వ తేదీ ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ఆఖరి అవకాశం*




ములుగు, ఆగస్టు 27, ప్రభాతవార్త :

ములుగు జిల్లాలోని తెలంగాణ సాంఘీక సం క్షేమ బాలికల గురుకుల కాలేజీలో ఇంటర్మీడియోట్ అడ్మిషన్‌లకు అఖరి తేదీ ఈ నెల 28 గా ప్రిన్సిపాల్ ఐ. శారద తెలిపారు. ఈ నెల 28 న ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ఆఖరి అవకాశం అని ఆమె పేర్కొన్నారు. ఎంపీసీ, బైపీసీ గ్రూపుల్లో సీట్లకు గాను స్పాట్ అడ్మిషన్‌లు ఉంటాయని తెలిపారు. పదవ తరగతి ఉత్తీర్ణులైన రెగ్యులర్ మరియు సప్లిమెంటరీ విద్యార్థులు అర్హులని, విద్యార్థినీలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. విద్యార్థులు ఒరిజినల్ సర్టిఫికెట్‌లతో హాజరుకావాలని ఆమె తెలిపారు.

## విద్యార్థులకు టై, బెల్టులు, పుస్తకాలు పంపిణీ



వెంకటాపూర్, ఆగస్టు 27, ప్రభాతవార్త :

మండలంలోని నర్సాపూర్ ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయుడు డా. సముద్రాల శ్రీనివాసాచార్యులు విదా ్యర్థులకు తన స్వంత ఖర్చులతో టై, బెల్టులు, ఐడెంటీ కార్డులు అందజేసి తన ఔదార్యం చాటుకున్నారు. ఎంతో వృత్తి నిబద్ధత కలిగి తెలుగులో విద్యార్థులకు వినూత్నరీతిలో బోధన చేస్తారు. గత కొన్నేళ్లుగా ములుగు ప్రాంతంలో ఆయన వివిధ పాఠశాలల్లో పనిచేసి ఎంతో మంది విద్యార్థులను ఉత్తములుగా తీర్చిదిద్దారు. నిరుపేదల విద్యార్థులకు సహాయసహాకారాలు అందించడంతో పాటు పలు సామాజిక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో నర్సాపూర్ పాఠశాలలో విద్యార్థులకు తనవంతు సహాయం అదించడం హర్శణీయం. ప్రధానోపాధ్యాయురాలు ఠాకూర్ మంజుల మాట్లాడుతూ ఎంతో ఉన్నతమైన ఆలోచనతో తన స్వంత డబ్బులతో పాఠశాలలోని విద్యార్థులకు టై, బెల్టు, ఐడి కార్డులు అందజేయడం అభినందనీయమని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా పేద విద్యార్థులకు ప్రయోజనం కలుగుతుందని అన్నారు. ప్రతి ఒక ్కరు ఉపాధ్యాయులు శ్రీనివాసాచార్యులను ఆదర్శంగా తీసుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో ఏళ్ల మధుసూదన్, విమల, మెరుగు యాకయ్య, బండారి జగదీష్, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# విప్లవ సాహిత్య పితామహుడు గద్దర్



## ఓయూ ప్రొఫేసర్ కాసిం

**నర్సంపేట, ఆగస్టు 27, ప్రభాతవార్త**

ప్రజాయుద్ధ నౌక గాయకుడు గద్దర్ విప్లవ సాహిత్యానికే పితామహుడిగా నిలుస్తాడని సమ సమాజ మార్పుకోసం ఆయన సాహిత్యం ఎంతో ఉపయోపడుతుందని ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫేసర్ కాసిం అన్నారు. ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పట్టణంలోని సిటిజన్ క్లబ్‌లో ఆదివారం ప్రజాగాయకుడు గద్దర్ లౌఖిక ప్రజాస్వామ్య వాది జహీర్‌అలీఖాన్‌ల యాదిసభ జరిగింది. ఈ సందర్భంగా కాసిం మాట్లాడుతూ గద్దర్ తెలుగు సమాజానికే కాక సాహిత్యంలో భారతదేశానికే లెజెండ్‌గా చెప్పుకోవచ్చన్నారు. పోరాట యోదుడు, విప్లవం పట్ల నిబద్ధత కలిగిన గద్దర్ దేశంలో పాటల ఉప్పెనను నెలకొల్పాడన్నారు. సమాజంలో ఉన్న ప్రతి వ్యక్తి గురించి గద్దర్ తన పాట పాడారని నేడు గద్దర్ లేకపోయినా అతని పాట బ్రతికే ఉంటుందన్నారు. తెలుగు సాహిత్యంలో 1940 నుంచి 80 వరకు శ్రీశ్రీ ప్రాచూర్యాన్ని పెంపొందితే 1971 నుంచి నేటి వరకు గద్దర్ తెలుగు సాహిత్యాన్ని బ్రతికించాడన్నారు. ఈ కాల యుగ పురుషుడు గద్దర్ లాంటి కవి పుట్టడం అసహజమన్నారు. తెలుగు సాహిత్యంలో వర్గ పోరాటాన్ని పాట ద్వారా విపులీకరించాడన్నారు. 1948 దళిత కుటుంబంలో పుట్టిన గద్దర్ అసలు పేరు విఠల్‌రావు 1964 వచ్చే సరికి సమాజంలో జరుగుతున్న అసమానతలను అవగతం చేసుకొని దేశంలో అంతరాలు ఉన్నాయని గమణించారన్నారు. తల్లి పురిటినొప్పుల బాద ఎలాగైతే తల్లికి తెలుస్తుందో అంటరానితనం కూడా అనుభవించిన వాడికే తెలుస్తుందని అలాంటి అనుభవాల నుంచి గద్దర్ పాట పుట్టిందన్నారు. హైదరాబాద్‌లో విద్యాభ్యాసం చేసిన గద్దర్ 1966లో ఇంజనీరింగ్ పూర్తి చేసి 1967లో నక్సల్ బరి పోరాటాన్ని అవగతం చేసుకున్నాడన్నారు. 1977లో మొదటిసారిగా పిప్లవ రచయితల సంఘం మొదటి సభకు పోయాడని తన మొదటి పాట పిలుపు అనే పత్రికలో ప్రచురితం అయిందన్నారు. తెలుగు సాహిత్యంలో విప్లవ సాహిత్యాన్ని అనుభవించిన గొప్ప వ్యక్తి అన్నారు. భారతదేశ విప్లవానికి రూట్ మ్యాప్‌గా చెప్పుకునే వ్యవసాయ విప్లవం అనే పుస్తకాన్ని చదివి గద్దర్ తన పాటల ప్రస్థావాన్ని ప్రారంభించాడన్నారు. గద్దర్ సాహిత్యం ముక్కుసూటిగా ఉంటుందని తన పాట కూడా ముక్కుసూటిగా ఉంటుందన్నారు. సమాజంలో ఎక్కడ అణిచివేత ఉంటుందో ఎక్కడ అన్యాయం జరుగుతుందో అక్కడ గద్దర్ ప్రత్యక్షమై తన పాటను వినిపించాడన్నారు. 50 ఏళ్ల తన ఉద్యమ ప్రస్థానంలో గద్దర్ ఏనాడు మౌనంగా లేడని ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్న ఆ ప్రభుత్వానికి ప్రతిపక్షంగా వ్యవహరించాడన్నారు. మావోయిస్తు పార్టీ నుంచి బయటకు వచ్చిన తర్వాత ఎన్నికల పందాను సమర్ధించిన గద్దర్ తన పాటను సమాజం కోసమే ఉపయోగించాడే తప్పా ఏనాడు స్వార్ధ్యం కోసం పనిచేయలేదన్నారు. తన శరీరంలో ఒక తుపాకి గుండు ఉన్నప్పటికి తన గానాన్ని మాత్రం ఆపలేదన్నారు. ప్రజల పక్షాన నిలబడిన గద్దర్ ఒక శక్తిలాంటివాడని ఆయన మృతి ఈ సమాజానికి తీరని లోటని అన్నారు. అంతిమ యాత్రకు లక్షలాది మంది తరళివచ్చాడని గద్దర్ ప్రార్ధీవ దేహాన్ని చూడటానికి ముఖ్యమంత్రి కేసిఆర్ సైతం ఆరు గంటలు నిరీక్షించాల్సి వచ్చిందన్నారు. ఆయన ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ దేశంలో దోపిడి, హింస, అవినీతి, అంటరానితనం పోలేదని ఈ అవలక్షణాలు ఉన్నంత కాలం గద్దర్ లాంటి విప్లవకారులు సమాజంలో ఉంటారన్నారు. ఈ సందర్భంగా కళాకారులు చుక్క రాంనర్సయ్య, పుష్ప, రాజనర్సింహా, యోచనలు పాడిన పటలు ప్రజలను ఎంతో ఆకట్టుకున్నాయి. ఈ సభకు జనగాం కుమారస్వామి అధ్యక్షత వహించగా క్రాంతి సేవదల్ నాయకుడు పృద్విరాజ్‌తో పాటు స్థానిక ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు. మండలంలోని బిక్కాజిపల్లి గ్రామానికి చెందిన సింగనబోయిన లింగయ్య గద్దర్‌పై పాడిన పాటల సీడిని ఆవిష్కరించారు.

# బీసీలకు అందని రాజకీయ లబ్ది

## - అన్ని రంగాల్లో అణగదొక్కుతున్న రాష్ట్ర ప్రభుత్వం



**నర్సంపేట, ఆగస్టు 27, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్రంలో 54 శాతం ఉన్న బీసీలకు 10 శాతం మాత్రమే రాజకీయ లబ్ధి చేకూర్చి బీసీలను అన్ని రంగాల్లో అణగదొక్కుతున్నారని రాష్ట్ర బీఎస్పీ కార్యదర్శి డా.గుండాల మదన్‌కుమార్ అన్నారు. ఆదివారం నర్సంపేట నియోజకవర్గంలో బుర్రి సాగర్ అధ్యక్షతన డా.గుండాల మదన్‌కుమార్‌కి పూలమాలలతో, టపాసులతో, ఆటపాటలతో బైక్ ర్యాలీ నిర్వహించారు. అమరవీరుల స్తూపం కొమరం భీమ్ చాకలి ఐలమ్మ సర్దార్ సర్వాయి పాపన్న అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేస్తూ నివాళ్లర్పించారు. పాఖాల సర్కిల్, మల్లంపల్లి రోడ్డులోని సర్వాపూర్ వరకు భారీ ర్యాలీని నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ బీసీలు 54 శాతం ఉన్నా కానీ 16 శాతం రాజకీయ లబ్ధి కేటాయింపు మాత్రం 10 శాతం మాత్రమే జరిగిందన్నారు. మన తెలంగాణ రాష్ట్రంలో భూములు అమ్మటంలో అప్పులు చేయడంలో భూములు కబ్జా చేయడంలో మధ్యం వ్యాపారులతో అవినీతి బీసీలకు అణగదొక్కడంలో అబద్దాలు చేయడంలో పాలు మన రాష్ట్రం ముందంజలో ఉందన్నారు. రోడ్లు మండల మార్కెట్ సౌకర్యాలు లేవు రింగ్ రోడ్స్ లేవు. రైతు వేదికను పని లేకుండా ఉన్నాయి. సర్పంచ్‌లకు నిధులు రాక ఆత్మహత్యలు పాల్పడుతున్నారన్నారు. సర్పంచ్‌లకు నిధులు రాక ఆత్మహత్యలు పాల్పడుతున్నారన్నారు. పాకాల కాలువల మరమ్మత్తులు లేవు, కుల సంఘ భవనాలు లేవు నర్సంపేట వరంగల్ కారిడార్ పాడు ప్రాసెస్ లేదు ఇలా చెప్పుకుంటూ పోతే అనేక సమస్యలు ఉన్నాయి. అని డాక్టర్ ఉండాల మదన్‌కుమార్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో దార్ల శివరాజు, బీఎస్పీ కార్యదర్శి బొట్ల కార్తిక్, రాష్ట్ర నాయకులు వరంగల్ జిల్లా అధ్యక్షులు మంద శ్యామ్, గజ్జి దయాకర్, మసాని రమేష్, జీఎస్పీ సీనియర్ నాయకులు దేగల శ్రీనివాస్, ఒంటరి రాములు, తనుగుల శ్రీకాంత్, బస్కె అశోక్, విజయ పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలను పరామర్శించిన ఇనుగాల

**నడికూడ,ప్రభాతవార్త:**

నడికూడ మండలం నర్సక్కపల్లి గ్రామంలో 9టివి రిపోర్టర్ కోడెపాక దేవేందర్ తల్లి కొడెపాక సరోజన ఇటీవల అనారోగ్యంతో మరణించగా పరకాల నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఇనుగాల వెంకట్రామిరెడ్డి కాంగ్రెస్ నాయకులతో 9టివి రిపోర్టర్ దేవేందర్‌ను పరామర్శించారు. అనంతరం ఇనుగాల ట్రస్టు ద్వారా ఆర్ధికసాయం అందించారు.అలాగే ఇదే గ్రామానికి చెందిన లోనె సరిత,పుసుకూరి వీరాభాయిలు ఇటీవల అకాల మరణం చెందగా వారి కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించి ఇనుగాల ట్రస్టు ద్వారా ఆర్ధిక సాయం చేశారు. ఈ కార్యక్రమంలో ఇనుగాలతో పాటు పిసిసి కోఆర్డినేటర్ బొమ్మనపల్లి అశోక్, జిల్లా కిసాన్ కాంగ్రెస్ అద్యక్షుడు బొంపెల్లి దెవెందర్‌రావు, నడికూడ మండల అద్యక్షుడు బుర్ర దేవేందర్‌గౌడ్, మండల ప్రధానకార్యదర్శి మలహాల్‌రావు,మరియు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# కులాల మద్య చిచ్చుపెడుతున్న నర్సంపేట ఎమ్మెల్యే

**చెన్నారావుపేట, ఆగస్టు 27, ప్రభాతవార్త**

వివిధ సంక్షేమ పథకాల లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా చేయకుండా నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి కులాల మధ్య చిచ్చుపెడుతున్నాడని జల్లి గ్రామానికి చెందిన తొగరు చెన్నారెడ్డి అన్నారు. అర్హులైన పేదలకు న్యాయం చేయాలంటూ జరిగిన అవకతవకలపై విచారణ చేయాలంటూ స్థానిక మండల పరిషత్ కార్యాలయం ముందు మూడు రోజుల పాటు దీక్షలు చేపట్టిన విషయం తెలిసిందే. దీనిపై బిఆర్ఎస్ పార్టీ నాయకులు చేసిన ప్రతిపాధనలను తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు అదేవేధిక వద్ద ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలోన ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ఎమ్మెల్యే దళితులను గిరిజనులను బీసీ కులాలను కించపరుస్తున్నాడన్నారు. ఒకరికి ఇవ్వాల్సిందిపోయి దళితబందులో ఐదుగురికి ఎలా ఇస్తాడన్నారు. నిష్పక్షపాతంగా వ్యవహరించాల్సిన ఎమ్మెల్యే తన పార్టీ నాయకులతో చౌకబారు ప్రకటనలు చేయిస్తున్నాడన్నారు. లబ్ధిదారుల ఎంపికలో పక్షపాతం ఉందన్నారు. ఇదే అదునుగా భావించిన కొంత మంది వ్యక్తులు అక్రమాలకు పాల్పడుతున్నారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడ లేని విధంగా నర్సంపేటలో ఇలా జరగడం విడ్డూరంగా ఉందన్నారు. దళితులు పేదల పక్షాన నిలిచి తాము దీక్షలు, ఉద్యమాలు చేస్తుంటే తమపై అసత్యపు ఆరోపణలు, బెదిరింపులకు భౌతిక దాడులకు పాల్పడుతున్నాడని హెచ్చరిస్తున్నారన్నారు. ఇలాంటి బెదిరింపులకు ఒత్తిళ్లకు బయపడేది లేదన్నారు. తమ కుటుంబం మొదటి నుండి పేదలకు అండగానే నిలిచిందన్నారు. ఇదే పోరాటంలో తన తండ్రిని సైతం కోల్పోయానన్నారు. తాను ఇప్పటికైనా ఎప్పటికైనా దళితుల వెన్నంటే ఉండి ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడుతామని ఈ పోరాటంలో తమ ప్రాణాలు సైతం అర్పిస్తామన్నారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే పద్దతి మార్చుకోక పోతే వచ్చే ఎన్నికల్లో గుణపాఠం తప్పదన్నారు. ఈ సమావేశంలో చింతకింది శివకృష్ణ, మంద శంకర్, స్వామి, ఎండి.సుభాన్, ఎండి.ఆసీఫ్, రాదారపు వీరస్వామి, వంగపల్లి రాజు, యాట శరత్, సురేష్, సమ్మయ్య, శ్రీపాల్ తదితరులు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్, బిజెపి పార్టీలను చిత్తుగా ఓడించాలి



**రాయపర్తి, ఆగస్టు 27, ప్రభాతవార్త**

రాష్ట్రంలో ఉన్న ఎస్సీలు, ఎస్టీలు ముకుమ్మడిగా బీఆర్ఎస్, బిజెపి పార్టీల అభ్యర్థులను చిత్తుగా ఓడించాలని తెలంగాణ మాదిగ పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు గారే వెంకటేష్‌మాదిగ పిలుపునిచ్చారు. ఆదివారం మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీల రిజర్వేషన్లు ఎస్సీలకు 18 శాతం రిజర్వేషన్‌తో పాటు ఎస్సీల చిరకాల వాంచ ఆయన ఏబీసీడీ వర్గీకరణకు కట్టుబడి, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఏబీసీడీ వర్గీకరణ అమలు చేస్తామని చెప్పి కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ మాదిగ పరిరక్షణ సమితి తరుపున స్వాగతిస్తున్నామని అన్నారు. దేశంలో, రాస్త్రంలో ఉన్న రాజకీయ నాయకులు మాదిగలను రాజకీయంగా అనిచివేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఉన్న రాజకీయ నాయకులు మాదిగలను రాజకీయంగా అనిచివేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఉన్న ఎస్సీలు, ఎస్టీలు ఏకతాటిపైకి వచ్చి బిఆర్ఎస్ పార్టీని చిత్తుగా ఓమడించి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చే విధంగా కృషి చేయాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ డిక్లరేషన్‌లో ఎస్సీ, ఎస్టీలకు పెద్దపీట వేసిన కాంగ్రెస్ పార్టీని స్వాగతిస్తున్నామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ పేదల పార్టీ అని, తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని రాష్టంలోని ఎస్సీలు, ఎస్టీలు అందరు కాంగ్రెస్ పార్టీకి అధికారాన్ని కట్టబెట్టి తెలంగాణ తల్లి సోనియా గాంధీ రుణం తీర్చుకోవాలని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం దళితులకు మూడెకురాల భూమి, దళిత బందు పథకాల పేరుతో మాదిగలను అడుగడుగునా మోసం చేస్తుందని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ రాజకీయంగా మాదిగలకు సముచిత స్థానం కల్పించకుండా ఓట్ల కోసమే మాదిగలను వాడుకొని వదిలేస్తుందని అన్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్, బిజెపి ప్రభుత్వాలను చిత్తుగా ఓడించాలని అన్నారు. కేవలం ఓట్ల కోసం అధికారం కోసం మాదిగలను వర్గాలుగా చీల్చిన ఏకైక ముఖ్యమంత్రి సీఎం కేసిఆర్ అని అన్నారు. ఎస్సీలలో ఉన్నటువంటి మాదిగ, మాల ఉపకాలాలకు కాంగ్రెస్ పార్టీ డిక్లరేషన్లు మూడు కార్పొరేషన్లను ఏర్పాటు చేస్తానని చెప్పడం చాలా శుభసూచకమని, ఎవరి జనాభా దామాషా ప్రకారం వారికి న్యాయం జరగాలంటే వర్గీకరణకు అనుకూలమని చెప్పిన కాంగ్రెస్ పార్టీని రాష్ట్రంలో ఉన్నటువంటి ఎస్సీ, ఎస్టీలు కష్టపడి అధికారంలోకి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి సదరపు సాయిలు, వజిల్లా ఉపాధ్యక్షులు కొండేటి జోసెఫ్‌మాదిగ, జిల్లా కార్యదర్శి ఆకులపల్లి రవిమాదిగ, మండల నాయకులు గారే సంపత్‌మాదిగ, ఆకులపెల్లి రాజుమాదిగ తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం సభకు కదిలిన కాషాయ దళం

## అమిత్ షా సభకు వేలాదిగా తూర్పు బిజెపి శ్రేణులు

## జెండా ఊపి ప్రారంభించిన ఉత్తర్ ప్రదేశ్ ఎమ్మెల్యే సంజీవ్ అగర్వాల్



వరంగల్ ఆగస్టు 27 ప్రభాతవార్త:
ఖమ్మం వేదికగా భారతీయ జనతా పార్టీ తలపెట్టిన రైతు గోస బిజెపి భరోసా రైతు సభకు వరంగల్ తూర్పు నుండీ బిజెపి శ్రేణులు వేలాదిగా తరలి వెళ్లారు. ఈ సందర్భంగా ఉత్తర్ ప్రదేశ్ బరేలి కాంటోన్మెంట్ ఎమ్మెల్యే సంజీవ్ అగర్వాల్ జెండా ఊపి బస్సులను ప్రారంభించారు. ఈ సమావేశానికి బిజెపి జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీధర్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్ బాబు, ఎర్రబెల్లి ప్రదదీప్ రావు, తూర్పు నాయకులు గంట రవికుమార్, వన్నాల వెంకటరమణ ఆద్వర్యంలో వేలాదిగా బయలు దేరారు. ఈ సందర్భంగా కుసుమ సతీష్ బాబు మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్ర మోదీ పాలనలో రైతులకు కార్మికులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి ఎన్నో పథకాలు ప్రవేశ పెట్టాడని అన్నారు. ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్‌తో పాటు దేశంలోని తోక పార్టీలు కావాలనే రైతు కార్మికులకు వ్యతిరేఖ పార్టీగా బిజెపిపై బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. ఎన్నో ఏళ్లగా మూతపడిన రామగుండం ఎరువుల కర్మాగారాన్ని పునరుద్దరణ చేసారని హైదరాబాద్ కేంద్రంగా తృణధాన్యాల సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్, ఉద్యాన విశ్వవిద్యాలయం పరిశోధన, అభివృద్ధికోసం కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక నిధులు ఇచ్చిందని తెలిపారు. కెసిఆర్ రైతు చనిపోతే 5 లక్షలు ఇస్తున్నామని ప్రచారం చేసుకోవడం అత్యంత బాధాకరం అని ఆరైతు చనిపోకుండా ఉండటానికి కావాల్సిన గిట్టుబాటు ధర ఇవ్వడం లేదని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఫసల్ భీమా యోజన పథకం పకడ్బందీగా నిర్వహిస్తున్నా కెసిఆర్ ప్రభుత్వం రాష్ట్రంలో ఆ పథకం అమల చేమకపోవడం వల్లనే రైతులు తీవ్రంగా నష్టపోయారని అన్నారు. తెలంగాణలో కెసిఆర్ ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపడానికి ఖమ్మం వేదికగా జరగనున్న అమిత్ షా సభతో శాంఖరావం పూరించాలని పిలుపునిచ్చారు. ఈ సభకు బిజెపి శ్రేణులు కార్యకర్తలు నాయకులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు ప్రతీ ఇంటికీ చేరాలి

## ఉత్తర్ ప్రదేశ్ బరేలి కాంటోన్మెంట్ ఎమ్మెల్యే సంజీవ్ అనర్వాల్

వరంగల్ ఆగస్టు 27 ప్రభాతవార్త:
దేశ ప్రధాని నరేంద్ర మోడీ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను ఇంటింటికి తిరిగి ప్రచారం చేయాలని వరంగల్ తూర్పు నియోజకర్గం ఇన్చార్జిగా వచ్చిన ఉత్తర ప్రదేశ్ బరేలి కంటోన్మెంట్ ఎమ్మెల్యే సంజీవ్ అగర్వాల్ ఆదివారం 39వ డివిజన్లో ప్రచారం నిర్వహించారం. ఈ సందర్భంగా ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాదాసు రాజు ఆటోలో ప్రత్యేకంగా ఇంటికి తేనేటి విందుకు తీసుకుని వచ్చి అతిథి మర్యాదలు చేసారు. అనంతరం ఎమ్మెల్యే మట్లాడుతూ మొదటిసారి ముఖ్యమంత్రిగా గెలిచిన కెసిఆర్ డబుల్ బెడ్ రూము ఇల్లు కట్టిస్తానని పేద ప్రజలకు హామీలు ఇచ్చి తొమ్మిది సంవత్సరాలు గడిచిన ఇప్పటివరకు ఊసే లేదని మూడు ఎకరాల, దళిత బంధు, హామీలు దళితులను మోసం చేయడంలో కెసిఆర్ దేశంలోనే నెంబర్ వన్‌గా నిలిచారాని అన్నారు. దళితులకు న్యాయం జరగాలంటే రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ జెండా ఎగుర వేయాలని డబుల్ ఇంజన్ సర్కార్ రావాలని ఏక్ బార్ బిజెపి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో తూర్పు కన్వీనర్ పొట్టి శ్రీనివాస్ గుప్తా, డాక్టర్ వన్నాల వెంకటరమణ, జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల కిరణ్, పట్ల సాగర్, అరుణ, స్థానిక మహిళలు భాజాపా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్సీని మర్యాదపూర్వకంగా కలిసిన నన్నపునేని

## తూర్పులో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన

## మున్నూరుకాపు ప్లీనరీలో పాల్గొన్న నన్నపునేని

ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:
బిఆర్ఎస్ పార్టీ అధినేత తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు వరంగల్ తూర్పు ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను ప్రకటించిన సందర్భంగా ఎమ్మెల్సీ పేదల బంధవు బస్వరాజు సారయ్యను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించిన ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అనంతరం తూర్పు నియోజకవర్గంలో కరీమాబాద్‌లో ఫ్లెక్సీ ప్రింటింగ్ వ్యాపార సముదాయాన్ని ప్రారంభించడంతో పాటు 41వ డివిజన్‌లో 82 లక్షలతో చేపట్టబోతున్న అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు. తదనంతరం హైదరాబాద్‌లోని జలవిహార్‌లో జరిగిన మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటుకై నిర్వహించిన ప్లీనరీ సమావేశంలో రాష్ట్ర మంత్రి గంగుల కమలాకర్ ఎంపిలు వద్దిరాజు, రవిచంద్ర, ఆర్అండ్‌బి డెవలప్మెంట్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్, రాష్ట్ర అధ్యక్షులు కొండ దేవయ్య, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, మున్నూరు కాపు రాష్ట్ర జిల్లా ప్రతినిధులతో పాటు తూర్పు ఎమ్మెల్యే నరేందర్ పాల్గొని సమావేశంలో ప్రసంగించారు. పై కార్యక్రమాలలో ఎమ్మెల్యే వెంట కార్పొరేటర్లు దిడ్డి కుమారస్వామి, గందె కల్పన నవీన్, గుండేటి నరేందర్, పల్లం పద్మ రవి, ముష్కమల్ల అరుణ సుధాకర్, ఎనమాముల మాజీ మార్కెట్ చైర్మన్ తుమికి రమేష్‌బాబు తదితరులు ఉన్నారు.





# బిఆర్ఎస్‌లో చేరిన తిమ్మాపూర్ యువత



మామునూర్ ఆగష్టు 27 ప్రభాతవార్త:
ఖిలావరంగల్ మండలం 44వ డివిజన్ తిమ్మాపూర్ గ్రామానికి చెందిన యువకులు వరంగల్ జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ సమక్షంలో హన్మకొండలోని ఎమ్మెల్యే నివాసంలో పార్టీలో చేరారు. ఈ అందరినీ బిఆర్ఎస్ కండువా కప్పి సాధారనంగా అహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలో ప్రజాసంక్షేమ సథకాలు అన్నివర్గాల ప్రజలకు సమాన పాలన అందిస్తున్న తీరును చూసి అన్నివర్గాల ప్రజలు బిఆర్ఎస్ పార్టీలోకి వస్తున్నారని అన్నారు. బిఆర్ఎస్ పార్టీలోని ప్రతి కార్యకర్త పార్టీకి అండగా ఉండడమే కాకుండా వారిని కడుపులో పెట్టుకుని కాపాడుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఫాక్స్ చైర్మన్ ఊకంటి వనం రెడ్డి, రైతుబంధు మండల అధ్యక్షులు కంకణాల సంపత్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు జైపాల్ రెడ్డి, యూత్ అధ్యక్షులు సాయి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.




# పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసిన ఎమ్మార్వో



నడికూడ, ప్రభాతవార్త:
ఓటరు నమోదు కార్యక్రమంలో భాగంగా పోలింగ్ కేంద్రాలలో ప్రత్యేక క్యాంపెయిన్‌లను ఏర్పాటు చేయడం జరిగింది. నడికూడ ఎమ్మార్వో నాగరాజు పోలింగ్ కేంద్రాలను తనీఖీ చేసి బీఎల్వోలకు వివరాలను తెలియజేశారు. ఓటర్ల ప్రత్యేక నమోదు కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక క్యాంపెయిన్‌లు ఆగష్టు 26, 27, సెప్టెంబర్2, 3 వ తేదీలలో ఏర్పాటు చేయబోయే అన్ని పోలింగ్ కేంద్రాలలో బీఎల్వోలు హాజరవ్వాలన్నారు. పీఎస్‌కు సంబందించిన వివరాలను నమోదు చేయుటకు బీఎల్వోలు రిజిస్ట్రార్ కలిగి ఉండాలని అందులో ఫారం 6, 6బి, 7, 8 మరియు పిడబ్ల్యూడి, చనిపోయిన వారి వివరాలు నమోదు చేయాలన్నారు. పిఎస్ సంబందించిన పిడబ్ల్యూడి ఓటర్లును గుర్తించుటకు సందరం పెన్షన్‌కు సంబందించి సంబందిత పంచాయతి సెక్రటరీ వద్ద నుండి వివరాలు తీసుకోవాలి అదేవిదంగా అక్టోబర్1 2023 నాటికి 18 సం. నిండబోయే ప్రతి యువతను గుర్తించి వారు ఓటు హక్కు కల్పించుటకు ధరఖాస్తు చేసుకునేలా చూడాలని తెలియజేశారు. చనిపోయిన వారి లిస్టును కూడా తయారుచేసుకోవాలన్నారు. విఐపి ఓటర్లని గురించి అవి ప్రస్తుత ఓటర్ లిస్టులో ఉండేటట్లు చూసుకోవాలని బీఎల్వోలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు, బీఎల్వోలు పాల్గొన్నారు.

# ఘనంగా బీసీ కులాల ఆత్మగౌరవ భవన నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమం

## భారీగా తరళివెళ్లిన చాత్తాద శ్రీవైష్ణవబంధవులు




ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:
హైదరాబాద్ నగరం ఫిర్జదిగూడ స్థలంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా బిసి కులాల ఆత్మగౌరవ భవన నిర్మాణం కోసం ఆదివారం తెలంగాణ చాత్తాద శ్రీవైష్ణవ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీఅశ్వపురం వేణుమాధవ్ ఆధ్వర్యంలో జరిగిన సంఘ భవన నిర్మాణ భూమిపూజ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా బీసీ సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్ విచ్చేశారు ఆయనతో పాటు రాష్ట్ర మంత్రులు శాసన సభ్యులు పాల్గొని భూమి పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించి భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర వ్యాప్తంగానే కాకుండా పెద్ద ఎత్తున చాత్తాద శ్రీవైష్ణవ బాంధవులు ఉమ్మడి వరంగల్ జిల్లాల నుండి దాదాపు పది బస్సులు అలాగే జిల్లా నుండి జిల్లా అధ్యక్షులు రామానుజం జగదీశ్వర్, గోవిందరాజుల స్వామి ఆలయ ప్రధాన అర్చకులు జిల్లా ప్రధాన కార్యదర్శి వరయోగుల శ్రీనివాసస్వామి ఆధ్వర్యంలో బయలుదేరే రెండు బస్సులకు జెండా ఊపి ప్రారంభించిన వరియోగుల శ్రీనివాస్వామి. ఈ కార్యక్రమానికి వరంగల్ జోన్ మహిళా ఉపాధ్యక్షురాలు నేరాడుకొమ్మ హరిత జ్యోతి, రామానుజం జగదీశ్వర్, జిల్లా నాయకులు దాస్యం రవికుమార్, దాస్యం నారాయణస్వామి, దాస్యం నవీన్, దాస్యం శ్రీనివాస్, పుల్లకండం సత్యనారాయణ, దశరథి ప్రభావతి, గోవిందం పద్మవాతి, మెట్టుపల్లి శ్రీనివాస్, వనమముల పురుషోత్తం నేరేడుకొమ్మ వేణు తదితరులు పాల్గొన్నారు.

జనగామ వార్త

# కాంగ్రెస్‌ను నమ్ముకుంటే నట్టేట మునిగినట్లే

## మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

పాలకుర్తి, ఆగస్టు 27, ప్రభాతవార్త:
అన్నదమ్ముల్లా కలిసిఉన్న ఎస్టీల్లో వర్గీకరణ చిచ్చు పెట్టడానికి కాంగ్రెస్ కుట్రలుపోందుతుందని, కాంగ్రెస్‌ను నమ్ముకుంటే నట్టేట మునిగినట్లే తెలంగాణా రాష్ట్ర పంచాయితీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆరోపించారు. ఆదివారం పాలకుర్తిలో జరిగిన పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గోన్న మంత్రి కాంగ్రెస్ పార్టీపై ఆగ్రహాం వ్యక్తం చేశారు. మండలంలోని పెద్దతండా టిఎస్ కే తండా భిక్యానాయక్ తండాతో పాటు హార్యాతండాల్లో నూతన గ్రామపంచాయితీ భవనముల నిర్మణాములకు మంత్రి శంకుస్థాపనలు చేశారు. ఈమేరకు ఆయన మాట్లాడారు.. రైతలు నడ్డి విరవడానికి 3గంటల కరెంటు సరిపోదుందని అంటున్న కాంగ్రెస్ కావాలా లేదా రైతులకు 24 గంటల కరెంటు



ఇస్తున్న బీఆర్‌ఎస్ ప్రభుత్వం కావాల అని అంటూ కాంగ్రెస్ తీరును విమర్శించారు. నేడు ఎస్టీలో వర్గీకరణ చిచ్చుపెట్టడానికి కాంగ్రెస్ విశ్వప్రయత్నాలు చేసుందని ఆరోపనలు చేశారు. ప్రజలు కూడా తమ ఓటును అభివృద్ధి చేసున్న బీఆర్‌ఎస్‌కు వేయాలని, మరోసారి గెలిపించి పాలకుర్తిని అభివృద్ధిలో మరింతముందుకు తీసుకేళ్ళుదామని పలువురు నినాదాలు చేశారు. కార్యక్రమంలో ఆయాగ్రామాల సర్పంచ్‌లతో పాటు ఎంపీటీసీలు, ప్రజలు, వివిధశాఖలకు చెందిన అధికారులు తదితరులు ఉన్నారు.

## ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సభకు తరలిన జనగామ ఉద్యోగులు

జనగామ, ఆగస్టు 27, ప్రభాతవార్త;



ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యూలరైజ్ చేయాలంటూ వరంగల్‌లో తలపెట్టిన సభకు జనగామ జిల్లా ఉద్యోగులు ఆదివారం తరలివెళ్ళారు. తెలంగాణ రాష్ట్రంలో గత 9 సంవత్సరాలుగా ఔట్ సోర్సింగ్‌లో ఉద్యోగాలు చేస్తూన్న ఎంతో మందిని ప్రభుత్వం రెగ్యూలరైజ్ చేసి ఔట్ సోర్సింగ్‌ను లేకుండా చేస్తామని హామిఇచ్చిందని పలువురు వాపోయారు. ఈమేరకు ప్రభుత్వం ఇచ్చిన హామిని వేంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ జనగామ జిల్లాలో పని చేస్తున్న ఉద్యోగులు వరంగల్ సభకు తరలివెళ్ళారు. ఇందులో యునియన్ అధ్యక్షులు రాజేష్, కార్యదర్శి కనకరాజు, సంయుక్త కార్యదర్శి అన్నం సత్యపాల్‌తో పాటు తదితరులు ఉన్నారు.

## మున్నూరుకాపు యువత జిల్లా అధ్యక్షులుగా శ్రీనివాస్

తరిగొప్పుల, ఆగస్టు 27 ప్రభాతవార్త :



మున్నూరుకాపు జనగామ జిల్లా యువత అధ్యక్షులుగా నామ్ శ్రీనివాస్‌ను నియమించండం జరిగిందని శ్రీనివాస్ ఆదివారం ఓప్రకటనలో తెలిపారు. ఇలివల జరిగిన సమావేశంలో జిల్లా యువత అధ్యక్షులుగా తరిగొప్పుల మండలం బొంతగట్టు నాగారం గ్రామానికి చెందిన నామ్ శ్రీనివాస్‌ను నియమిస్తూ నియమాక పత్రాన్ని అందించినట్లు శ్రీనివాస్ తెలిపారు. ఈమేరకు ఆయన మాట్లాడుతూ తనకు అందించిన భాద్యతలను మరింత మేరుగుపర్చి సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. తనకు జిల్లా భాద్యతలను అప్పగించిన జిల్లా, రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

## శ్రీసీతారామచంద్రస్వామి ప్రచార రథంకు ప్రత్యేక పూజలు

కొడకండ్ల, ఆగస్టు 27 ప్రభాతవార్త :
వల్మీడి గ్రామంలో 4వతేదిన ప్రారంభానికి సిద్దమైన శ్రీసీతారామచంద్రస్వామి ఆలయ ప్రచార రథానినికి ఆదివారం పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈమేరకు ప్రతి ఇంటినుండి ఆలయప్రారంభానికి రావాలని కరపత్రాలతోపాటు బొట్టు పెట్టి ఆహ్వానించారు. గ్రామాల్లోనూ ప్రచారరథానికి భక్తులు సైతం ఘనస్వాగతం పలుకుతూ భజన కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సిందే రామోజీ, సర్పంచ్‌లు రాములు నాయక్, మందుల శిరీష, మల్లేష్, ఎంపీటీసీ చెంచు మణేమ్మ, రాజిరెడ్డి, మార్కెట్ చైర్మన్ పేరం రాములు, తదితరులు ఉన్నారు.



## ఎమ్మెల్యే రాజయ్యకు టికెట్ ఇవ్వాలి

రఘునాథపల్లి, ఆగస్టు 27 ప్రభాతవార్త :



స్టేషన్‌ఘనపూర్ ఎమ్మెల్యే డాక్టర్ టి రాజయ్యకు బీఆర్‌ఎస్ పార్టీ టికెట్ ఇవ్వాలని ఆదివారం రఘునాథపల్లి మండలంలో దళిత సంఘాఇల ఆధ్వర్యంలో భారీగా నిరసనలు వ్యక్తం చేశారు. రాబోవు అసెంబ్లి ఎన్నికల్లో స్టేషన్‌ఘనపూర్ ఎమ్మెల్యే టికెట్‌నూ రాజయ్యకే ఇచ్చేలా చూడాలని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి ప్రతాన్ని అందించారు. అలాగే ముఖ్యమంత్రి కేసీఆర్ మనసునూ మార్చి ఘనపూర్ ప్రజల కొరిక మేరకు రాజయ్యను గెలిపించుకొవాలని మండలంలో మహిళలు, నాయకులు నిరసనలు వ్యక్తం చేస్తూ భారీగా ర్యాలీలు చేశారు. ఇందులో ఘనపూర్, రఘునాథపల్లి మండలాలకు చెందిన దళితసంఘాల నాయకులు తదితరులు ఉన్నారు.

## సిద్దులగుట్టలో పూజలు చేసిన ఎమ్మెల్యే ముత్తిరెడ్డి

బచ్చన్నపేట, ఆగస్టు 27 ప్రభాతవార్త :



కొడవటూరు గ్రామంలోని సిద్దులగుట్టలోని శివాలయంలో ఆదివారం జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈమేరకు ఆలయంలో పూజల అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆలయ అభివృద్ధికి తనవంతుగా ప్రత్యక నిధులను కెటాయించి మరింత అభివృద్ధి చేస్తానని ఆలయ కమిటీ సభ్యుల సమావేశంలో తెలిపారు. అలాగే రాబోవు ఎన్నికల్లో బీఆర్‌ఎస్ పార్టీకి గతంకంటే ఎక్కువగా మేజారిటీ ఇచ్చి తనను గెలిపించుకొవాలని నియోజకవర్గ ప్రజలకు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, అర్చకులు, స్థానిక నేతలు ఉన్నారు.

## అంబేద్కర్‌కాలనీలో బోనాల జాతర



చంద్రుగొండ, ఆగస్టు 27 - ప్రభాతవార్త:
మండలంలోని అంబేద్కర్‌కాలనీ ముత్యాలమ్మ గుడి వద్ద గ్రామస్తులందరూ అంగరంగ వైభవంగా బోనాల జాతరను ఆదివారం నిర్వహించారు. అమ్మవారికి కోళ్లు, యాటపోతులు బోనాలతోటి నైవేద్యం సమర్పించారు. చంద్రుగొండ మాజీ సర్పంచ్ ఇస్లావత్ రుక్మిణి పాల్గొని గుడి చుట్టు వివిధ రకాల మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో గుడి చైర్మన్ ఎలమందల నరసింహారావు, మాజీ ఎంపీటీసీ బడుగు వెంకటేశ్వర్లు, మాజీ వార్డు మెంబర్ పిల్లి సుజాత, కాంగ్రెస్ మహిళా నాయకురాలు కృష్ణవేణి, రామిశెట్టి వెంకటేశ్వర్లు, ఎల్లయ్య, ఎలమందూరు సీతయ్య, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల మృతికి టీబీజీకేఎస్ సంతాపం

కొత్తగూడెం టౌన్, ఆగస్టు 27 - ప్రభాతవార్త:
సింగరేణి కొత్తగూడెం ఏరియా జీకేవోసీలో పనిచేస్తున్న ఈపీ ఆపరేటర్ గుండాల ప్రభాకర్, పీవీకే5లో పనిచేస్తున్న ఫ్యాన్ ఆపరేటర్ నర్సయ్య గుండెపోటుతో మరణించారు. వారి మరణవార్త తెలుసుకున్న టీబీజీకేఎస్ 11మెన్ కమిటీ మెంబర్ కాపు కృష్ణ వారివారిఇళ్లకు వెళ్లి మృతదేహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన వెంట సెంట్రల్ కమిటీ మెంబర్ మురాద్, జీఎంస్ట్రక్చర్‌నడ మెంబర్ జోసెఫ్, పిట్ సెక్రటరీ చిలక రాజయ్య, రాంసింగ్, అశోక్, తాతారావు, జాడి ప్రసాద్, మందా రవికుమార్, శ్రీనివాస్, వల్లాల రాయలింగు, గురు స్వామి, రాంచందర్, రామారావు, డాంగే, భాస్కర్, రవి తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారికి బోనమెత్తిన కోనేరు

కొత్తగూడెం టౌన్, ఆగస్టు 27 - ప్రభాతవార్త:



కొత్తగూడెంలో జరిగిన శ్రీమహంకాళి అమ్మవారి బోనాల జాతరలో కోనేరు సత్యనారాయణ (చిన్ని) పాల్గొన్నారు. అమ్మవారికి బోనమెత్తి సమర్పించారు. బోనాల జాతరలో పాల్గొన్న మహిళలకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గ ప్రజలను చల్లంగా చూడాలంటూ అమ్మవారికి మొక్కుకున్నారు.

# వసతి గృహాల్లో మౌలిక వసతుల కల్పించాలి

## వసతి గృహాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్





**ఖమ్మం, ఆగస్టు 27, ప్రభాతవార్త ః**

వసతి గృహ విద్యార్థులకు మౌలిక వసతుల కల్పన చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. ఆదివారం కలెక్టర్ నయాబజార్ బిసి బాలుర వసతి గృహాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పిల్లలను వసతి, మెనూ గురించి అడిగి తెలుసుకున్నారు. వసతిగృహంలో గదులు పరిశీలించారు. ఎన్ని టాయిలెట్ బ్లాకులు ఉన్నవి పరిశీలించి, పిల్లలకు సరిపోవునంతగా లేవని, టాయిలెట్ బ్లాకు నిర్మాణానికి ప్రతిపాదనలు సమర్పించాలని ఆదేశించారు. పిల్లలు ఏ పాఠశాలలో చదువుతున్నది, ట్యూటర్, పిల్లల చదువు విషయమై అడిగి తెలుసుకున్నారు. డిజిటల్ తరగతులు పిల్లలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. పరిశుభ్రతను పాటించాలని, ఆవరణలో నీరు నిల్వ కుండా చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. కలెక్టర్ తనిఖీ సందర్భంగా సహాయ బిసి సంక్షేమ అధికారి ఈదయ్య, వసతిగృహం సంక్షేమ అధికారి వెంకటేశ్వర రావు, అధికారులు ఉన్నారు.



## ఘనంగా బోనాల జాతర

**లక్ష్మీదేవిపల్లి, ఆగస్టు 27 - ప్రభాతవార్త:**

మండలంలోని బంగ్లోస్ ఏరియాలో ఉన్న శ్రీశ్రీశ్రీ పోచమ్మతల్లి దేవాలయంలో శ్రావణమాసం సందర్భంగా ఆదివారం బోనాల జాతర కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఆలయ నిర్వాహకులు పల్లా రాజనర్సు ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేశారు. కొత్తగూడెం పట్టణంలోని లేపాక్షి రోడ్ నుంచి రైతుబజార్ మీదుగా ఎంజీరోడ్ గణేష్ టెంపుల్ నుంచి బంగ్లోస్ ఏరియా దేవాలయం వరకు మహిళలు బోనాలు ఎత్తుకొని అమ్మవారికి సమర్పించేందుకు తరలి వెళ్లారు. వివిధ వేషధారణలు అందరినీ ఆకట్టుకున్నాయి.



# అమిత్ షా వస్తే అరెస్టు చేస్తారా



**ఖమ్మంకార్పొరేషన్, ప్రభాతవార్త :**

విద్యార్థి, యువజన కార్మిక సంఘాల నేతల అక్రమ అరెస్టులు అప్రజాస్వామికం ప్రజాస్వామ్యాన్ని కూనీ చేస్తున్న కేంద్రం ప్రభుత్వం, వంతపాడుతున్న రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా ఖమ్మం పర్యటనకు వస్తున్న నేపథ్యంలో ఖమ్మంలో ఎఐటియుసి పిడిఎస్‌యు నేతలను ఖమ్మం రెండవ పట్టణ పోలీసులు అక్రమంగా అరెస్టులు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించడం హేయమైన చర్య అని ఎఐటియుసి మున్సిపల్ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు భద్రాద్రికొత్తగూడెం, వరంగల్ జిల్లాల ఇన్చార్జి మందా వెంకటేశ్వర్లు, ఏఐవైఎఫ్ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి నానబాల రామకృష్ణ, ఏఐఎస్ఎఫ్ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి ఇటికాల రామకృష్ణ, ఎస్ఎఫ్ఐ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి తుడుం ప్రవీణ్, పిడిఎస్‌యు ఖమ్మం జిల్లా కార్యదర్శి జి.మస్తాన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా ఖమ్మం పర్యటనకు వస్తున్న సందర్భంగా విద్యార్థి, యువజన, కార్మిక సంఘాలు ఎక్కడ అడ్డుకుంటారో అని అమిత్ షాని నిలదిస్తారని భయంతో నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టులు చేశారని విమర్శించారు. అక్రమంగా అరెస్టు అయినవారిలో ఎఐటియుసి ఆటో వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పేరబోయిన మోహన్‌రావు, పిడిఎస్‌యు జిల్లా కమిటీ సభ్యులు ఎం.రామకృష్ణ, జె.ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# అమిత్‌షా వస్తున్న నేపథ్యంలో ముందస్తు అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నాం

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**

రైతు గోస బీజేపీ భరోసా పేరుతో ఖమ్మంలో బీజేపీ నిర్వహిస్తున్న సభకు హోం శాఖ మంత్రి అమిత్ షా వస్తున్నారనే పేరుతో ముందస్తు చర్యగా అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం(ఎఐపికెఎస్) జిల్లా అధ్యక్షుడు మలీదు నాగేశ్వరరావు, ఐఎఫ్‌టియు జిల్లా కార్యదర్శి జి.రామయ్య, ఇతర ప్రజాసంఘాల నాయ కులను అక్రమంగా అరెస్టు చేయడాన్ని అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం(ఎఐపికెఎస్) ఖమ్మం జిల్లా కార్యదర్శి ఆవుల వెంకటేశ్వర్లు ఖండించారు. ఇది అప్రజాస్వామిక చర్య అన్నారు. అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం గత సంవత్సరం ఢిల్లీ సరిహద్దుల్లో నల్ల చట్టాలకు వ్యతిరేకంగా ఏడాదికి పైగా రైతులు ఉద్యమించిన సందర్భంలో రైతులకు వారి డిమాండ్లను నెరవేరుస్తానని లిఖితపూర్వక హామీ ఇచ్చి ఏడాదిన్నర అవుతున్నా ఏమి అమలు చేయలేదని, పండించిన పంటకు కనీసం మద్దతు ధర గ్యారెంటీ చట్టం చేయాలని, నల్ల చట్టాలకు వ్యతిరేకంగా జరిగిన రైతు ఉద్యమంలో లఖింపూర్ కేరి సంఘటన, రైతు ఉద్యమంలో భాగంగా 750 మంది రైతులు ప్రాణాలు కోల్పోయారని, వారి కుటుంబాలకు న్యాయం చేయాలని, రైతంగాన, కార్మిక సమస్యలను పరిష్కరించకుండా రైతు గోసా బీజేపీ భరోసా పేరుతో సభని నిర్వహించడం విడ్డూరంగా ఉందని ఆయన అన్నారు. ఖమ్మం జిల్లా రైతాంగానికి నష్టం చేకూర్చే గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే అలైన్మెంట్‌ను ఖమ్మం జిల్లా నుండి మార్చాలని, లేదా ప్రస్తుతం బహిరంగ మార్కెట్ ప్రకారం సరైన ధర చెల్లించాలని, అలాగే కనీస మద్దతు ధర గ్యారంటీ హక్కుగా చట్టం తేవాలని ఆయన డిమాండ్ చేశారు.

## సందేష్ కరాటే అకాడమీ విద్యార్థుల ప్రతిభ

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**



ఖమ్మంలో ఆదివారం స్థానిక విన్ ఫీల్డ్ హై స్కూల్‌లో సందేష్ కరాటే అకాడమీ వారి ఆధ్వర్యంలో విద్యార్థులకు కరాటే బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్‌లను నిర్వహించగా 27 మంది విద్యార్థులు తమ ప్రతిభను చూపి వివిధ విభాగాలలో ఆరంజ్, యెల్లో బెల్ట్, సర్టిఫికెట్లు సాధించారు. ఈ కార్యక్రమానికి పర్యవేక్షలులుగా తెలంగాణ స్టేట్ చీఫ్ వి.చంద్రశేఖర్, సీనియర్ కరాటే మాస్టర్స్ ఎం.ఏ.గఫూర్, కరాటే రాము, బి.అశోక్‌లు వ్యవహరించారు. కరాటే బెల్ట్ సాధించిన విద్యార్థులను, వారి తల్లిదండ్రులకు విద్యార్థులకు శిక్షణ ఇచ్చిన కరాటే మాస్టర్ సందేష్‌ను, సహాయ, సహకారాలు అందించిన విన్ ఫీల్డ్ హై స్కూల్ మేనేజ్మెంట్‌కు, ప్రముఖ సమాజ సేవకుడు, జిల్లా బిఆర్ఎస్ నాయకులు పల్లా కిరణ్‌కుమార్ తమ అభినందనలు తెలియజేశారు.

## చంద్రాయన్ సక్సెస్‌లో భాగమైన మహిళ తల్లిదండ్రులకు ఆర్యవైశ్యుల సన్మానం

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**



సాయి గణేష్ నగర్ వాసవి క్లబ్ తరపున పుందరి ప్రసాద్ సమావేశంలో చంద్రాయన్ సక్సెస్‌లో భాగమైన ఆర్యవైశ్య మహిళ శ్రావణి తల్లిదండ్రులను సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమం వాసవి ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ గోల్డెన్ కేసీజీఎఫ్ కడవెండి శ్రీనివాస్ అధ్యక్షతన జెడ్‌సీ పుందరి ప్రసాద్, మహంకాళి మల్లేష్, ఐపీసీ కుమ్మరికుంట్ల శ్రీనివాస్, ఖమ్మం క్లబ్, శివాలయం క్లబ్ ప్రెసిడెంట్, సెక్రటరీల, క్లబ్ ప్రెసిడెంట్ ఒంకార్, ఫనిరాజుకుమార్, ట్రేజరర్ విశ్వనాథం, వెచ్చా కిషోర్, కొడుమూరు భద్రయ్య, భూమా నవీన్, కండిబండ భీమయ్య, యక్కల వెంకటేష్ తదితరుల సమక్షంలో భరత జాతి గర్వించదగ్గ అమ్మాయిని కన్న ఆ తల్లిదండ్రులు అయిన యక్కల ప్రసాదరావు, సుజాత దంపతులకు సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా కడవెండి శ్రీనివాస్ యక్కల శ్రావణితో లైవ్‌లో మాట్లాడి ఆమెను ఆమెను అభినందించారు.

## ఈ నెల 31న వినాయక చవితి ఉత్సవ కమిటీ ఏర్పాటు

**లక్ష్మీదేవిపల్లి, ఆగస్టు 27 - ప్రభాతవార్త:**

ప్రతీ సంవత్సరం పట్టణంలో వినాయక చవితి ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం దశాబ్దాలుగా కొనసాగుతున్న ఆనవాయితీగా అందరికీ తెలిసిన విషయమే. భగవత్ సంకల్పంతో ఈ ఏడాది కూడా కొనసాగించే ప్రక్రియలో భాగంగా వీహెచ్‌పీ ఆధ్వర్యంలో ఉత్సవ కమిటీని ఏర్పాటు చేసేందుకు నిర్ణయించినట్లు వీహెచ్‌పీ ఉపాధ్యక్షుడు దారా రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు. 31వ తేదీన స్థానిక వివేకానంద స్కూల్‌లో సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని, గణేష్ మంటపాల నిర్వాహకులు,పుర ప్రముఖులు, వీహెచ్‌పీ బంధువులు అందరూ హాజరై విజయవంతం చేయాలని కోరారు.

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## కేసీఆర్‌కు రుణపడి ఉంటాం.!

**- మినీ అంగన్‌వాడీ టీచర్ల హర్షం**

*భూపాలపల్లి రూరల్, ఆగస్టు 27 (ప్రభాతవార్త):*



రాబోయే రోజుల్లో సీఎం కేసీఆర్‌కు అండగా ఉంటామని మినీ అంగన్‌వాడీ టీచర్లు స్పష్టం చేశారు. ఆదివారం భూపాలపల్లి పట్టణంలోని అంబేద్కర్ సెంటర్‌లో మినీ అంగన్‌వాడీ టీచర్లు సీఎం కేసీఆర్, ఎమ్మెల్సీ కవిత, మంత్రి సత్యవతి రాథోడ్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. మినీ అంగన్‌వాడీ టీచర్లను ప్రమోట్ చేస్తూ నిర్ణయం తీసుకోవడం ఎంతో హర్షణీయమన్నారు. మెయిన్ అంగన్‌వాడీ టీచర్లుగా సీఎం కేసీఆర్ ప్రకటించడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షురాలు శోభతో పాటు మినీ టీచర్లు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన ఫోటో జర్నలిస్టులు

*భూపాలపల్లి రూరల్, ఆగస్టు 27 (ప్రభాతవార్త):*



భూపాలపల్లి పట్టణం మంజూర్‌నగర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డిని.. తెలంగాణ ఫోటో జర్నలిస్ట్ అసోసియేషన్ (టీపీజేఏ) జిల్లా కమిటీ మర్యాద పూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించారు. అలాగే, ఫోటోగ్రాఫర్ల సమస్యలపై వినతి పత్రాన్ని అందించారు. సమస్యల పరిష్కారం కోసం ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో టీపీజేఏ జిల్లా అధ్యక్షులు జాలిగం రాజు, ఉపాధ్యక్షులు ఇమ్రాన్, ప్రధాన కార్యదర్శి బంద మోహన్, కోశాధికారి కారుకూరి సతీష్, సహాయ కార్యదర్శి దండుగుల అశోక్, ప్రచార కార్యదర్శి తోట చంద్రశేఖర్, గుర్రం సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## బుల్లితెర నటుడు శ్రీనివాస్‌కు భారతీయ కళారత్న అవార్డు

*గణపురం, ఆగస్టు 27, (ప్రభాతవార్త) :*



గణపురం మండలం గాంధీ నగర్ గ్రామానికి చెందిన తెలంగాణ బుల్లి తెర నటుడు ఇంజపెల్లి శ్రీనివాస్ (సైదులు)కు భారతీయ కళారత్న అవార్డు లభించింది. పూనేలో ఆదివారం పద్మశ్రీ అవార్డు గ్రహీత గిరీష్ ప్రభునే చేతుల మీదుగా శ్రీనివాస్ అవార్డు అందుకున్నారు. చిన్న స్థాయి నుండి కార్మికులకు సేవలందిస్తూ సోషల్ మీడియాలో అనేక కామిడి ప్రోగ్రాంలు చేస్తూ అంచలంచెలుగా ఎదిగి అవార్డులు పొందిన శ్రీనివాస్‌కు కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి, ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు అభినందనలు తెలిపారు.

# కేసీఆర్ హయాంలోనే తెలంగాణ అభివృద్ధి

**భూపాలపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ లక్ష్మీనర్సింహా రావు ప్రమాణ స్వీకారం, వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి ఎంపీ పసునూటి దయాకర్, జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి**

*గణపురం, ఆగస్టు 27, (ప్రభాతవార్త) :*



కేసీఆర్ హయాంలోనే తెలంగాణ ఎంతో అభివృద్ధి చెందిందని, రాష్ట్రంలోనే రైతులు ఎంతో సంతోషంగా ఉన్నారని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం భూపాలపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పోలసాని లక్ష్మీనర్సింహరావు పాలక వర్గ ప్రమాణ స్వీకారానికి ముఖ్య అతిథులుగా ఎంపీ పసునూటి దయాకర్, ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, వరంగల్ రూరల్ జడ్పీ చైర్ పర్సన్ గండ్ర జ్యోతిలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ప్రమాణ స్వీకారం అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో రైతులకు ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కుతుందని తెలిపారు. మార్కెట్ కమిటీ పాలకవర్గం రైతులకు తోడుగా ఉండాలని, ప్రతిపక్ష నాయకులు కనీస అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని విమర్శించారు. కేసీఆర్ హయంలో తెలంగాణ ఎంతో అభివృద్ధి చెందిందని, ప్రతిపక్షాలు అసత్య ప్రచారాలతో పబ్బం గడుపుతున్నారని ఆయన అన్నారు. రాబోయే రోజుల్లో తెలంగాణలో మళ్లీ బిఆర్ఎస్ పార్టీ గెలుస్తుందని ఎమ్మెల్యే గండ్ర అన్నారు. అనంతరం నూతన పాలకవర్గానికి ఎమ్మెల్యే గండ్ర దంపతులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని జడ్పీటీసీలు, కౌన్సిలర్లు, సర్పంచ్ నారగాని దేవేందర్ గౌడ్, సొసైటీ చైర్మన్ పూర్ణ చంద్రారెడ్డి, ఎంపీటీసీలు మోటపోతుల శివశంకర్, అశోక్ రెడ్డి, బిఆర్ఎస్ అధికార ప్రతినిధి మోతె కరుణాకర్ రెడ్డి, మండల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మనుబోతుల గోపి ధన్యజీవి : సాబీర్‌పాషా

*కొత్తగూడెం టౌన్, ఆగస్టు 27 - (ప్రభాతవార్త):*




మనుబోతుల గోపి ధన్యజీవి అని సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా అన్నారు. కేసీఓపీ క్లబ్‌లో ఆదివారం అమరజీవి యూనియన్ కొమరయ్య కుమారుడు మనుబోతుల గోపి సంతాపసభ నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సంతాప సభలో వివిధ పార్టీల నేతలు కంచర్ల చంద్రశేఖర్, కోనేరు చిన్ని, మచ్చ శ్రీనివాసరావులతో కలిసి ఆయన మాట్లాడుతూ... కార్మికవర్గ పోషలిస్టు సిద్ధాంతాల కోసం పోరాడిన కొమరయ్య తనయుడుగా మనుబోతుల గోపి తండ్రి అడుగుజాడల్లో నడుస్తూ అనక సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రజల గుండెల్లో స్థానం సంపాదించుకున్న ధన్యజీవి అని శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సంతాపసభలో దుర్గారాశి వెంకన్న, వై.శ్రీనివాస్‌రెడినడ, కోటం రాజు, చంద్రగిరి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# మండలంలో అష్టదిగ్బంధనంలో కాంగ్రెస్

**- అయోమయంలో కార్యకర్తలు**

**- అదిష్టానం అంటించుకోకపోతే అందుకు మూల్యం చెల్లించక తప్పదంటున్న విశ్లేషకులు**

*చంద్రుగొండ, ఆగస్టు 27 - (ప్రభాతవార్త):*



చంద్రుగొండ మండలంలో కాంగ్రెస్ పార్టీ అష్టదిగ్బంధనం అయి ఆ పార్టీ కార్యకర్తలను అయోమయంలోకి నెట్టేసింది. మనకు తూర్పు పడమర ఉత్తర దక్షిణం నాలుగు దిక్కులుగా మండలంలో కాంగ్రెస్ పార్టీ నాలుగు గ్రూపులుగా విడిపోయి వేరువేరు కార్యక్రమాలు ప్రెస్‌మీట్‌లు ఏర్పాటు చేసి ఎవరి డబ్బా వాళ్లే కొట్టుకుంటూ ఆఖరికి చంద్రుగొండ మండల అధ్యక్షుడు ఎవరు అని కార్యకర్తలు అడిగిన ప్రశ్నకు సమాధానం చెప్పలేని స్థితిలో మండలంలో కాంగ్రెస్ పార్టీ గ్రుపులుగా రోజురోజుకు కొందరు సీనియర్ నాయకులు గ్రూపుల్ని ప్రోత్సహిస్తూ తమ నాయకుడు వసేనతనే కార్యక్రమంలో పాల్గొనడం ఆ తర్వాత సంబంధం లేనట్లు పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటూ మా నాయకుడే ఎమ్మెల్యే సీటు వస్తుందంటూ ఒకరి తర్వాత మరొకరు మండలంలోని గ్రామాల్లో కార్యక్రమాలు చేపడుతూ వరుస ప్రెస్‌మీట్‌లు ఏర్పాటు చేసి ప్రభుత్వంపై విరుచుకుపడుతూ పబ్బం గడుపుతూ ఫోటోలకు ఫోజులిస్తూ మండలంలో ఆపై గ్రామాల్లో కార్యక్రమాలు చేపడుతున్నారు. మండలంలో కాంగ్రెస్‌లో గ్రూప్ రాజకీయాలను చూస్తున్న అధికార పార్టీ నాయకులు ఈసారి కూడా అధికార పార్టీ నుంచి మెచ్చ నాగేశ్వరరావు ఎమ్మెల్యేగా గెలుపు నల్లేరు మీద నడక లాంటిదే అంటూ సవాల్ చేస్తున్నారు. అశ్వారావుపేట నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ ఎమ్మెల్యేగా టిక్కెట్‌కోసం నలుగురు ఆశావహులు ఉన్నారు. ఒక వర్గానికి చెందిన సున్నం నాగమణి ములకలపల్లి జెడ్పీటీసీగా గత 20 సంవత్సరాలపైగా పార్టీని నమ్ముకొని ఉన్నారు. ఈ సారి ఖచ్చితంగా టిక్కెట్ ఇస్తారు అంటూ ప్రకటన చేస్తున్నారు. మరొకరు మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు అధికార పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరి ఈ సారి ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా టిక్కెట్ కోసం ప్రయత్నం చేస్తున్నట్లు తెలుస్తుంది. అదే విధంగా మరొకరు వమిళ ఒగ్గిల పూజ గత కొన్ని నెలల నుంచి నియోజకవర్గంలో రాత్రింబవళ్లు అని తేడా లేకుండా గ్రామాల్లో వెళ్లి తమ సమస్యలు తెలుసుకొని వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని, ఈ నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా అవకాశం ఇస్తారని ఆశిస్తున్న అంటూ ప్రచారం ముమ్మరంగా చేస్తున్నారు., గతకొన్ని వారాల క్రితం అధికార పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిన మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి అనుచరుడు జారె ఆదినారాయణ అశ్వారావుపేట సీటు కన్ఫామ్ చేసుకొని పార్టీలో చేరినట్లు వార్తలు వస్తున్నాయి. ఆలు లేదు చూలు లేదు కొడుకు పేరు సోమలింగం అన్నట్లుగా ఎమ్మెల్యేగా ఆదినారాయణ కాకముందే కార్యకర్తలతో ఫోన్లకు స్పందించకపోవడం లేదంటే నిజంగా ఆదినారాయణకు అధికారం వస్తే అందరికీ అందుబాటులో ఉంటాడో లేడో తెలియదంటూ వారి కార్యకర్తలు చెప్పుకుంటున్నారు. వరుస ప్రెస్‌మీట్‌లో భాగంగా ఆదివారం చంద్రుగొండలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో టీపీసీసీ మెంబర్ సున్నం నాగమణి మాట్లాడారు. అధికార పార్టీ నాయకులు దళితబంధు, బీసీబంధు ఈ బంధు ఆ బంధు అంటూ అందిన కాడికి దండుకుంటున్నారని, పూర్తిగా బంద్ అయ్యే రోజు దగ్గరల్లోనే ఉందని ఖచ్చితంగా తెలంగాణలో కాంగ్రెస్ పార్టీయే అధికారంలోకి రాబోతుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం సంగతి పక్కన పెడితే అసలు మండలంలో కాంగ్రెస్ నాలుగు గ్రూపులుగా విడిపోయి ఎవరి నాయకుడితో వారే ప్రచారాలు చేస్తున్నారు అని అడిగిన విలేఖరి ప్రశ్నకు నాలుగు గ్రూపులు ఉన్న మాట వాస్తవమే అశ్వారావుపేట నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా సీట్ కోసం నలుగురు ఆశావహులు ఉన్నారు. అందులో ఎవరు ప్రయత్నాలు వారు చేస్తున్నారు. దానిలో నేను ఉన్న గత 20 ఏళ్లుగా పార్టీ కోసం కష్టపడి పార్టీ సిద్ధాంతాలతో ముందుకు వెళ్తున్నా ఖచ్చితంగా ఈసారి నాకే సీటు వస్తుందని ఆశిస్తున్నా అన్నారు. అయినా అధిష్టానం ఎవరికి టిక్కెట్ ఇచ్చినా ఆ అభ్యర్థి గెలుపు కోసం అందరం పనిచేస్తామని అన్నారు.

# రైతుగోస బిజెపి భరోసా యాత్రకు తరలిన నాయకులు

మహబూబాబాద్, ఆగస్టు27, (ప్రభాతవార్త)
ఖమ్మంలో జరుగుతున్న రైతుగోస బిజెపి భరోసా యాత్రకు మహబూబాబాద్ నుండి భారీగా తరలివెళ్లారని కార్యక్రమ ఇంచార్జ్ మాజీ ఎంపి చాడ సురేష్‌రెడ్డి, గిరిజన మోర్చ రాష్ట్ర అధ్యక్షులు జాటోతు హుస్సేన్‌నాయక్‌లు తెలిపారు. ఆదివారం ఖమ్మంలో జరుగుతున్న సభకు సుమారు 10వేల మంది 206బస్సులలో వెళ్లినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా బస్సులకు జెండా ఊపి ప్రారంభించారు.



అనంతరం వారు మాట్లాడుతూ.. రైతుగోస సభకు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా హాజరవుతున్నారన్నారు. బిజెపి సభకు వెళ్తున్న ప్రజలను చూస్తుంటే రాబోయే ఎన్నికల్లో బిజెపి జెండా ఎగురడం ఖాయం అని వారు ధీమా వ్యక్తం చేశారు. వారి వెంట వర్దన్‌రెడ్డి, రామచంద్రారావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యాప సీతయ్య, వల్లభి వెంకటేశ్వర్లు, చేబ్రూరి వెంకన్న, పట్టణ అధ్యక్షులు ఆకుల శ్రీనివాస్, సిద్దార్థరెడ్డి, సింగారపు సతీష్, పల్లె సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం సభకు తరలిన బిజెపి శ్రేణులు



కురవి, ఆగస్టు27, (ప్రభాతవార్త)
ఖమ్మంలో జరుగుతున్న రైతు గోస బిజెపి భరోసా బహిరంగ సభకు కేంద్రమంత్రి అమిత్‌షా హాజరవుతున్నందున ఆదివారం మండలం నుండి బిజెపి నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివెళ్లారని మండలపార్టీ అధ్యక్షుడు రామోజు నాగరాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో బిజెపి గాలి వీస్తుందని రాబోయే ఎన్నికల్లో బిజెపి అధికారంలోకి రావడం ఖాయం అని వారు ధీమా వ్యక్తం చేశారు. ఆయన వెంట జిల్లా నాయకులు కొంతం పెంటయ్య, బిజెపి నాయకులు ఉన్నారు.

----

# అంతర్గత కుమ్ములాటలతో విసిగి పార్టీకి రాజీనామా

## -పదేళ్ళకాలంలో గ్రామానికి నామమాత్రపు నిధులే -రేపు కాంగ్రెస్‌లోకి దెందుకూరు సర్పంచ్‌దంపతులు

మధిర,ఆగస్టు27(ప్రభాతవార్త)
బిఆర్ఎస్ పార్టీలో అంతర్గత కుమ్ములాటలతో విసిగి అవమానాలను ఎదుర్కోలేక ఆపార్టీకి రాజీనామా చేస్తున్నట్లు దెందుకూరు గ్రామ సర్పంచ్ కోటవిజయశాంతి, సొసైటీ ఛైర్మన్ కోటవెంకటకృష్ణ దంపతులు పేర్కొన్నారు. ఆదివారం గ్రామంలోని వారి నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, తాము కాంగ్రెస్‌పార్టీలో ఉన్నసమయంలో సొసైటీ ఎన్నికల సందర్భంగా నియోజకవర్గ ఇంఛార్జ్ లింగాలకమల్‌రాజ్ బిఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించారని, తాము అవినీతిపరులమైతే ఎలా పార్టీలో చేర్చుకున్నారో చెప్పాలని అన్నారు. కాంగ్రెస్‌పార్టీ అధికారంలో ఉన్న కాలంలో 9నెలల్లో రూ.3కోట్లతో గ్రామాన్ని



అభివృద్ధి చేసారని, పదేళ్ళకాలంలో దెందుకూరు గ్రామానికి ఇచ్చిన నిధులు కేవలం రూ.53లక్షలే నన్నారు. గ్రామంలో, పార్టీలోనెలకొన్న కుమ్ములాటలతో పాటు తమపట్ల అనుచిత విమర్శలు చేయడం పరిపాటిగా మారినా ఇంఛార్జ్‌గా ఉన్న నాయకుడు సమన్వయం చేయలేదన్నారు. తండ్రిలా తమను గుర్తించి పార్టీలో సముచిత గౌరవాన్ని ఇచ్చిన ఎమ్మెల్యే మల్లుభట్టివిక్రమార్కను కాదని, లింగాల ఆహ్వానం మేరకు పార్టీలో చేరితే తమకు లభించింది అవినీతి పేరుతో అవమానాలని ఆవేదన వ్యక్తం చేసారు. తాము అవినీతికి పాల్పడినట్లు ఆధారాలు చూపాలని, ఇందుకు తాము బహిరంగ చర్చకు సిద్దంగా ఉన్నామని, ఆధారాలు చూపితే రాజకీయాలనుండి తప్పుకుంటామని, లేకుంటే తమపై ఆరోపణలు, విమర్శలు చేస్తున్న చేసిన నాయకులు రాజకీయాలనుండి వైదొలుగుతారా అని ప్రశ్నించారు. తాము స్వశక్తితో ప్రజాసేవ చేసేందుకు రాజకీయాల్లోకి వచ్చామన్నారు. తాము 28న సోమవారం మధిర శాసనసభ్యులు,సిఎల్‌పినేత మల్లుభట్టివిక్రమార్క సమక్ష్యంలో కాంగ్రెస్‌పార్టీలో చేరుతున్నట్లు వారు ప్రకటించారు.

# రోడ్డు ప్రమాదం:వ్యక్తి మృతి

## గుర్తు పట్టలేనంతగా నుజ్జు నుజ్జు అయిన దేహం

వాజేడు,ఆగస్టు27,(ప్రభాతవార్త)
మండల పరిధిలోని జగన్నాధపురం జైజంక్షన్ వద్ద ఆదివారం రాత్రి ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది.రహదారిపై నడుచుకుంటూ వెళ్తున్న వ్యక్తిపైకి అటూగా ఇసుకలోడ్‌తో వేగంగా వస్తున్న లారీ ఢీకొట్టడంతోపాటు అతనిపై నుండి వెళ్లడంతో ఆయువకుడి అక్కడిక్కడే మృతిచెందాడు.శరీరం మొత్తం నుజ్జు నుజ్జు కావడంతో గుర్తుపట్టలేనంతగా ఛిద్రమైంది.వ్యక్తిని ఢీకొన్న లారీ ఆగకుండా వెళ్ళిపోవడంతో అక్కడే ఉన్న స్థానికులు వెంబడించి పట్టుకున్నారు.పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.మృతి చెందిన యువకుడు మండల పరిధిలోని మండపాక గ్రామానికి చెందిన చిచ్చుడి సురేష్‌గా గుర్తించారు ప్రమాదంకి దారితీసిన వివరాలపై పోలీసులు ఆరా తీస్తున్నారు పూర్తిస్థాయిలో వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

# దోబిఘాట్‌నూ కమ్మేశారు !

(పరకాల-ప్రభాతవార్త)
పరకాల పట్టణ రజకుల కోసం దామెర చెరువు శిఖంలో ధోభిఘాట్ నిర్మించారు.సర్వే నెంబర్ 508లో సుమారు 6.30 ఎకరాల భూమిలో నిర్మాణం జరిగింది.అప్పట్లో దామెర చెరువు కింద ఆయకట్టు భూమిలో ఎక్కువగా వరి పంట సాగు చేసేవారు.దాంతో నీరు పడక పరకాల రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న చలివాగు వద్దకు రజకులు బట్టలు ఉతికేవారు.అలాంటి దుస్థితిని గుర్తించిన అప్పటి ప్రభుత్వం రజకుల కోసం దామెర చెరువు శిఖం ప్రాంతంలో ధోభిఘాట్ నిర్మించి ఇచ్చింది.అయితే ఆ సమయంలో ధోభిఘాట్ కోసం బోరు వేయాల్సి ఉండగా వేయకపోవ డంతోఅది నిరుపయోగంగా ఉండిపోయింది.ప్రస్తుతం పట్టా భూముల పేరా ధోభిఘాట్ నిర్మాణాలు జరిగి అదొక కాలనీగా మారిపో యింది. ప్రస్తు తం ఆనవాళ్లు ఉన్న ధోభిఘాట్ నుంచే పరకాల నుంచి సీతారాం పురం వరకు బైపాస్ రోడ్డు నిర్మాణం జరిగింది.ముఖ్యంగా దామెర చెరువు మినిట్యాంక్‌బండ్‌గా రూపుదిద్ది సుందరీకరణ పేర చేపట్టిన పనులు ధోభిఘాట్‌నుకౌటేచేసిందనిరజకులుఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# మండలంలో కాంగ్రెస్ నాయకుడు డాక్టర్ రవి విస్తృత పర్యటన

ఇల్లెందు రూరల్, ఆగస్టు 27 - (ప్రభాతవార్త)
మండలంలోని ముకుందాపురం గ్రామంలో ఇల్లెందు నియోజకవర్గ అభ్యర్థిగా డాక్టర్ రవి కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న పథకాలను ప్రజలకు కూలంకశంగా వివరిస్తున్నారు. గ్రామ గ్రామాల్లో ప్రజలను తమ పార్టీ చేస్తున్నటువంటి పథకాలకు సహకరించాలని, కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొస్తేనే మన మనుగడ ఉంటుందని, మరలా బీఆర్ఎస్, బీజేపీలను తీసుకొస్తే మరింతగా మనల్ని మోసం చేసానతరని అన్నారు. తాము అధికారంలోకి వస్తే ప్రతి రైతుకు రూ.2 లక్షల వరకు రుణమాఫీని, నిరుద్యోగ భృతిని, వృద్ధులకు పెన్షన్, గ్యాస్ సిలిండర్‌పై తగ్గింపు ధరలకు



అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సాయి, రమేష్, రవి, నగేష్‌లు పాల్గొన్నారు.




# బంచరాయితండాలో తీజ్ వేడుకలు



కురవి, ఆగస్టు27, (ప్రభాతవార్త)
మండలంలోని బంచరాయితండాలో ఆదివారం తీజ్ పండుగను గిరిజన మహిళలు సాంప్రదాయబద్దంగా ఘనంగా జరుపుకున్నారు. ఈ వేడుకల్లో పాల్గొన్న దేవెందర్‌నాయక్ మాట్లాడుతూ.. ఈ తీజ్ పండుగ పెళ్లికాని యువతులు నిర్వహిస్తారన్నారు. బంజారాల సంస్కృతి సాంప్రదాయాలకు తీజ్ పండుగ ప్రత్యేకమైందని పండుగలో బోరడి ఝుప్కెరో కార్యక్రమం ప్రత్యేక ఘట్టం అన్నారు. బోరడి అంటే రేగుముళ్ల అని, ఝుప్కెరో అంటే గుచ్చడం అని అర్ధం. బుట్టలో గోధుమలను చల్లి రోజు సాయంత్రం బోరడి ఝుప్కెరో కార్యక్రమాన్ని నిర్వహిస్తారన్నారు. 7వ రోజు ఢమోళి చర్మో అంటే రొట్టెలు, బెల్లం కలిపిన ముద్దను భవాని అమ్మవారికి సమర్పిస్తారన్నారు. తొమ్మిదోవ రోజు బంజార ఆరాధ్య దేవతల ప్రతిరూపాలను మట్టితో తయారుచేసి పూజించి పెళ్లి జరిపిస్తారు. పెళ్లికాని ఆడపిల్లలు తమను దోక్రీగా ఊహించుకొని పెళ్లి అయితే ఇంటిని వదిలిపెట్టి వెళ్లాల్సి వస్తుందని ఏడుస్తారు. చివరిరోజు తీజ్ ఉత్సవానికి బంధువులను ఆహ్వానించి నూతన వస్త్రాలు ధరించి అత్యంత పవిత్రంగా మేరామా భవాని సేవాభయా(సేవాలాల్)కు పూజలు నిర్వహించి గంగమ్మఒడిలో నిమజ్జనం చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శరత్‌నాయక్, సీతారాంసాదు, మాలు సాదు, బిచ్చ సాదు, పున్నం, రామారావు, భరత్, రాములు, భాస్కర్, సుధాకర్, కిషోర్ పాల్గొన్నారు.

# నాగేశ్వర్‌రావు మరణం సిపిఐ పార్టీకి తీరనిలోటు



బయ్యారం, ఆగస్టు27, (ప్రభాతవార్త)
మద్దునూరి నాగేశ్వర్‌రావు మరణం సిపిఐ పార్టీకి తీరని లోటని సిపిఐ జిల్లా కార్యదర్శి బి.విజయసారథి అన్నారు. ఆదివారం ఆయన పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. బడుగుబలహీన వర్గాలకు అండగా ఉంటూ వారికోసం అనేక భూపోరాటాలు నిర్వహించారన్నారు. ఈ పోరాటాల సందర్భంగా అతనిమీద ఏడు కేసులు నమోదు అయ్యాయని జైలుజీవితాన్ని కూడా అనుభవించాడని గుర్తుచేశారు. బయ్యారం ఉక్కుపరిశ్రమ సాధన కోసం, పోడుభూములకు పట్టాలు ఇవ్వాలని సిపిఐ చేసిన ప్రతి పోరాటంలో ఆయన పాల్గొన్నారన్నారు. ఆయన కలలు గన్న సమసమాజ స్థాపన కోసం ముందుండి ఉద్యమాలు నడిపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర నాయకులు కట్టెబోయిన శ్రీనివాస్, మండల కార్యదర్శి సారిక శ్రీను, కలింగరెడ్డి, స్వామి, లోకేష్ పాల్గొన్నారు.

# స్పాట్ అడ్మిషన్‌కు దరఖాస్తుల ఆహ్వానం

మహబూబాబాద్, ఆగస్టు27, (ప్రభాతవార్త)
మహబూబాబాద్ సోషల్‌వెల్ఫేర్ బాలికల గురుకుల పాఠశాలలో ఇంటర్మీడియెట్ ప్రథమ సంవత్సరానికి ఈ నెల 28న స్పాట్ అడ్మిషన్‌కై దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ జయలక్ష్మి ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బైపిసి గ్రూప్‌లో-2 ఉండగా బిసి-1, ఎస్సి-1, ఎంఇసిటిలో 3ఉండగా ఎస్సీ వారికే మూడు ఖాళీలు కలవని ఆమె తెలిపారు. అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# ఉద్యమకారులను విస్మరించి,ద్రోహుల వెంట కేసిఆర్

## ప్రజలకు బిజెపిపై విశ్వాసం పెరిగింది : మాజీ మంత్రి ఈటెల రాజేందర్



నర్సింహులపేట, ఆగష్టు 27, ప్రభాతవార్త

ఉద్యమకారులను విస్మరించి,ద్రోహులను కేసిఆర్ వెంట పెట్టుకున్నాడని,ప్రజలకు బిజెపిపై విశ్వాసం పెరిగిందని మాజీ మంత్రి ఈటెల రాజేందర్ అన్నారు.ఆదివారం మండలంలోని పెద్దనాగారం స్టేజీ వద్ద ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన చేరికల మందిరంలో పరకాల నియోజకవర్గానికి చెందిన వివిధ పార్టీలకు చెందిన సుమారు వెయ్యిమంది డాక్టర్ పగడాల కాళీప్రసాద్ ఆధ్వర్యంలో బిజెపి పార్టీలో చేరగా వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.....ఇటీవల కేసిఆర్ ప్రకటించిన ఎమ్మెల్యే అభ్యర్థుల ప్రకటనల్లో కేవలం 17మంది బిసిలకే స్థానం కల్పించడంతో,బిసిలపై కేసిఆర్‌కు ఉన్న కపట ప్రేమ ఏలాంటిదో అర్థమైందన్నారు.బిజెపి 18 రాష్ట్రాల్లో అధికారంలో ఉందని,తిరిగి అధికారంలోకి వచ్చేది బిజెపి మోడీ ప్రభుత్వమే అన్నారు. తెలంగాణ ప్రజలు బిజెపి విశ్వాసం పెంచుకున్నారని,కేసిఆర్ ప్రభుత్వం కనుమరుగు కానుందన్నారు.ఈ కార్యక్రమంలో పరకాల మాజీ ఎమ్మెల్యే ములుగురు బిక్షపతి,జిల్లా ప్రధాన కార్యదర్శి జయంతి లాల్,హన్మకొండి జిల్లా ఇంచార్జీ మురళీధర్, జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సదానందం, జిల్లా ఉపాధ్యక్షులు శివకుమార్, జిల్లా కోశాధికారి పగడాల రాజ్‌కుమార్, రాజయ్య యాదవ్, బిజెవైం జిల్లా అధ్యక్షులు దివాకర్,ఎస్సారెస్పీ మాజీ చైర్మెన్ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## తొర్రూరు వార్త

## ఓటు హక్కు నమోదు చేసుకోవాలి

నర్సింహులపేట, ఆగష్టు 27, ప్రభాతవార్త



18సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ డేవిడ్ అన్నారు.ఆదివారం మండల కేంద్రంలో ఓటర్ల సవరింపుల జాబితాను పరిశీలించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ....బిఎల్ఓలు ఓటరు సవరింపుల ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ వివేక్,డిటి సంజీవ,బిఎల్ఓలు లలిత,సుహాసిని తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ షాక్...

### బిజెపిలోకి భూక్య జడ్పిటీసి సంగీత

### 1సంవత్సరం క్రితమే బిజెపిలోకి జడ్పిటీసి సంగీత వార్తలో కథనం

నర్సింహులపేట, ఆగష్టు 27, ప్రభాతవార్త



అధికార పార్టీకి చెందిన జడ్పిటీసి భూక్య సంగీత ఖమ్మం సభలో కేంద్ర హోం మంత్రి అమిద్‌షా సమక్షంలో ఆదివారం బిజెపి తీర్థం పుచ్చుకోవడంతో,మండల బిఆర్ఎస్ పార్టీకి గట్టిషాక్ తగిలినట్లైంది.కాగ మండల కేంద్రంలోని శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయం ప్రాంగణంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆమే మాట్లాడుతూ....ప్రధానమంత్రి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బిజెపి పార్టీలో చేరడం జరుగుతుందన్నారు.గత 1సంవత్సరం క్రితమే బిఆర్ఎస్ పార్టీకి చెందిన జడ్పిటీసి సంగీత బిజెపి పార్టీలో చేరడానికి ప్రణాళిక సిద్ధం చేసుకుని,చేరడానికి సిద్ధంగా ఉందని "వార్త" పత్రికలో రాసిన కథనం నేడు నిజమైందని పలువురు చర్చించుకోవడం గమనార్హం.ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ జిల్లా నాయకులు చీకటి మహేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## డ్రైవింగ్ లైసెన్స్‌ను సద్వినియోగం చేసుకోవాలి

తొర్రూరు రూరల్, ఆగష్టు27,ప్రభాతవార్త

ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి ఉచిత డ్రైవింగ్ లైసెన్స్‌ను గ్రామాల్లోని యువకులు సద్వినియోగం చేసుకోవాలని బిఆర్ఎస్ నాయకులు చిదురాల చంద్రయ్య అన్నారు. ఆదివారం మండలంలోని చీకటాయపాలెం గ్రామంలో యువకులకు డ్రైవింగ్ లైసెన్స్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. లైసెన్స్‌లు పొందిన వారికి 30రోజుల్లోపు ఒరిజినల్ కార్డు వస్తుందని అప్పటిదాకా లెర్నింగ్ లైసెన్స్‌ను ఉపయోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బూర్గుల సరోజవెంకన్న, గ్రామ బిఆర్ఎస్ నాయకులు తండ కిష్టయ్య, ఎంపిటిసి వేల్పుగొండ అలివేలుసోమన్న, మనోజ్, కిషోర్, బూర్గుల వెంకటయ్య, సంద్ర రాములు, ఏల్పుగొండ రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటా

నర్సింహులపేట, ఆగష్టు 27, ప్రభాతవార్త



పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని కాంగ్రెస్ పార్టీ డోర్నకల్ నియోజకవర్గ ఇంచార్జీ డాక్టర్ రామచంద్రునాయక్ అన్నారు. ఆదివారం మండలంలోని రామన్నగూడెం గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు ఉప్పలయ్య మృతి చెందటంతో భౌతికాయానికి పూలమాలలు వేసి నివాళ్ళర్పించి, మృతుని కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో మరిపెడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దాసరోజు చంద్రశేఖర్, పార్టీ నాయకులు ఖాన్, బిసి సెల్ అధ్యక్షులు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి సభకు తరలిన నాయకులు

ఇనుగుర్తి, ఆగష్టు 27,ప్రభాతవార్త

మండలంలోని వివిద గ్రామాల నుండి 12బస్సుల్లో సుమారు వెయ్యి మంది తరలివెళ్ళినట్లు బిజెపి మండల అధ్యక్షులు పంజాల దేవరాజ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో వచ్చే ప్రభుత్వం బిజెపి ప్రభుత్వమే అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ప్రభాకర్‌రెడ్డి,కార్యదర్శి పోలెపల్లి వెంకటేశ్వర్లు, బిజెవైఎం జిల్లా ఉపాధ్యక్షులు రాగుల రాజేష్, గణేష్, సీనియర్ నాయకులు బైరు రవి,ముఖేందర్‌రెడ్డి, బాలు,విష్ణు,సురేష్, బాబు, గ్రామ బూత్ అధ్యక్షులు,యువకులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

తొర్రూరు,ఆగష్టు 27,ప్రభాతవార్త



ప్రభుత్వము రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేసి పేద రెడ్డిలను ఆదుకోవాలని రెడ్డి పరివార్ సొసైటీ అధ్యక్షులు హనుమాన్ల దేవేందర్ రెడ్డి కోరారు.ఆదివారం స్థానిక లైన్స్‌క్లబ్ భవనంలో సంఘం ఆరవ వార్షికోత్సవం సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద రెడ్డి రైతులను గుర్తించి వారికి తగిన విధాలుగా సేవా కార్యక్రమాలు అందించడంలో రెడ్డి పరివార్ సేవా సొసైటీ (ఆర్ఎస్పిటి)ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు.ఈ సందర్భంగా రూ.1లక్ష 50వేల విలువైవ తార్పాలిన్లను వందమంది పేద రెడ్డి రైతులకు ఉచితంగా అందించారు.అంతరం సంఘం అధ్యక్షుడు బ్రహ్మానంద రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాట్లాడారు.గతంలో పేద రెడ్డి మహిళలకు కుట్టు మిషన్లు,పేద రెడ్డి రైతులకు చేతిపంపులు,టార్పాలిన్లు పేద రెడ్డి కుటుంబంలో ఎవరైనా మరణిస్తే వారికి ఆర్థిక సహాయాలు సంఘం తరపున అందజేసి ఆదుకున్నామన్నారు.సంఘం అభివృద్ధికి సభ్యులు అందిస్తున్న సహకారం మరువలేనిది అన్నారు.రాజకీయం విద్య ఉద్యోగాలలో సముచిత స్థానం ప్రభుత్వం కల్పించాలన్నారు. సంఘం అధ్యక్షుడు బ్రహ్మానంద రెడ్డి మాట్లాడుతూ ఆర్ఎస్పిటి ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామన్నారు. సమావేశంలో సంఘం ప్రధాన కార్యదర్శి ముద్దం విక్రమ్‌రెడ్డి, కోశాధికారి కొండం నరసింహారెడ్డి, ఉపాధ్యక్షుడు కందాడి అశోక్ రెడ్డి తో పాటు సంఘం ప్రతినిధులు మిరియాల సతీష్ రెడ్డి, ఉపేందర్ రెడ్డి, అచ్చిరెడ్డి, వెంకట్ రెడ్డి, అనంతరెడ్డి, పాల్గొన్నారు.

సేవా కార్యక్రమాలు నిరంతరాయంగా కొనసాగిస్తున్నామన్నారు. దానికి సభ్యుల సమకారం మరువలేనిదని భవిష్యత్తులో మరిన్ని

## రూ. లక్షలు వెచ్చించి నిర్మించిన ఆరోగ్య ఉప కేంద్రానికి దారేది ... ?




దమ్మపేట ఏజెన్సీ, ఆగస్టు 27, ప్రభాతవార్త: ప్రభుత్వం లక్షలరూపాలు ప్రజా ధనాన్ని వెచ్చించి ఆరోగ్య పరిరక్షణ కోసం నిర్మించిన ఆరోగ్య ఉప కేంద్రానికి కనీస దారి సౌకర్యం కూడా లేదని ప్రజలు వాపోతున్నారు. స్థానిక దమ్మపేట మార్కెట్ యార్డు రహదారి మీదుగా ముష్టి బండ వెళ్లే మార్గంలో ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం ఆరోగ్య ఉప కేంద్ర భవనాన్ని నిర్మించారు. రోడ్డు పక్కనే నిర్మించినా కనీసం అక్కడ ఆరోగ్య కేంద్రం ఉందని పరిశీలించి చూస్తే తప్ప కనిపించదు. ఆరోగ్య కేంద్రం ఆవరణలో నర్సరీని కూడా ఏర్పాటు చేయడంతో పెరిగిన మామిడి మొక్కలతో పిచ్చి మొక్కలు కూడా పెరిగి పెద్ద పెద్ద వృక్షాలు కావడంతో ఆరోగ్య ఉప కేంద్రానికి దారి కనిపించకుండా బయట నుండి చేసే వారికి భయానక వాతావరణం ఏర్పడింది. ఇక్కడ ఒక ఏఎన్ఎం, ముగ్గురు ఆశా వర్కర్లు విధులు నిర్వహిస్తున్నారు. కనీసం ఈ ఉప కేంద్రంలో నీటి సౌకర్యం లేదని గ్రామస్తులు వాపోతున్నారు. నిత్యం వైద్యం కోసన చిన్న పిల్లలు, పెద్దలు వెళ్తుంటామని వెళ్లే మార్గంలో విష సర్పాలు కూడా దర్శనమిస్తున్నాయని ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని వైద్యం కోసం వెళ్లాలి వస్తుందని పలువురు అంటున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు ఆరోగ్య ఉప కేంద్ర భవనం చుట్టూ ప్రహరీ గోడ నిర్మించాలని, అలాగే భవనం చుట్టూ ఉన్న వృక్షాలు, పిచ్చి మొక్కలను తొలగించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

## పోలింగ్ బూత్‌లను పరిశీలించిన జాయింట్ కలెక్టర్



దమ్మపేట, ఆగస్టు 27 ప్రభాతవార్త: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జాయింట్ కలెక్టర్ పి రాంబాబు దమ్మపేటమండలంలో ఆదివారం పర్యటించారు. ఈ సందర్భంగా మండలంలో జరుగుతున్న ప్రత్యేక ఓటర్ల నమోదు ప్రక్రియను ఆయన తనిఖీ చేశారు. త్వరలో ఎన్నికల నోటిఫికేషన్ రానున్న నేపధ్యంలో పోలింగ్ బూత్‌ల వద్ద జరుగుతున్న ఓటరు నమోదు ప్రక్రియ, సవరణలను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు, సలహాలు అందజేశారు. అదే విధంగా పోలింగ్ బూత్‌ల వద్ద అన్ని వసతులు ఏర్పాటు చేయాలని, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని స్థానిక అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ముజాహుద్దీన్, ఎంఈఓ కీసరి లక్ష్మి, డిప్యూటి తహశీల్దార్ భావన, బూత్ లెవల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వేదాంతపురం ఆలయంలో శ్రావణ పూజలు

అశ్వారావుపేట రూరల్, ఆగస్టు 27 ప్రభాతవార్త: మండల పరిధిలోని వేదాంతపురం గ్రామ శివారు అటవీ ప్రాంతంలో వేంచేసి ఉన్న అమ్మవారి ఆలయంలో ఆదివారం శ్రావణమాస ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం నుండి అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు, అలంకరణలు, హారతులు, కుంకుమ పూజలు జరిపి హారతులు నిర్వహించారు. సుదూర ప్రాంతాలకు చెందిన పలువురు భక్తులు అమ్మవారిని దర్శించుకొని మొక్కుబడులు చెల్లించుకున్నారు.

## నియోజకవర్గ సమావేశానికి తరలిరావాలి

గంగారం, ఆగస్టు 27, ప్రభాతవార్త: ములుగు జిల్లా కేంద్రంలోని డిఎల్ఆర్ గార్డెన్స్‌లో ఈనెల 28న జరిగే ములుగు నియోజకవర్గ స్థాయి ముఖ్యనాయకులు, ప్రజాప్రతినిధుల సమావేశానికి గంగారం మండలం నుండి కూడా తరలి వెళ్లాలని బిఆర్ఎస్‌పార్టీ మండల అధ్యక్షుడు ఇర్ప సూరయ్య కోరారు. మంత్రులు యెర్రబెల్లి దయాకర్‌రావు, సత్యవతిరాథోడ్, ఎంపి కవితలతో పాటు ఉమ్మడి వరంగల్‌జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు హాజరు కానున్న ఈ సమావేశంలో పలు అంశాలపై చర్చించనున్నారని, మండలానికి చెందిన పార్టీ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు తరలిరావాలని సూరయ్య విజ్ఞప్తి చేసారు.

## సైబర్ నేరాలపై అవగాహన



గూడూరు, ఆగస్టు 27, ప్రభాతవార్త: గూడూరు పోలీసుల ఆధ్వర్యంలో స్థానిక ఆటో డ్రైవర్లకు, యువకులకు సైబర్ నేరాలపై ఆదివారం అవగాహన కలిగించారు. ఈమేరకు స్థానిక బస్టాండ్ సెంటర్‌లో వీరిని సమావేశ పరచిన పోలీసులు సైబర్ సురక్షత-జాతీయ భద్రత నినాదంతో పోలీసులు చేపడుతున్న కార్యక్రమాలను వివరించారు. సైబర్ నేరగాళ్ల పట్ల అ ప్రమత్తంగా ఉండాలని, మొబైల్‌ఫోన్స్ ద్వారా వినియోగదారులను తప్పుదారి పట్టించి ఆర్థిక నేరాలకు పాల్పడుతున్నారని తెలిపారు. మొబైల్‌ఫోన్స్‌లో ఇంటర్‌నెట్ వాడే వారు రక్షణ లేని యాప్‌లు, లింక్‌ల పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. వ్యక్తిగత వివరాలను గోప్యంగా ఉంచుకోవాలని సూచించారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు సైబర్ నేరాలపై అవగాహన కలిగిస్తున్నట్లు తెలిపారు.

## వాగులో పడి వ్యక్తి మృతి

వాజేడు, ఆగస్టు 27, ప్రభాతవార్త: మండలంలోని కృష్ణాపురం గ్రామానికి చెందిన మడే జనకయ్య(53) శనివారం రాత్రి కృష్ణాపురం వాగులో పడి చనిపోయిన సంఘటన చోటుచేసుకుంది. పేరూరు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మృతుడు శనివారం రాత్రి చేపలు షికారుకి వాగుకి వెళ్లి తెల్లవారిన రాకపోవడంతో కుటుంబ సభ్యులు వాగు వద్ద వెతకగా వాగు ఒడుదన మృతుడి లుంగీ పంచె ఉండటంతో వాగులో వెతకగా వలలో చిక్కుకొని ఉన్న మృతదేహం లభ్యం అవ్వటంతో బయటకు తీసినట్లు పోలీసులు తెలిపారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి మృతదేహానికి పోస్ట్ మార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించారు. మృతుడికి భార్య, నలుగురు పిల్లలు ఉన్నారు. కుటుంబ పెద్దదిక్కు చనిపోవడంతో వారు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు.

## రేషన్ బియ్యంలో కల్తీ

ప్రభాతవార్త బోనకల్ ఆగస్టు 26: మండలంలోని కలకోట పంచాయతీలో ప్రభుత్వం సరఫరా చేస్తున్న రేషన్ బియ్యంలో కల్తీని గ్రామస్తులు గుర్తించారు. అచ్చం బియ్యంను పోలి ఉండి నానబెట్టినపుడు ఉబ్బి తేడాగా ఉండడంతో వాటిని గుర్తించి వేరు చేశారు. వాటిని పరిశీలించగా అవి ప్లాస్టిక్ బియ్యం అని గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. ఈ బియ్యం తినడం వల్ల అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని గ్రామస్తులు అంటున్నారు.

బియ్యం కల్తీ నిరోధించి.. ప్రజల ఆరోగ్యం కాపాడాలి : కలకోట సర్పంచ్ యంగల దయామణి

రేషన్ బియ్యం ఎక్కువగా పేదలు తింటున్నారని, దీంతో వారికి అనారోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉందన్నారు. అధికారులు స్పందించి ఈ కల్తీని నిరోధించి ప్రజల ఆరోగ్యం కాపాడాలని కలకోట సర్పంచ్ యంగల దయామణి అన్నారు. అధికారులు తనిఖీ చేయడం ద్వారా ప్రజల ఆరోగ్యానికి భరోసా ఇవ్వాలని, కల్తీ లేని బియ్యం సరఫరా చేయాలని ఆమె కోరారు.




## చదువుకు పేదరికం అడ్డుకాదు
-పిఎసిఎస్ వైస్‌చైర్మన్ మహేందర్‌రెడ్డి



కేసముద్రం రూరల్, ఆగస్టు27, ప్రభాతవార్త: చదువుకు పేదరికం అడ్డుకాదని ఎంబిబిఎస్ పట్టా పొందిన డాక్టర్ మానుపాటి ఉదయ్‌కిరణ్ నిరూపించాడని పిఏసిఎస్ వైస్ చైర్మన్ అంబటి మహేందర్‌రెడ్డి అన్నారు. మండలంలోని అమీనాపురం గ్రామానికి చెందిన ఎల్లస్వామి,నీలమ్మ దంపతుల కుమారుడు ఉదయ్‌కిరణ్ హైదరాబాద్‌లోని మహేశ్వరి మెడికల్ కాలేజీలో నీట్‌లో ఎంబిబిఎస్ సీటు రాగా ఎంబిబిఎస్ పూర్తిచేసి పట్టాతీసుకొని మొదటిసారి గ్రామానికి రాగా ఆదివారం అతన్ని, అతని తల్లిదండ్రులను శాలువాతో సత్కరించి అభినందించాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఒక సామాన్యమైన వ్యక్తి ఆటో నడుపుకుంటూ తన కుమారున్ని ఎంబిబిఎస్ చదివించడం హర్షించదగ్గ విషయం అన్నారు. పట్టుదల ఉంటే అసాధ్యమైన పనిని కూడా సుసాధ్యం చేసుకోవచ్చన్నారు. గ్రామాల్లో తన సేవలను అందించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు సామ సుధాకర్‌రెడ్డి, పందుల ఆనంద్, జన్ను కట్టయ్య, కరుణాకర్, రవి, మహేందర్, శ్రీనివాస్, నాగేంద్రబాబు, రాజు, సమ్మయ్య, సూర్యం, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గంగమ్మగుడి నిర్మాణానికి శంకుస్థాపన



కేసముద్రం, ఆగస్టు 27, ప్రభాతవార్త: కేసముద్రం స్టేషన్ పెద్దాయి చెరువు కట్టపై గంగమ్మతల్లి గుడి నిర్మాణానికి సర్పంచ్ బట్టు శ్రీను ఆదివారం శంకుస్థాపన చేసారు. సర్పంచ్ శ్రీను ఆధ్వర్యంలో పూర్తి ఖర్చులు భరించి ఈ గంగమ్మతల్లి గుడి నిర్మిస్తున్నట్లు స్థానిక గంగపుత్ర సంఘ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ శ్రీనును, ఉపసర్పంచ్ ముత్యాల నాగమణిశివకుమార్‌ను గంగపుత్ర సంఘం ప్రతినిధులు ఘనంగా సనా ్మనించారు. ఈ కార్యక్రమంలో గంగపుత్ర సంఘ ప్రతినిధులు ఇంద్ల ఐలయ్య, సందిరి రాజయ్య, పిల్లి రమేష్, ఇంద్ల వెంకన్న, ఎర్రబోయిన రామచందర్, పిల్లి శ్రీనివాస్, సందిరి శివ, నగేష్, రాంబాబు, ఈశ్వర్, రవి, శంకర్, అశోక్, శ్రీను, భిక్షపతి పాల్గొన్నారు.

## ఫొటోగ్రాఫర్ కుటుంబానికి ఆర్థికసాయం

గూడూరు, ఆగస్టు 27, ప్రభాతవార్త: రెండు మాసాల క్రితం రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మండలంలోని సీతానాగారం గ్రామానికి చెందిన ఫోటోగ్రాఫర్ సూత్రపు హరీష్ కుటుంబానికి జిల్లా ఫోటో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఆర్థికసాయం అందజేసారు. అసోసియేషన్ నిర్వహిస్తున్న కటుంబ భరోసా కార్యక్రమం కింద రూ.1.50 లక్షల చెక్కును జిల్లా అసోసియేషన్ రాష్ట్ర, జిల్లా అధ్యక్షులు ఎస్‌కె హుసేన్, నీలం రమేష్ చేతుల మీదుగా స్థానిక అసోసియేషన్ ప్రతినిధులకు అందజేసారు.

# వెంకట్యాతండాలో మొక్కలు నాటే కార్యక్రమం

కారేపల్లి, ఆగస్టు 27, ప్రభాతవార్త : వాతావరణ కాలుష్యాన్ని అధిగమించాలంటే పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని వెంకట్యతండా సర్పంచ్ బానోతు బుల్లి అన్నారు. గ్రామపంచాయితీలో ఆదివారం కోటి మొక్కలు నాటే కార్యక్రమంలో భాగంగా రహదారులకు ఇరువైపులా మొక్కలు నాటారు. భావితరాలకు ఆహ్లాదకరమైన జీవన విధానం దిశగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి మొక్కను బ్రతికించే బాధ్యత ప్రతి ఒక్కరిదని సూచించారు. మొక్కలు పెరగడం వల్ల మంచి గాలినిచ్చి, అనారోగ్యం నుండి ఆరోగ్యంగా ఉండగలుగుతామన్నారు. గ్రామంలోని రహదారికి ఇరువైపులా నాటిన మొక్కలను పంచాయితీ సిబ్బంది సంరక్షిం చాల్సిన బాధ్యతను తీసుకోవాలని తెలిపారు. రైతులు పొలం గట్లపై మొక్కలు నాటే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

# మహిళలను అభివృద్ధి చేసింది సిఎం కేసీఆర్

## మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

పెద్దవంగర, ఆగస్టు 27, ప్రభాతవార్త

రాష్ట్రంలో మహిళలను అభివృద్ధి చేసింది సిఎం కేసీఆరే అని రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. ఆదివారం మండలంలోని స్వయం సహాయక సంఘాలకు రూ.9కోట్ల చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం తులసి మండల సమాఖ్య సమావేశం ఏడవ వార్షికోత్సవ మహాసభలో పాల్గొని మాట్లాడుతూ.. సిఎం కేసీఆర్ వచ్చిన తర్వాతే రాష్ట్రం బంగారు తెలంగాణగా మారిందన్నారు. నేను పాలకుర్తికి వచ్చిన తర్వాతే నియోజకవర్గం అన్నివిధాలుగా అభివృద్ధి చెందిందన్నారు. నామీ పోటి చేసిన వారు మళ్లీ నియోజకవర్గంలో కనిపించలేదని, ఇప్పుడు వస్తున్న వారు కూడా ఎన్నికల తర్వాత కనిపించరని ఎద్దేవా చేశారు. మహిళలు అభివృద్ధి సాదిస్తేనే రాష్ట్రం, దేశం బాగుంటుందని, అందులో భాగంగానే మహిళలకు ఉచిత కుట్టుమిషన్ శిక్షణ, అనంతరం ఉచితంగా కుట్టుమిషన్‌లను పంపిణీ చేస్తున్నానన్నారు. సెప్టెంబర్ 8న మేగా జాబ్‌మేళా నిర్వహిస్తున్నామని, అర్హతలున్న వారందరికి ఉద్యోగ అవకాశం కల్పించడమే నా సంకల్పం అన్నారు. వచ్చేనెల 4న వల్మీడిలో సీతారామచంద్రస్వామి వారి విగ్రహాల పున:ప్రతిష్టాపన, దేవాలయ పున:ప్రారంబోత్సవం ఉన్నందున మహిళలందరు కుటుంబ సమేతంగా పాల్గొనాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ఈదూరి రాజేశ్వరి, తులసి మండలసమాఖ్య అధ్యక్షురాలు దంతాలపల్లి రేణుక, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, ఆయా సంఘాల ప్రతినిధులు, కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# చేయి ఎత్తుతారా... కారెక్కుతారా...







**పొదెం కృష్ణ ప్రసాద్ పయనమేటు ?**

**స్వచ్ఛంద విరమణ చేసిన కృష్ణ ప్రసాద్**

**బలమైన ఆదివాసీ రాష్ట్ర నాయకుడు పొదెం**

**ఆయన చేరికతో మారనున్న ములుగు రాజకీయాలు**

**అభ్యర్థి గెలువులో ఆయనే కీలకంగా మారనున్న వైనం**

ములుగు, ఆగస్టు 27, ప్రభాతవార్త :

రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ములుగు నియోజకవర్గంలో రోజు రోజుకు రాజకీయ పరిణామాలు అనూహ్యంగా మారుతున్నాయి. ములుగులో ప్రధాన పార్టీలైన బిఆర్ఎస్, కాంగ్రేస్ పార్టీలు గెలుపు లక్ష్యంగా పోటా పోటీగా ముందుకు పోతున్నాయి. ప్రధానంగా ఈ రెండు పార్టీలు తమ అభ్యర్ధి గెలుపును సవాలుగా తీసుకోనున్నాయి. రాష్ట్ర ముఖ్యమంత్రి బిఆర్ఎస్ అధినేత ములుగు అసెంబ్లీ స్థానాన్ని ఎలాగైన కైవసం చేసుకోవాలనే లక్ష్యంతో పావులు కదుపుతున్నారు. ఈ నేపథ్యంలోనే సోమవారం ములుగు డిఎల్ఆర్ ఫంక్షన్ హాలులో మంత్రులు దయాకర్ రావు, సత్యవతి రాథోడ్, రైతు బంధు సమితి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా రాజేశ్వర్ రెడ్డిల ఆధ్వర్యంలో కార్యకర్తల సమావేశం నిర్వహిస్తున్నారు. ఎందరో ఆశావాహులు ములుగు టికెట్ కోసం తమ తమ రీతిలో వారి గాడ్ ఫాదర్‌ల ద్వారా ప్రయత్నం చేసి నిరాశకు గురయ్యారు. అందులో మంగపేట మండలం తొండ్యాల లక్ష్మీపురం గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు పొదెం క్రిష్ణ ప్రసాద్ ఒకరు. ఈ నేపథ్యంలో పట్టువదలని విక్రమార్కుడిలా తన 20 నెలల ఉద్యోగ సర్వీసును త్యాగం చేసి రాజకీయ రంగప్రవేశం చేసేందుకు, ట్రైబల్ టీచర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు పొదెం కృష్ణ ప్రసాద్ స్వచ్ఛందంగా పదవీ విరమణ చేశారు. అటు ఉద్యోగ సంఘాల నేపథ్యం, ఉపాధ్యాయ వృత్తి, ఆదివాసీ సంఘాల ద్వారా ఆదివాసీల కోసం పోరాడిన అనుభవంతో పాటు అపారమైన రాజకీయ అనుభవం ఉంది. కృష్ణ ప్రసాద్ ములుగు మాజీ ఎమ్మెల్యే, ప్రస్తుత భద్రాచలం ఎమ్మెల్యే పొదెం వీరయ్యకు స్వయాన అన్న కుమారుడు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా బడే నాగజ్యోతిని బిఆర్ఎస్ పార్టీ అధిష్టాం ప్రకటించడం, కాంగ్రేస్ పార్టీ నుండి ములుగు ఎమ్మెల్యే అభ్యర్థిగా సీతక్క దాదాపుగా ఖరారు చేయడంతో ఈ సారి ములుగు ఎన్నికల ముఖచిత్రం నువ్వా నేనా అనే రీతిలో ఉంటుంది. ఇద్దరు ఆదివాసీ బిడ్డలు కావడంతో ఆదివాసీ ఓట్లు చీలిక జరిగి గెలుపు సాధించాలనే సంకల్పంలో బిఆర్ఎస్ పార్టీ ఉంది. అయితే ములుగు జిల్లాలో ఆదివాసీలు, ఆదివాసేతరులతో మంచి సంబంధాలు ఉన్న కృష్ణ ప్రసాద్ ఏ పార్టీలో చేరుతారనేది సందిగ్ధంగా మారడంతో ఆయన చేరికతో ఆ పార్టీ గెలుపు ఖాయంగా పలువురు రాజకీయ విశ్లేకులు పేర్కొంటున్నారు. ఓ వైపు బంజార కులానికి చెందిన మాజీ మంత్రి ప్రహ్లాద్ గత వారం రోజులుగా తన మద్ధతుదారులను కూడగట్టుకొని పార్టీ మారేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తుంది. ఇదే జరిగితే ఆదివాసీ ఓట్టు, నాన్ ట్రైబల్స్ ఓట్టు, బీసీ,మైనార్టీ, ఓసి ఓట్లు ఎవరికి ఎక్కువ పడితే వారే గెలిచే అవకాశం ఉంటుంది. ఈ నేపథ్యంలో కృష్ణ ప్రసాద్ ఉద్యోగాన్ని వదలి రాజకీయ రంగప్రవేశం చేసేందుకు సిద్ధం కావడం చర్చనీయాంశంగా మారింది. ఆయనను ఇప్పటికే జిల్లాలలోని కొన్ని రాజకీయ పార్టీలు తమ పార్టీలోకి రావాలని ఒత్తిడి తెస్తున్నట్లుగా సమాచారం. 1986వ సంవత్సరంలో ఐటిడిఏ టీచర్‌గా విధుల్లో చేరిన ఆయన 1989లో ఏపీటిడబ్ల్యుటియు వరంగల్ జిల్లా కమిటీలో బాధ్యతలు చేపట్టి 1994లో దినసరి వేతనంపై పనిచేస్తున్న ఉపాధ్యాయులను రెగ్యులర్ చేయించాడు. 1994లో తన బాబయ్ పొదెం వీరయ్య ఇండిపెండెంట్ అభ్యర్థిగా నిలబెట్టి ఆయన గెలుపుకోసం పనిచేశాడు. తుడుందెబ్బ ఏర్పాటు, ఆదివాసీ సంఘాల ఏర్పాటులో ఆయన క్రియాశీల పాత్రపోషించి ఆదివాసీ ఉద్యోగులు, ప్రజల హక్కుల కోసం పోరాడాడు. 1996 నుండి 2023 వరకు నేటి వరకు పోరాడి, ఐటిడిఏలో స్పెషల్ డీఎస్సీ, జీవో నెం.3 తో పాటు ప్రత్యేక జీవోలు తీసుకువచ్చాడు. 2009 లో కేంద్రం డీలిమిటేషన్‌లో భాగంగా ములుగు నియోజకవర్గాన్ని జనరల్ చేయడంతో ఆదివాసీ ప్రజాప్రతినిధులను, ఆదివాసీ సంఘాలను, ప్రజలను సమీకరించి పోరాడి తిరిగి ఎస్టీ రిజర్వ్ చేయడంలో కృష్ణ ప్రసాద్ పాత్ర కీలకం. 2010 లో తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా జాక్ చైర్మన్ గా పనిచేశాడు. 2011వ సంవత్సరంలో గిరిజన సంక్షేమ శాఖ ఉపాధ్యాయులకు సర్వీసు రూల్ ్స ఇప్పించారు. ఉద్యమ సమయంలో నేటి ఆరోగ్యశాఖ మంత్రి హరీష్ రావు బెంగళూరు హైవే పై వంటావార్పు కార్యక్రమానికి పిలుపునివ్వగా 400 మందిని తరలించారు. ఏటూరునాగారం మండలంలోని కంతనపల్లి వద్ద గోదావరిపై ప్రాజెక్టు నిర్మాణానికి ప్రభుత్వం పూనుకుంటే, దీనితో ఆదివాసీలకు తీరని నష్టం జరుగుతుందని రద్దయే ్య వరకు పోరాటం చేశారు. ములుగు నియోజకవర్గంలో ఎంతో పట్టు ఉన్న పొదెం కృష్ణ ప్రసాద్ చేరికతో ఆ పార్టీ గెలుపోటములు నిర్ణయించబడతాయనే నిర్వివాదాంశంగా పలువురు పేర్కొంటున్నారు.

# రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

చెన్నారావుపేట, ఆగస్టు 27, ప్రభాతవార్త

మండలంలోని లింగాపురం గ్రామ శివారు మేగ్యతండాలో ఆదివారం రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి సహకారంతో లింగాపురంలోని మేగ్యతండావరకు బీటీ, సీసీ రోడ్డు నిర్మాణం మంజూరి అయింది. అట్టి నిర్మాణ పనులను ఎంపిటిసి పసునూటి రమేష్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే ప్రత్యేక చొరవతో రోడ్డు నిర్మాణం మంజూరి అయిందన్నారు. రానున్నరోజుల్లో గ్రామంలో మరిన్ని అభివృద్ధి పనులు చేపడుతామన్నారు. రోడ్డు నిర్మాణానికి సహకరించిన ఎమ్మెల్యే వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అద్యక్షుడు తప్పెట రాజేందర్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి నమిండ్ల స్వామి, ఉపసర్పంచ్ వేముల రాజ్‌కుమార్, వార్డు సభ్యులు అజ్మీర శ్రీను, శంకరలింగం, భూపతి ఎల్లయ్య, బరిగెల రాజు, అజ్మీర రాము, గుగులోతు భద్రు, భాస్కర్, శివ రంజిత్, సారంగం, తదితరులు పాల్గొన్నారు.



# రక్తదానం చేయడం యువత బాధ్యత

## వరంగల్ పోలీస్ కమీషనర్ ఏ.వి.రంగనాథ్



ప్రభాతవార్త- హన్మకొండ:

రక్తదానంపై అవగాహన కల్పిస్తూ ప్రతి ఇంట్లో రక్తదాతలను తయారు చేయాలని, రక్తం దొరకక ఎవరు చనిపోకూడదనే ఉద్దేశంతో ప్రతి ఒక్కరికి రక్తదానంపై అవగాహన కల్పించాలనే భావనతో యంగ్ ఇండియన్ బ్లడ్ డోనర్స్‌క్లబ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన పోస్టర్‌ను వరంగల్ పోలీస్ కమీషనర్ ఏవిరంగనాథ్, ఐపీఎస్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ రక్తదానం చేయుటకు యువత ముందుకు రావాలని, రక్తదానం చేయడం ఓ బాధ్యతగా తీసుకోవాలని అన్నారు. వరంగల్ క్రైమ్స్ డీసీపీ దాసరి మురళీధర్ మాట్లాడుతూ సమాజ సేవ చేయడానికి యువత ముందుకు రావాలని, సేవ చేయడం గొప్ప అవకాశంగా భావంచాలని అన్నారు. ఈ సందర్భంగా అన్ని ప్రాంతాల్లో అవగాహన కల్పిస్తున్న ఫౌండేషన్ నిర్వాహకులను వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ పోలీస్ కమీషనర్ ఏవి.రంగనాథ్, వరంగల్ క్రైమ్ డీసీపీ దాసరి మురళీధర్, యంగ్ ఇండియన్ బ్లడ్ డోనర్స్ క్లబ్ వ్యవస్థాపకులు ప్రెసిడెంట్ బాలు, వరంగల్ పోలీస్ కానిస్టేబుల్, బ్లడ్ డోనర్ బ్లడ్ మోటివేటర్ కన్నె రాజు, అరవింత్ పాల్గొన్నారు.

# నిరుపేదల ఆర్థిక పురోగతే బిఆర్ఎస్ లక్ష్యం: చీఫ్‌విప్



ప్రభాతవార్త- హన్మకొండ:

నిరుపేదల ఆర్థిక స్వావలంబనే లక్ష్యంగా బిఆర్ఎస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసిఆర్ పనిచేస్తున్నారని బీసీ బందు పథకంలో భాగంగా పెట్టిన కిరాణాషాపును ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ ప్రారంభించారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గ దీన్ దయాల్ నగర్ చెందిన రాయబారపు శ్రీనివాస్, బీసీబందు పథకం ద్వారా లబ్ధిపొంది కిరాణా షాపు పెట్టడంతో చీఫ్‌విప్ షాపును ప్రారంభించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసిఆర్ పేదల పక్షపాతి అని వారి ఆర్థిక స్వాలంభనే లక్ష్యంగా దళిత బందు, బీసీ బందు, మైనార్టీలకు లోన్లలతో పాటు నిరుపేద కుటుంబంలో ఆడబిడ్డలకు కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలతో పాటు ప్రతి రైతుకు రైతుబందు ద్వారా నగదు జమ చేస్తూ వారికి ఆర్థికంగా భరోసా కల్పిస్తున్న ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసిఆర్‌దన్నారు.

# దుగ్గొండిలో ఘనంగా హనుమాన్ నగర సంకీర్తన

దుగ్గొండి, ఆగస్టు 27, ప్రభాతవార్త

దుగ్గొండి మండల కేంద్రంలో శ్రీవెంకటేశ్వర భజన మండలి ఆధ్వర్యంలో పట్టణంలో నగర సంకీర్తన శనివారం ఘనంగా నిర్వహించారు. నగర సంకీర్తన హనుమాన్ దేవాలయం నుండి మొదలుకొని గ్రామ వీదులలో తిరిగి శ్రీ భక్తాంజనేయ దేవాలయం వరకు కొనసాగింది. నగర సంకీర్తనకు స్త్రీలు మంగళహారతులతో స్వాగతం పలికారు. భక్తిభావ గీతాలతో జైశ్రీరామ్ అనే నినాదాలతో వీధులు మారుమోగాయి. అంతకుముందు ఆలయంలో అభిషేకం నిర్వహించారు. భజన మండలి సభ్యులు మాట్లాడుతూ నగర సంకీర్తన=కు వివిధ రకాలుగా సహకరించిన దాతలకు ఆ భగవంతుని కృపా కటాక్షాలు వారి కుటుంబానికి, వారికి కలగాలని కోరారు. కార్యక్రమంలో పూజారి పోలోజు లింగమూర్తి, భజన మండలి సభ్యులు పర్లపల్లి స్వరూప, నర్సయ్య, నాగరాణి, కుమారస్వామి, కరుణ, తిరుపతి, దేవుళ్లపల్లి రాజమని సదానందం, పోలోజు సంధ్య, బ్రహ్మచారి, కోతి గీత బిక్షపతి, కక్కెర్ల బాబు, యాదగిరి నాగరాజు, జక్కుల రాజమౌళి, పోలోజు సదానందం, వీరాచారి సలేంద్రరాములు, భక్తులు పాల్గొన్నారు.

